తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 116 పేజీలు: 12 వెల: 6.50






INDOSOL™

Indosol Solar Pvt. Ltd.
A Subsidiary of
SHIRDI SAI ELECTRICALS LTD.

Corporate office: Galaxy by Auro Realty, 16th Floor, A Wing, Opp: IKEA, Rayadurgam, HYDERABAD - 500081, TELANGANA
Email : contact@indosolsolar.com Contact : 091547 13338 www.indosolsolar.com

28-05pg2exHMNWJQETP.qxd:28-05pg2exHMNWJQETP.qxd 01/01/01 10:01 AM Page 1





మంగళవారం కడప మహానాడులో ఎన్టీఆర్‌కు నివాళలుర్పిస్తున్న సిఎం చంద్రబాబు, అచ్చెన్నాయుడు తదితరులు

# ఎపిలో చోటులేదు

>> రాష్ట్రంలో నేరస్తులకు చోటు ఉండదని, అవినీతిపై పోరాడిన పార్టీ తమదేనన్నారు. తమ పోరాట ఫలితంగానే ఓబులాపురం మైనింగ్‌లో అవినీతికి పాల్పడిన వారికి జైలుశిక్ష పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వ అవినీతిపై పారదర్శకంగా విచారణ జరుగుతోందని, శిక్ష ఆలస్యం కావచ్చు కాని అక్రమార్కులు తప్పించుకోలేరని సిఎం స్పష్టం చేశారు. తమ పార్టీ బిసిలకు ఎప్పటినుంచో వెన్నుదన్నుగా ఉందని వారు యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి తాము తీసుకొచ్చామన్నారు. అందువల్లనే అనేక పార్టీలు బిసిలను గుర్తించడం ప్రారంభించాయని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే అనేక కీలక నిర్ణయాలలో తెలుగుదేశం పాత్ర ఉందని, ఆంధ్రప్రదేశ్ ఈ రోజు ఆలోచించే విధానాలు దేశం రేపు ఆలోచిస్తుందనేది అనేక మార్లు రుజువైందని చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలకు నమ్మకం కలిగించామని, అందువల్లనే పెట్టుబడులు భారీగా వస్తాయని సిఎం చెప్పారు.

కార్యకర్తల పోరాటం వల్లే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రశ్నించే గొంతులను నొక్కేశారని, అంతేకాక అక్రమ కేసులు పెట్టి హింసించారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుజాతి అభివృద్ధి కోసమే టిడిపి పనిచేస్తుందని, కార్యకర్తల కష్టానికి గౌరవం గుర్తింపు ఇచ్చి సంక్షేమాన్ని అందిస్తామని బాబు భరోసా ఇచ్చారు. వాట్సాప్ గవర్నెన్స్ ఒక గేమ్ చేంజర్‌గా సిఎం అభివర్ణించారు. వచ్చే ఆగస్టు 15నుండి మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసిలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని పేర్కొన్నారు. పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయం ఉండాలని దీనికి మహానాడు వేదిక కావాలని ఆకాంక్షించారు. లక్ష్యాన్ని సాధించే వరకు రాష్ట్రాన్ని తెలుగు జాతిని నెంబర్ 1గా చేస్తామని అన్నారు. సంక్షోభం తెలుగుదేశానికి కొత్తకాదని ఆయన అభిప్రాయ పడ్డారు. గత ఎన్నికల్లో కడపలో 10కి 7 సీట్లు గెలిచామని వచ్చే ఎన్నికల్లో కడపలో క్లీన్ స్వీప్ చేయాలని నేతలను దిశానిర్దేశం చేశారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కార్యకర్తలు అధికారులు న్యాయం చేయక పోతే వారికి శాఖాపరమైన చర్యలుతప్పవని హెచ్చరించారు. దేశంలో పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని కేంద్రానికి సూచించినట్లు చంద్రబాబు తెలిపారు. డిజిటల్ కరెన్సీ వచ్చాక పెద్దనోట్ల అవసరంలేదని వాటి రద్దుతోనే అవినీతిని అరికట్టగలమని సిఎం చంద్రబాబుపేర్కొన్నారు. మంత్రులు లోకేష్, హోంమంత్రి అనిత, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, పార్థసారథి, సబిత, బిసి జనార్ధన్‌రెడ్డి, కేంద్ర మంత్రులు చంద్రశేఖర్, రామ్మోహన్‌నాయుడు, స్థానిక ఎమ్మెల్యేలు పుత్తా చైతన్యరెడ్డి, మాధవిరెడ్డి తదితరులతో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



**ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన పౌరవిమానయాన శాఖ**

మహానాడు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఫొటో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహానాడులో తొలిసారి డిజిటల్ ఫార్మేట్‌లో ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. నందమూరి కుటుంబాలకు సంబంధించిన విషయాలను తెలియజేసే విధంగా పొటోలను ప్రదర్శించారు. అదేవిధంగా యువగళం పాదయాత్ర విషయాలను కూడా ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. నందమూరి తారక రామారావు జీవిత చరిత్ర విశేషాలు పుస్తకాలతోపాటు ఆయన అసెంబ్లీలో ప్రసంగించిన ముఖ్యమైన ఘటనలను పుస్తకాలను కూడా ప్రదర్శనలో పెట్టారు. ఎగ్జిబిషన్‌ను తిలకించిన అనంతరం రక్తదాన, వైద్య శిబిరాలను ప్రారంభించి అనంతరం రక్తదానం చేసిన వారి వద్దకు వెళ్లి అభినందించారు.

**కార్యకర్తలక అండగా ఉంటాం : మంత్రి అచ్చెనాయుడు**

పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటామని, ఆ పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మహానాడు వేదికలో మాట్లాడుతూ తెలుగు ప్రజలు, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం తెలుగుదేశం కృషి చేస్తోందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకే తెలుగు దండు కదం తొక్కిందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ తమ పార్టీ భవిష్యత్తు అని ఆకాంక్షించారు.

**అలుపెరగని శ్రామికుడు సిఎం చంద్రబాబు : పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్**

ముఖ్యమంత్రి అలుపెరగని శ్రామికుడని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కొనియాడారు. మహానాడులో మాట్లాడుతూ ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా నిలబడి ధైర్యంగా పోరాడారని కితాబునిచ్చారు. కార్యకర్తలు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. యుగళం ద్వారా పార్టీకి లోకేష్ కొత్త శక్తి ఇచ్చారన్నారు. చంద్రబాబు లోకేష్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలని కార్యకర్తలకు సూచించారు.

**కడప గడపలో పసుపు తోరణం : కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు**

గత 43 ఏళ్లుగా కార్యకర్తలు పసుపు చొక్కాలు ధరించి పార్టీకి అండగా ఉన్నారని, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అభిప్రాయపడ్డారు. కడప మహానాడులో ఆయన మాట్లాడుతూ 2022 ఒంగోలులో జరిగిన మహానాడు కార్యకర్తలకు ధైర్యం ఇచ్చిందని గుర్తు చేశారు. 2023 రాజమండ్రిలో జరిగిన మహానాడు యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని కార్యకర్తల నినాదాలతో మారుమోగిందని గుర్తు చేశారు. కార్యకర్తలు కష్టపడి ప్రజలతో మమేకమై దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని కొనియాడారు. కడప నగరం అంతా పసుపు తోరణంగా మారిందని తెలిపారు.

# తీరు మారాలి

>> జనం ఎలా ఉంటుందన్నారు.

**ప్రేక్షకులు సినిమా హాల్ వరకూ రావాలంటే..?**

టికెట్ ధర కంటే సినిమా హాల్లో పాప్ కార్న్ లాంటి తినుబండారాలు, శీతల పానీయాలు, చివరకు మంచి నీళ్ల సీసాల ధరలు సైతం భారీగా ఉండటంపై ఈ సందర్భంగా చర్చించారు. వాస్తవంగా వాటి ధరలు ఎంత ఉంటున్నాయి, ఇంతకు విక్రయిస్తున్నారు, అసలు వాటిలో ఉండే నాణ్యత ప్రమాణాలు ఏమిటనేది కూడా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధరల నియంత్రణ కూడా చేపట్టాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్స్‌లో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలోను గుత్తాధిపత్యం సాగుతోందనే విషయం కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చినందున దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ప్రేక్షకులు కుటుంబ సమేతంగా సినిమా హాలుకు రావాలంటే తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి రాకూడదని ఉప ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ధరలు తగ్గితే ప్రేక్షకుల సంఖ్యా పెరుగుతుంది, తద్వారా పన్ను ఆదాయం కూడా పెరుగుతుంది. ఈ అంశంపై పన్నుల శాఖతో పరిశీలన చేయించాలన్నారు. థియేటర్లలో తాగునీటి ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ అనేవి యజమానులు కనీస బాధ్యతలని, వాటిని పాటించేలా స్థానిక సంస్థలు చూసుకొంటాయన్నారు.

**సినిమా హాళ్ల బంద్ నేపథ్యంపై**

తెలుగు చిత్ర రంగంలో సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు వెలువడటానికి గల నేపథ్యం, ఆ నలుగురు ప్రమేయం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం తదితర అంశాలు ఈ కార్యక్రమంలో చర్చకు వచ్చాయి. బంద్ అంశంపై చేపట్టిన విచారణ పురోగతిని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వివరించారు. బంద్ ప్రకటన వెనక జనసేన నాయకుడు ఉన్నారని ఒక నిర్మాత మీడియా ముందు ప్రకటించిన విషయంపైనా చర్చించారు. ఈ ప్రకటన వెనక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లు కలిగిన ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉన్నాయని సినిమా వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలోకూడా విచారణ చేయించాలని పవన్ కల్యాణ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. సినిమా రంగంలో అవాంఛనీయమైన పరిస్థితులకు కారణమైన బంద్ అనే ప్రకటన వెనకగల కారణాలు తెలుసుకోవాలన్నారు. ఇందుకు కారకుల్లో జనసేన తరఫువాళ్లు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దన్నారు.నిర్మాతలను కావచ్చు, నటులను కావచ్చు, దర్శకులనుకావచ్చు...బెదిరింపు ధోరణిలోదారికి తెచ్చుకొని వ్యాపారాలు సాగించాలనుకొనే అనారోగ్యకర వాతావరణానికి తావు ఇవ్వకుండా సినిమా వ్యాపారం సాగించే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకువస్తుందని విషయాన్ని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలికి, నిర్మాతల మండలికి, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, దర్శకుల సంఘాలకు తెలియచేయాలన్నారు. అదే విధంగా ఎపి ప్రభుత్వం తీసుకురాదలచిన కాంప్రెహెన్సివ్ ఫిలిం డెవలప్మెంట్ పాలసీలో సినిమా రంగం అభివృద్ధికి సూచనలను కూడా తెలుగు సినిమా రంగంలోని సంఘాలు, మండళ్ల నుంచి స్వీకరించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.



# రాజేంద్ర ప్రసాద్‌కు ఎన్టీఆర్ అవార్డు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్స్ రే.. సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో ప్రముఖ సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్‌కు ఎన్టీ రామారావు అవార్డు లభించింది. మొగల్ రాజపురంలోని ..సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో ఈనెల 31 సాయంత్రం అవార్డు బహుకరించనున్నట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లూరి, బోడి ఆంజనేయ రాజు ఒక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగువారి ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తిచేసిన, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి ఉత్సవంలో భాగంగా ఈఅవార్డు బహుకరణ జరుగుతుంది. తెలుగుచలన చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా దక్షిణ భారతంలో రాజేంద్రప్రసాద్ ప్రసిద్ధుడు. 1977లో బాపు-రమణ స్నేహం చిత్రంతో చలన చిత్రంతో గుర్తింపు పొందారు. ఎన్టీఆర్‌కు అత్యంత ఆత్మీయంగా ఉన్న రాజేంద్రప్రసాద్ ఈ ఏడాది ఎన్టీఆర్‌ఎక్స్ రే స్మారకపురస్కారం లభించింది.

# కాలు దువ్వితే బుద్ధిచెబుతాం

>> ఉన్న డ్యామ్‌ల నుంచి ఇసుకను తీసివేసేందుకు కూడా అనుమతులు లేని విధంగా ఒప్పందం కుదర్చుకున్నట్లు ఆరోపించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేసి, మన డ్యాముల్లో నీటి సామర్థ్యాన్ని పెంచుతుంటే, పాకిస్థానీలు ఆగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌ను 1947లోనే సర్దార్ వల్లభాయ్ పటేల్ తమ ఆర్మీతో వెనక్కి తీసుకోవాలని భావించారన్నారు. 2014లో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన సమయంలో భారత దేశం 11వ అతిపెద్ద ఆర్థిక దేశంగా ఉండేదన్నారు. కానీ ఇప్పుడు మన దేశం నాలుగవ అతిపెద్ద ఆర్థిక దేశంగా మారిందన్నారు. ఆర్థిక వ్యవస్థల్లో బ్రిటన్‌ను దాటేసినప్పుడు సంతోషంగా ఫీలయ్యామని, ఎందుకంటే ఆ దేశం మనల్ని పాలించిందని, ఎప్పుడు 3వ స్థానానికి వెళ్లాలన్న వత్తిడి ఇప్పుడు దేశంపై ఉందన్నారు. పొరుగు వాళ్లు కూడా సంతోషంగా ఉండాలన్న భావన ఉందని, కానీ మన సామర్థ్యాన్ని సవాల్ చేస్తే, అప్పుడు భారత్ హీరోలకు నిలయంగా మారుతుందని ప్రధాని మోదీ తెలిపారు. మన శరీరం ధారుధ్యంగా ఉన్నా ఒక చిన్న ముల్లు గుచ్చుకున్నా దాని వల్ల నొప్పి ఉంటుందని, మనకు నొప్పిని కలిగిస్తున్న ఉగ్రవాదం అనే ఆ ముల్లును శాశ్వతంగా పీకేస్తామని ప్రధాని మరోసారి స్పష్టంచేసారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

# కృష్ణమాదిగకు పద్మశ్రీ ప్రదానం

>> అందుకున్నవారిలో సినీనటిశోభన పద్మభూషణ్ పురస్కారం అందుకోగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిక పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌నుంచి వి.రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కెఎల్ కృష్ణలు పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. పద్మభూషణ్ అవార్డును కన్నడ నటుడు అనంతనాగ్ స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జైశంకర్, కిశన్‌రెడ్డి, ధర్మేంద్రప్రధాన్, ప్రహ్లాద్‌జోషి పలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# నా తెలుగు కుటుంబం పేరిట 6 శాసనాలు

>> మాట అనలేదు. నా తల్లి ఎంత ఆవేదన చెందారో కళ్లారా చూశానని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సొంత తల్లి, చెల్లిని బయటకు గెంటేశారు. సమాజంలో ఆడవాళ్లను చులకనగా మాట్లాడారు. అవమానించిన వారి పరిస్థితి ఎమైంది. అర్థమైందా రాజా అంటూ లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీకి అధికారం కొత్తకాదు, ప్రతిపక్షం కొత్తకాదు. తెలుగుదేశం పార్టీ తెలుగుజాతి కోసం పుట్టిన పార్టీ అన్నారు. టిడిపి అంటేనే పేదల పార్టీ అన్నారు. తెలుగుదేశం పార్టీకి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లలాంటివన్నారు. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రానికి మంచి చేస్తాం. 2029లో ప్రజలే తీర్పిస్తారన్నారు. ఇందులో భాగంగా ఆయన పార్టీ తరఫున ఆరు శాసనాలను విడుదల చేశారు. వీటిపై చర్చించి మహానాడు చివరి రోజు ఆమోదంచ బోతుందన్నారు. వీటిలో కొన్ని కీలక అంశాలున్నాయన్నారు. టిడిపి అంటేనే పేదల పార్టీ అని లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరు శాసనాలను ప్రతిపాదించారు. ఇందులో మొదటిది తెలుగుజాతి విశ్వఖ్యాతి, రెండవది యువగళం, మూడోది స్త్రీశక్తి, నాలుగవది పేదల సేవలో సోషల్ రీఇంజినీరింగ్, ఐదవది అన్నదాతకు అండగా, ఆరవది కార్యకర్తలే అధినేత, ఈ ఆరు శాసనాలపై ఇవాళ, రేపు చర్చిస్తారని అనంతరం వీటిని ఆమోదిస్తూ చివర్లో తీర్మానిస్తారని తెలిపారు. జాతి కోసం పుట్టిన ఏకైకపార్టీ తెలుగుదేశం మంత్రి లోకేష్ అన్నారు. తమకు అధికారం కొత్తకాదని, ప్రతిపక్షం కొత్తకాదని కార్యకర్తలకు తెలిపారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ కూడా మారాలన్నారు. 58 మంది మొదటిసారిగా గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. మెగా డిఎస్సీ ద్వారా 16347 మంది కొత్త ఉపాధ్యాయులు రాబోతున్నారని విద్యాశాఖ మంత్రి లోకేష్ తెలిపారు. రాజకీయ నేతలు భాష మార్చుకోవాలని లోకేష్ నేతలకు సూచించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి పాడుపడుతుందన్నారు. 2029లో జరగబోయే ఎన్నికలలో ప్రజలు ఎవరిని గెలిపించాలో, ఎవరిని ఓడించాలో వారే నిర్ణయిస్తారన్నారు. రెడ్‌బుక్ పేరు చెబితే చాలా మంది హడల్ పోతున్నాం న్నారు. కొందరు అడవుల్లోకి వెళితే కొందరు బాత్‌రూంలో, మరికొందరు ఆసుపత్రిలో చేరుతున్నారన్నారు. విఆర్ఎస్‌ఎ కంపెనీకి ఎకరం 99 పైసలకు ఇచ్చామని నిరూపిస్తే నా పదవికి రాజీనామా చేస్తానని వైఎస్ జగన్‌కు సవాల్ విసిరారు. జగన్ తీరు దొంగే దొంగ అన్న చందంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం పరిశ్రమలను తరిమేస్తే టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చేదానికి తీవ్ర కృషి చేస్తుందన్నారు.

కడపలో స్టీల్ ఫ్యాక్టరీకి జిందాల్ కంపెనీ ముందుకు వచ్చిందన్నారు. మరికొద్ది రోజుల్లో స్టీల్ పరిశ్రమ పనులు ప్రారంభం అవుతాయన్నారు. టిడిపి జాతీయ అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేసన్ విడుదల చేశామన్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ స్వీకరణ జరుగుతుందని, అనంతరం రేపు నామినేషన్ల పరిశీలన ఉంటుందన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్తం బలం గొప్పదని లోకేష్ అన్నారు. పసుపుజెండా దించకుండా పోరాడే కార్యకర్తలే నాకు స్ఫూర్తి అన్నారు. ముఖ్యమంత్రి పదవికి అంత తొందర లేదని, చంద్రబాబు యంగ్ అండ్ డైనమిక్ అని ఆయన ఇంకా యువనాయకులే అన్నారు. దేశానికి మోదీ, రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం చాలా అవసరని, సేవ చేసేందుకు పదవులకు సంబంధం లేదన్నారు. అధికారంలోకి వచ్చాము కాబట్టి అంతా బాగుందనడం సరికాదు, క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళితేనే వాస్తవాలు తెలుస్తాయని మంత్రి లోకేష్ అన్నారు.

# హైకోర్టు జడ్జిల బదలీ

>> హైకోర్టు జడ్జి సుజయ్ పాల్ కల్‌కత్తా హైకోర్టుకు బదలీ కొలీజియం సిఫారసు చేసింది. కర్నాటక హైకోర్టుకు చెందిన జస్టిస్ వి. కామేశ్వరరావు ఢిల్లీ హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జమీర్ కలకత్తా హైకోర్టుకు, గౌహతి హైకోర్టుకు చెందిన జస్టిస్ మనాష్ రంజన్ పాఠక్ ఒడిశా హైకోర్టుకు, బాంబే హైకోర్టుకు చెందిన జస్టిస్ నితిన్ వాసుదేయో సాంబ్రే ఢిల్లీ హైకోర్టుకు బదలీ చేయాలని ప్రతిపాదించింది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అశ్వనీ కుమార్ మిశ్రాకు చెందిన పంజాబ్-హర్యానా హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమన్ శ్యామ్‌ను బాంబే హైకోర్టుకు, పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ప్రకాశ్ శర్మ రాజస్థాన్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ చౌదరి ఢిల్లీ హైకోర్టుకు, కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దినేష్ కుమార్ సింగ్ కర్నాటక హైకోర్టుకు, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ మధ్యప్రదేశ్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓం ప్రకాశ్ శుక్లా ఢిల్లీ హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రశేఖర్ బాంబే హైకోర్టుకు, పంజాబ్-హరియానా హైకోర్టు న్యాయమూర్తి సుధీర్ సింగ్ పట్నా హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అరుణ్ కుమార్‌ను ఢిల్లీ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జయంత్ బెనర్జీ కర్నాటక హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.

## కృష్ణాబోర్డుకు ఎపి జలవనరుల శాఖ లేఖ
## మరో 4 టిఎంసి నీటిని కేటాయించాలని విజ్ఞప్తి

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి మరో 4 టీఎంసీల నీటిని కేటాయించాలని కృష్ణా బోర్డు ఛైర్మన్‌కు ఆంధ్రప్రదేశ్ జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి మళ్లీ లేఖ రాశారు. సాగర్ కుడి కాలువకు 10 టీఎంసీలు కావాలని కోరగా 4 టీఎంసీలు మాత్రమే బోర్డు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఆ నీళ్లు సరిపోవని మరో 4 టీఎంసీలు మాత్రమే బోర్డు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఆ నీళ్లు సరిపోవని మరో 4 టీఎంసీలు కావాలని ఇప్పటికే లేఖరాశారు. శ్రీశైలం జలాశయంలో ప్రవాహాలు పెరుగుతున్నందున తాజా లెక్కల ప్రకారం బోర్డు కేటాయింపులు పోనూ రెండు ఉమ్మడి జలాశయాల్లో 9.846 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయని వాటి నుంచి ఏపీ అవసరాలు తీర్చాలని లేఖలో ఆయన కోరారు. సాగర్ కుడి కాలువలో చివరి వరకు నీళ్లు వెళ్లాలంటే ఎలాంటిఆటంకం లేకుండా పంపవలసి ఉంటుందని, అందువల్ల మరో4 టీఎంసీలు అవసరమ వుతాయని వివరించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయకట్టు రైతాంగం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తమ హక్కుకు అనుగుణంగా నీటినివ్వాలని కోరారు.

# వైఎస్ జగన్ నేటి పొదిలి పర్యటన వాయిదా!

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** వైసీసీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకాశం జిల్లా పర్యటన వాయిదా పడింది. బుధవారం పొదిలిలో జగన్ పర్యటించాల్సి ఉండగా వాయిదా పడిందని వైకాంగ్రెస్ పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో పొదిలి పర్యటన వాయిదా పడినట్లు పేర్కొంది. వాతావరణం అనుకూలించిన తర్వాత వైఎస్ జగన్ ప్రకాశం జిల్లా పర్యటన తేదీలను వైసీపీ ఖరారు చేయనుంది. పొగాకు రైతులకు గిట్టుబాటు ధరల కోసం పోరుబాట కార్యక్రమాన్ని వైసీపీ తలపెట్టింది.

కూటమి పాలనలో మద్దతు ధర లేక రైతాంగం కష్టాలు పడుతోంది. ఈ నేపథ్యంలో పొదిలి పొగాకు వేలం కేంద్రానికి వెళ్లిస్వయంగా సమస్యలు తెలుసుకోవాలని వైఎస్ జగన్ భావిస్తున్నారు. గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్న పొగాకు రైతులను పరామర్శించేందుకు సిద్ధమయ్యారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వంపై జగన్‌ఒత్తిడి నేనున్నారు. జగన్ పర్యటనకు భారీగా రైతులు, వైసీపీ శ్రేణులు తరలి వచ్చే అవకాశం ఉంది. పొదిలి పర్యటన కోసం ఇవాళ బెంగుళూరు నుంచి తాడేపల్లికి వచ్చేందుకు సిద్ధమయ్యారు. అయితే భారీ వర్షాల నేపథ్యంలో పర్యటన వాయిదా పడింది.

## పరీక్షలను ఎదుర్కొన్న ప్రతిసారి టిడిపి విజేతగానే నిలిచింది
### -సిఎం చంద్రబాబు

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు దేశం మహాపండుగ మహానాడు సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులకు పార్టీ అధినేత"ఎక్స్" వేదికగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తుంగ తరంగంలా ఎగసిపడే ఉత్సాహం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సొంతమన్నారు.. ఉరకలేసే యువత తెలుగుదేశం ఆస్తి. తరతరాల తెలుగు ఖ్యాతిని జగద్విదితం చేయడం తెలుగు దేశం పవిత్ర కర్తవ్యం. ప్రపంచ దేశాల్లో తెలుగు వారు ఎక్కడ ఉన్నా ఆ దేశానికే తలమానికంగా మారాలనేది మన సంకల్పం. అందుకే మనం నిరంతరం శ్రమిస్తున్నాం. తెలుగుదేశం పరీక్షల్ని ఎదుర్కొన్న ప్రతిసారి విజేతగానే నిలిచింది. గడచిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విశ్వరూపం సందర్శనం చరిత్రలో నిలిచిపోతుంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న తొలి మహానాడును కడపలో నిర్వహిస్తున్నాం. మహానాడు సందర్భంగా ప్రజా సేవకు పునరంకిత మవుతూ యువగళంకు ప్రాధాన్యతనివ్వాలని అన్నదాతకు అండగా నిలవాలని కోరుతున్నా. స్త్రీ శక్తికి పెద్దపీట వేయాలని పేదలో సేవలో నిరంతరం శ్రమించాలని తెలుగు జాతి విశ్వఖ్యాతి లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ ఉండాలని ఆకాంక్షిస్తున్నాం. కార్యకర్తే అధినేతగా మారాలనే నూతన మార్గదర్శకాలతో ఇనుమడించిన ఉత్సాహంతో మనం ముందుకు సాగాలి. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్త బలం గొప్పది . కార్యకర్తలే పార్టీకి బలం, బలగం, ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎత్తిన పసుపు జెండా దించకుండా పోరాడే కార్యకర్తలు నాకు నిత్య స్ఫూర్తి. నేటినుంచి ప్రారంభం అవుతున్న పసుపు పండగ మహానాడుకు అందరికీ ఘన స్వాగతం పలుకుతున్నానంటూ ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## జూన్ 2న కవిత కొత్తపార్టీ?: ఎంపి రఘునందనరావు

**హైదరాబాద్, మే 27 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, ఆయన కుమార్తె కవితల మధ్య మధ్యవర్తులెందుకు? అని ఎంపి రఘునందన్‌రావు ప్రశ్నించారు. మంగళవారం మీడియాతో మాట్లాడారు. జూన్ 2వ తేదీన కవిత కొత్త పార్టీ పెట్టబోతుందని జోస్యంచెప్పారు. అనంతరం తెలంగాణలో కవిత పాదయాత్ర చేస్తుందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 28-05-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
విదియ రా. 1.57
మృగశిర రా. 12.32
వర్జ్యం ఉ. 8.18-9.46
దు.ఉ. 11.39-12.31
శుభసమయం : ఉ.5.10-6.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** పాతమిత్రులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. దూర ప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు.

**వృషభం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కుటుంబంలో శుభ కార్యాల ప్రస్తావన వుంటుంది. వస్తుసేకరణ.

**మిథునం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన విషయాలు తెలుసుకుంటారు.

**కర్కాటకం:**ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**సింహం:** భూవివాదాలలో తొందర పాటు వద్దు. ధనవ్యయం. ఋణ వత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :**మిత్రులే శత్రువులుగా మారి సమస్యలు సృష్టిస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. వ్యయ ప్రయాసలు.

**తుల :** శ్రమ పెరుగుతుంది. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ధనవ్యయం పెరుగుతుంది.

**వృశ్చికం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. వస్తు సేకరణ.

**ధనుస్సు:** కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**మకరం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. ఖర్చులు పెరుగుతాయి.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. దైవ దర్శనాలు. సోదరుల కలయిక.

**మీనం :** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## లక్ష్మీపేట దళితుల హత్య కేసు విచారణపై హైకోర్టు స్టే

>> ఇవ్వకపోవడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని స్పష్టంచేసింది. సాక్ష్యం ఇచ్చేందుకు ప్రత్యేక కోర్టు మరోసారి అవకాశం ఇచ్చి ఉండాల్సిందని అభిప్రాయపడింది. దళితుల హత్య కేసుతోపాటు మరో కేసునూ కలిపి విచారించాలన్న హైకోర్టు ఆదేశాలకు ప్రత్యేక కోర్టు న్యాయాధికారి కట్టుబడి వ్యవహరించలేదని గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో లక్ష్మీపేటలోని ప్రత్యేక కోర్టులో విచారణను జూన్ 16 వరకు నిలుపుదల చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై. లక్ష్మణరావు ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. భూమి సాగు విషయమై 2012 జూన్ 12న తలెత్తిన ఘర్షణలో ఓ సామాజిక వర్గానికి చెందిన వారు చేసిన దాడిలో శ్రీకాకుళం జిల్లా వంగర మండలం లక్ష్మీపేటకు చెందిన ఐదుగురు దళితులు మృతిచెందగా మరికొందరు క్షతగాత్రులయ్యారు. ఈ కేసు విచారణ కోసం ప్రభుత్వం లక్ష్మీపేటలో ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసింది. ప్రస్తుతం అక్కడ సాక్షుల విచారణ జరుగుతోంది. ఈ దశలో దళిత బాధితుల సీహెచ్ గంగయ్య మరో ఐదుగురు హైకోర్టులో పిటిషన్ వేశారు. తమ సాక్ష్యాలను మూసివేస్తూ మే 19న ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసి. సాక్ష్యం ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

# రాష్ట్రాన్ని తాకిన 'నైరుతి'

>> నాలు ప్రవేశించాయి. సోమవారం అరేబియా సముద్రంలో అనేక ప్రాంతాలు,కర్ణాటకలో బెంగుళూరు, మహారాష్ట్రలో ముంబై వరకూ,తమిళనాడులో మిగిలిన భాగం,తెలంగాణాలో కొద్ది ప్రాంతం, బంగాళాఖాతంలో అనేక ప్రాంతాలు,ఈశాన్య భారతంలో త్రిపుర,నాగాలాండ్,అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయాలలో పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించాయి. రానున్న మూడు రోజుల్లో అరేబియా సముద్రం,కర్ణాటకలో మిగిలిన ప్రాంతం, మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీలో కొన్ని ప్రాంతాలు, బంగాళాఖాతం, ఈశాన్య భారతంలో మిగిలిన ప్రాంతాలు,పశ్చిమ బెంగాల్ వరకూ రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. సాధారణంగా మే చివరి వారంలో రోహిణి కార్తె ప్రారంభమై జూన్ తొలివారం వరకూ కొనసాగుతోంది.ఆ సమయంలో గాడ్పుల ప్రభావం,వర్షాలు లేకపోవడంతో పంటలపై ప్రభావం చూపిన సందర్భాలున్నాయి. రుతుపవనాలు ఆలస్యమైతే మెట్ట పంటల సాగు,వరి నాడుమడులు పోసుకోవడంలో జాప్యం,మరోవైపు వడగాల్పుల తీవ్రత కొనసాగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారు. ఈ ఏడాది అందుకు భిన్నంగా మేలో రాష్ట్రంలో రోజు ఎక్కడో ఒక చోట వర్షం కురుస్తుండటం, చివరి వారం రుతుపవనాలు రావడంతో ఖరీఫ్ పంటలు వేగంగా సాగు చేసుకునేందుకు అవకాశం ఏర్పడిందని వాతావరణ నిపుణులు వ్యాఖ్యానించారు. ఇక ఐఎండి సమాచారాన్ని అనుసరించి మహారాష్ట్ర, కర్ణాటక పరిసరాల్లో భూ ఉపరితలంపై ఉన్న అల్పపీడనంగా బలహీనపడి మరట్వాడా పరిసరాల్లో కొనసాగుతోంది. ఇది మరింత బలహీనపడి ఉపరితల ఆవర్తనంగా మారి తెలంగాణ,కోస్తాంధ్ర మీదుగా పశ్చిమ బంగాళాఖాతంలో ప్రవేశించనుంది. దీని ప్రభావంతో మంగళ లేదా బుధవారం పశ్చిమ మధ్య, దానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. అది ఒడిశా తీరానికి ఆనుకొని ఉత్తర వాయువ్యంగా తర్వాత ఉత్తరంగా పయనిస్తుందని, ఈ ప్రభావంతో రుతుపవనాలు ఉత్తర కోస్తా,ఒడిశా మీదుగా తూర్పు భారతం వరకూ విస్తరించనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇంకా తూర్పు మధ్య అరేబియా సముద్రం నుంచి కొంకణ్,మరట్వాడా,తెలంగాణ మీదుగా కోస్తాంధ్ర వరకూ ఉపరితలద్రోణి విస్తరించింది. రుతుపవనాలు,ద్రోణి ప్రభావంతో కోస్తా,రాయలసీమల్లో ఎక్కువ చోట్ల వర్షాలు కురిసాయి. రానున్న మూడు రోజుల్లో కోస్తా,రాయలసీమల్లో పలు చోట్ల వర్షాలు,అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ,విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించిందని తెలిపింది. కోస్తా తీరం వెంబడి 50-60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తున్నందున మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది.

సామాజిక గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 116 పేజీలు: 12 వెల: 6.50

రాజేంద్రప్రసాద్‌కు ఎన్టీఆర్ అవార్డు

కృష్ణాబోర్డుకు ఏపి జలవనరుల శాఖ లేఖ

2లో

# నేరస్థులకు ఏపిలో చోటులేదు



మంగళవారం కడపలో జరిగిన టిడిపి మహానాడుకు అసంఖ్యాకంగా హాజరైన అభిమానులు

**కడప మే 27, ప్రభాతవార్త బ్యూరో:** గత ఏడాది అధికారం చేపట్టాక తెలుగుదేశం పార్టీ మొదటగా కడపలో తలపెట్టిన మహానాడు గురువారం కడప గడపలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఏపి, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఆ పార్టీ అతిరథ మహారథులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర నేతలు హాజరు కాగా మొదటి రోజు సభ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పని అయిపోయిందన్న వారి పనిఅయిపోయిందే తప్ప తమపార్టీ జెండా రెపరెపలాడుతూనే ఉందన్నారు. గత ఎన్నికల్లో బిజెపి, జనసేన పార్టీలతో కలిసి ఘన విజయాన్ని అందుకున్నామని చెప్పారు. అన్నదాత సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. హంద్రీనావా ఈ ఏడాదిలో పూర్తి చేయడంతోపాటు పోలవరం బనకచర్ల ప్రాజెక్టును పూర్తి చేసి సీమకు సాగునీరు అందించి ఇక్కడి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్ అభివృద్ధి పరుస్తామని భరోసా ఇచ్చారు. పొగాకు రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి ప్రతి ఏడాది మూడు విడతల్లో రైతులకు అన్నదాత సుఖీభవ కింద జమ చేస్తామని తెలిపారు. >>2

## అవినీతిపై పోరాడిన పార్టీ టిడిపి

పెద్దనోట్లను రద్దు చేయడం అవసరం

పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించాం

సీమను హార్టీకల్చర్ హబ్‌గా చేస్తాం

కడప మహానాడులో పార్టీ జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబు



## అధికార వేడుకగా ఎన్టీఆర్ జయంతి

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకగా ఎన్టీఆర్ జయంతిని ప్రకటించింది. ఇక నుండి ప్రతీ సంవత్సరం మే 28 తేదీన ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకగా నిర్వహించాలని అన్ని ప్రభుత్వ శాఖల విభాగాధిపతులకు, అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ 1983లో తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. 1982 టిడిపి పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చారు. 1984,1985 ఏదాడుల్లో ఆయన ఏపీ ముఖ్యమంత్రిగా చేసారు. 1994 నుంచి 1995 వరకు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పనిచేసారు. 400 చిత్రాల్లో ఆయన కథానాయకునిగా నటించారు. ఆయన పౌరాణిక చిత్రాలను హేతువాద ఆలోచన విధానంలో నిర్మించి ప్రసిద్ధులయ్యారు. చరణదాసిచిత్రంలో తొలిసారి రామునిగానటించిన రామారావు లవకుశతో ఆయన రాముని పాత్రలో ఉన్న చిత్రాలను పూజించే స్థితికి ఎదిగారు. రామారావు జయంతి రాష్ట్రం ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది.



## నా తెలుగు కుటుంబం పేరిట 6 శాసనాలు

### కడపలో ఉక్కు ఫ్యాక్టరీకి 'జిందాల్' ముందుకొచ్చింది : మంత్రి లోకేష్

**కడప మే 27, ప్రభాతవార్త ప్రతినిధి:** నగరం వేదికగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల జరుగు మహానాడు ఘనంగా ప్రారంభమైంది. మంగళవారం టిడిపి జాతీయ అధ్యక్షుని హోదాలో చంద్రబాబు ఆరంభ ఉపన్యాసం చేశారు. అనంతరం మంత్రి లోకేష్ కీలక ప్రసంగం చేశారు. గత ప్రభుత్వం అసెంబ్లీసాక్షిగా తల్లులను అవమానించారు. మేము జగన్ కుటుంబాన్ని ఒక్క >>2



## రాష్ట్రాన్ని తాకిన 'నైరుతి'

### కావలిదాకా విస్తరణ

### రెండు, మూడు రోజులు భారీ వర్షాలు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. తొలుత అండమాన్‌కు వచ్చిన రుతుపవనాలు కేరళను తాకాయి. అనూహ్యంగా రాయలసీమ ప్రాంతంలోకి 16గంటల ముందుప్రవేశించాయి. వాతావరణ శాఖ అంచనాలకు భిన్నంగా 10 రోజుల ముందే తొలకరి పలకరించడంపైసర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం రుతుపవనాలు సీమలో ఎక్కువ ప్రాంతాలు, దక్షిణ కోస్తాలో కావలి వరకూ విస్తరించాయి. సాధారణంగా జూన్ ఐదో తేదీ నాటికి రాయలసీమ, దక్షిణ కోస్తాల్లో రుతుపవనాలు ప్రవేశించాల్సి ఉంది. అయితే ఈఏ డాది అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో అనుకూల వాతావరణం నెలకొనడంతో పదిరోజుల ముందుగానే వచ్చాయి. గత ఏడాది జూన్ రెండో తేదీన రాయలసీమ, దక్షిణ కోస్తాలోకి రుతుపవ >>2



## ఎపికి ఒకరు తెలంగాణకు ముగ్గురు హైకోర్టు జడ్జిల బదలీ

### 'సుప్రీం' కొలీజియం సిఫారసు

**న్యూఢిల్లీ, మే27:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తుల బదలీకి సుప్రీంకోర్టు కొలీ జియం సిఫారసు చేసింది. 11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జిల బదలీకి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం మంగళవారం ప్రతిపాదించింది.

మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ ఎపి హైకోర్టుకు బదలీ చేసేం దుకు కొలీజియం ప్రతిపాదించింది. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సి.సుమలత, జస్టిస్ లలిత కన్నెగంటి తెలంగాణ హైకోర్టుకు బదలీ ప్రతిపాదించింది. పట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అన్నిరెడ్డి అభిషేక్‌రెడ్డి తెలంగాణ హైకోర్టుకు బదలీచేయాలని, తెలంగాణ >>2

## థియేటర్ల తీరు మారాలి

### ప్రేక్షకులకు మెరుగైన సేవలందించాలి

టికెట్ ధరల పెంపు సంప్రదింపులు ఇక ఛాంబర్‌ద్వారానే

రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధి చెందాలనే నా తపన

'బంద్' వెనుక జనసేన నేతలుంటే వారిపైనా చర్య

- డి.సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆ దిశగా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని స్పష్టంచేశారు. కొత్త చిత్రాలు విడుదల సందర్భంలో టికెట్ ధరలపెంపు నిమిత్తం నిర్మాతలు, వారికి సంబంధించినవారు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానాన్ని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కందుల దుర్గేష్, ఇతర అధికారులతో ఆయన సినిమా రంగానికి సంబంధించి వర్చువల్‌గాను. అందుబాటులతో ఉన్న అధికారులతో సమాలోచన చేసారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష సినిమాలు హాళ్ల బంద్ ప్రకటనలు, ఈ క్రమంలో తమ శాఖద్వారా చేపట్టిన చర్యలను, తాజా పరిణామాలను ఉపముఖ్యమంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలు కీలక సూచనలు చేశారు. టికెట్ ధరల పెంపు కావచ్చు, సినిమాహాళ్ల నిర్వహణ విషయం కావచ్చు.. ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను, పర్యవేక్షణనుపకడ్బందీగా చేయాలన్నారు. త్వరలో విడుదలయ్యే హరిహర వీరమల్లు సినిమాకు సైతం టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వానికి అర్జీ ఇచ్చి, సంప్రదింపులు చేయాలని... ఇందులో తనమన బేధాలు పాటించవద్దు అని స్పష్టంగా చెప్పారు. తానె వ్వరిని బెదిరించను, ఉన్నదున్నట్లుగా చెబుతానన్నారు. ఎపిలో చలనచిత్రపరిశ్రమ బాగుండాలని, ఇక్కడే షూటింగులు జరిగే పరిస్థితులుండాలన్నదే తమ ప్రభుత్వ తపన అన్నారు. తన మాటల్లో ఆవేదన తప్ప బెదిరింపులు, అదిరింపులు ఉండవన్నారు. అలాచేయడంవలన ప్రయో >>2

## మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిపై సిఐడి కేసు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** మంగళగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీ నేత ఆళ్ల రామకృష్ణరెడ్డిపై సిఐడి కేసు నమోదు చేసింది. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్లపై సిఐడి పోలీసులు విచారణానంతరం కేసు నమోదు చేసినట్లు కీలక సమాచారం. ఈ దాడి కేసులో ఆళ్ల పేరును 127వ ముద్దాయిగా సిఐడి పోలీసులు చేర్చారు. ఆళ్లతో ఇదే కేసులో మరి కొందరిని అరెస్ట్‌కు సిఐడి రంగం సిద్ధం చేసింది.. ఇప్పటికే వైఎస్సార్సీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన కొందరు కార్పొరేటర్లు, నేతలు కార్యకర్తలను కూడా అరెస్టు చేసేందుకు సిద్ధం చెయ్యాలనీ రాష్ట్ర టిడిపి నేతలు సిఐడి అధికారులనుకోరినట్లు సమాచారం.

## లక్ష్మీపేట దళితుల హత్య కేసు విచారణపై హైకోర్టు స్టే

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వంగర మండలం లక్ష్మీపేట గ్రామంలో దళితుల హత్య కేసులో విచారణపై హైకోర్టు జూన్ 16 వరకు స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. సాక్షులకు అవకాశం ఇవ్వకుండా లక్ష్మీపేటలో ప్రత్యేక కోర్టు హడావుడిగా విచారణను మూసివేయడాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణిం చింది. సహేతుమైన సమయం >>2

## కాలు దువ్వితే బుద్ధిచెబుతాం



### పాక్‌ను హెచ్చరించిన ప్రధాని మోడీ

దాయాది కదలికలు అనుమానాస్పదంగానే ఉన్నాయి

పదేళ్లలో 11 నుంచి 4వ స్థానానికి వచ్చాం

**గాంధీనగర్(గుజరాత్),మే 27:** ఉగ్రవాదం పరోక్ష యుద్ధం కాదు అని, ఇది యుద్ధ వ్యూహంగా మారిందని, పాకిస్థాన్ మనపై యుద్ధానికి దిగుతోందని ప్రధాని మోదీ ఆరోపించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ మే 6వ తేదీ తర్వాత జరిగిన ఆపరేషన్‌లో మృతిచెందిన వారికి పాకిస్థాన్ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేపట్టిందని, దీన్ని ప్రాక్సీ వార్‌గా గుర్తించలేమని అన్నారు. ఉగ్రవాదుల మృతదేహాలపై పాకిస్థాన్ జాతీయ జెండాలను పరిచిందని, వాళ్లకు పాక్ మిలిటరీ కూడా సెల్యూట్ చేసిందని ఆయన చెప్పారు. దీని ద్వారా ఉగ్రవాద చర్యలను పరోక్ష యుద్ధంగా పరిగణించరాదని, ఇది కావాలని చేస్తున్న యుద్ధ వ్యూహంగా భావించాల్సి వస్తుందని, ఒకవేళ వాళ్లు యుద్ధానికి దిగిగే, అప్పుడు మన సమాధానం కూడా ఆస్థాయిలోనే ఉంటుందని ప్రధానిహెచ్చరించారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన గుజరాత్ అర్బన్ గ్రోత్ స్టోరీ 20వ సంబరాల్లో ప్రధాని మోదీ పాల్గొని మరోసారి పాకిస్తాన్‌వైఖరిపై ధ్వజమెత్తారు. దేశ విభజన సమయంలోనే ముజాహిదీన్‌లు ఏర్పడ్డారని, వాళ్లను అప్పుడే ఖతం చేస్తే ఈ సమస్య ఉండేది కాదు అని ప్రధాని పేర్కొన్నారు. కశ్మీర్‌లోకి ప్రవేశించిన ముజాహిదీన్‌లను 1947లోనే అంతం చేస్తే, ఇప్పుడు ఈ సమస్య ఉత్పన్నం అయ్యేది కాదన్నారు. సింధూ నదీ జలాల విషయంలో కుదిరిన ఒప్పందంలో చాలా లోపాలు ఉన్నాయని, సరైన రీతిలో ఆ నదీ జలాల పంపకంపై చర్చలు జరగలేదన్నారు. కశ్మీర్‌లో >>2

## కృష్ణమాదిగకు పద్మశ్రీ ప్రదానం



కృష్ణమాదిగకు అవార్డు అందజేస్తున్న రాష్ట్రపతి ముర్ము

### సినీనటులు అనంతనాగ్, శోభనలకు పద్మభూషణ్

**న్యూఢిల్లీ, మే 27:** పద్మపురస్కారాలు రెండో విడత ప్రధానోత్సవం రాష్ట్రపతిభవన్‌లోఘనంగా జరిగింది. మంగళవారం సాయంత్రం జరిగిన ఈ ప్రత్యేకకార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము విభిన్న రంగాల్లో విశిష్టసేవలందించిన పలువురికి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందచేసారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం రోజున ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలనుప్రకటించింది.

వీరిలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వరరెడ్డి వంటి తెలుగు ప్రముఖులు సహా మొత్తం 71 మందికి గతనెల 28వ తేదీ పురస్కారాలు ప్రధానంచేయగా తాజాగా మంగళవారం మరికొందరికి ప్రధానంచేసారు. రెండోవిడత పురస్కారాలు >>2

## గ్రూప్-1 అక్రమాల కేసు

## విచారణకు సహకరించని పిఎస్ఆర్ ఆంజనేయులు!

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రూపు - 1 అక్రమాల కేసులో ప్రధాన నిందితుడు ఏపీపీఎస్సీ మాజీ కార్యదర్శి పీఎస్ ఆర్ ఆంజనేయులు రెండో రోజల విచారణలో అన్నింటికి బదులివ్వకుండా ముక్తసరిగా వ్యవహరించారని పోలీసు వర్గాల సమాచారం..దాటవేత దోరణి ప్రదర్శించారని ఆయన ఏ ఒక్క ప్రశ్నకు నేరుగా సమాచారం తెలపలేదంటున్నారు. ఎక్కడ తప్పు జరగలేదని నిబంధనల మేరకే నడుచుకున్నానని చెప్పేందుకు ప్రయత్నించారు.

పీఎస్ఆర్‌కు సోమవారం దాదాపు 25 ప్రశ్నలు సంధించగా పది ప్రశ్నలకు అసలు సమాధానమే ఇవ్వలేదు. ఏ2 మధుసూదన్‌ను సుమారు 14 ప్రశ్నలు అడిగి కీలకమైన విషయాలు రాబట్టారు. మాన్యువల్ మూల్యాంకనం చేయకుండానే చేశామని అనడం వెనుక ప్రధానంగా ఎవరున్నారు. ఏ1, ఏ2 మధ్యంసంబంధం పరిచయం తదితర అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. ఇద్దరీని వేర్వేరు గదుల్లో ఉంచి ఇంటరాగేషన్ చేశారు. మొదటి రోజు సరిగా సమాధానం చెప్పని ప్రశ్నలను రెండో రోజు అడిగారు. మధ్యాహ్నం 3 గంటలకు రెండు రోజులకస్టడీ ముగియడంతో ఇద్దరినీ వైద్య పరీక్షల నిమిత్వం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి కోర్టుకు తీసుకొచ్చారు. న్యాయాధికారి ఆదేశాలమేరకు విజయవాడలోని జిల్లా జైలుకు తరలించారు. నిందితులను కేసు దర్యాప్తి అధికారి, నందగామ ఏసీపీ తిలక్ ఆధ్వర్యంలోని అధికారుల బృందం ప్రశ్నించింది. మధ్యాలో విజయవాడ నగర పోలీసు కమీషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు కూడా వచ్చి నిందితుల ఇద్దరినీ వేర్వేరుగా దాదాపు 30 నిమిషాల పాటు ఇంటరాగేట్ చేశారు. సీపీ ప్రశ్నలకూ పీఎస్ఆర్ సూటిగా సమాధానాలివ్వలేదని తెలిసింది. హాయలాండ్‌లో ఏర్పాటుచేసిన మాన్యువల్ మూల్యాంకన శిబిరానికి ఎటువంటి అర్హత లేని దాదాపు 40 మందిని క్యామ్‌సైన్ సంస్థ తీసుకొచ్చింది. వారిలో కొందరి వివరాలు గల్లంతు కావడంపై మదును గుచ్చిగుచ్చి ప్రశ్నించారు. వారిని తమ సంస్థలోని రఘు అనే ఉద్యోగి తీసుకొచ్చారని విచారణలో ఆయన వెల్లడించారు. దాంతో పోలీసులు అతడి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.

వైఎస్ జగన్ పొదిలి పర్యటన వాయిదా!

2లో

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.

-ఎడ్వర్డ్

# ప్రాణాలు తీస్తున్న 'నకిలీ'లు

జనారోగ్యమే జాతిమహాభాగ్యమనే ఆశయం, లక్ష్యంకోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని, పాలకులు ఇంతగా చెబుతున్నా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో లక్షలకోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్య పరిస్థితి ఆందోళన కరంగానే ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఇప్పటికీ కనుచూపుమేరలో కన్పించడం లేదు. నేటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా దేశంలో దిగువ, మధ్యతరగతి పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భై శాతంపైగా మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. ప్రధానంగా మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా జనారోగ్యాన్ని పతనం అంచుకు తీసుకుపోతున్నాయి. దేశ వ్యాప్తంగాసుమారు ఇరవైఐదువేల రకాలకుపైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపు స్థాయిలో అనధికారికంగా చెలామణి అవుతున్నాయి. నకిలీ, నాణ్యత లేని మందులు విచ్చల విడిగా సరఫరా చేస్తున్నారు. ప్రజారోగ్యాన్నిగుల్లచేస్తున్న ఈనకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడు తున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీ ఇన్నీ కావు. గతంలో ముంబాయిలో ఇలాంటి నకిలీ మందులు వాడడంతో డజన్ మందికిపైగా మరణించడంతో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువ స్థాయి వరకు ఆరోగ్య, ఔషధవిభాగాల్లోని లొసుగులను వైఫల్యాలను, అవినీతిని ఎత్తి చూపుతూ జిస్టస్‌లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టం చేశారు. ఆ నివేదికలు చేసిన ప్రతిపాదనలను పట్టించుకోలేదనేచెప్పొచ్చు. నకిలీమందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడివైఫల్యమా, ఉపయోగించిన మందులు కారణమా అర్థంకాక, వైద్యులు మళ్లీ మళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగాలపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్య ఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందు చూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. దేశంలో ఇటీవల కాలంలో విస్తరిస్తున్న విషజ్వరాలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధానంగా డెంగ్యూవ్యాధి ప్రబలిపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి మానవాళిపై పంజా విప్పుతున్నది. యేటా దాదాపు నలభైకోట్ల మందికిపైగా ఈ వ్యాధిబారినపడుతున్నారని, అందులో నలభైవేల మందికి పైగా అసువులు బాస్తున్నట్లు అంచనా. ఆసియా ఖండంలోనే ఇది ఎక్కువగా విస్తరిస్తున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా కూడా అన్ని రాష్ట్రాల్లోనూ విస్తరిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో డెంగూ వ్యాధిని సకాలంలో గుర్తించలేకపోతున్నారు. ఫలితంగా అదిముదిరి ప్రాణాలకు ముప్పు తెస్తున్నది. ముఖ్యంగా డెంగ్యూవ్యాధికి ఇప్పటికీ ఔషధం, టీకా లేకపోవడంతో విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఇంకా ఈవ్యాధితోపాటుస్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యాలాంటి వ్యాధులు ప్రబలిపోతున్నాయి. అందుకు తగినట్లుగా ఆస్పత్రులు కానీ, సిబ్బంది కానీ లేరనే చెప్పొచ్చు. దారిద్ర్యరేఖకు దిగువనున్న బడుగువర్గాల కుటుంబాలకు కనీస వైద్యం కూడా అందుబాటులో ఉండడం లేదు. దీంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణిఅవుతూ మందులుఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలోలేరు. మొన్న నల్గొండ జిల్లాలో జరిగిన వైద్య అధికారుల ఆకస్మిక తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏమాత్రం అనుమతులు, అర్హతలు లేకుండానే ఆస్పత్రులు నడుపుతున్నట్లు బయటపడింది. కొన్నిప్రాంతాల్లో కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హత లేని వైద్యులుచేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితి అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించేఅంశం. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. వర్షాకాలం వస్తుం దంటేనేవారి పరిస్థితి వర్ణనాతీతంగా ఉంటుంది. అందు బాటులో ఉన్న నాటు వైద్యం, పసర్లు, వేర్లతోనే వైద్యం చేసుకుంటున్నారు. గిరిజనప్రాంతాల్లో డాక్టర్లను,సిబ్బందిని నియమించినా అక్కడికి వారిని పంపడంలో పాలకులు విఫలమవుతున్నారనే ఆరోపణలువస్తున్నాయి. వీటన్నింటిని మించి మందులు, సిబ్బంది కొరత తీవ్రంగానే ఉంది. ప్రపంచఆరోగ్య సంస్థ గతంలో విడుదలచేసిన నివేదికప్రకారం అల్లోపతి వైద్యం చేసేవారిలో యాభైఏడు శాతానికిపైగా అర్హతులు లేవని బయటపడింది. అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్న వారిలో 18.8శాతంమంది మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగు చూసింది. అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యూనాని, సిద్ధ, యోగా, విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభై మంది మాత్రమే ఉన్న వారిలో సంబంధిత పట్టా కలిగిన వారు ముప్పైఆరు శాతం మాత్రమే. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్ట పరిస్థితి ఎదుర్కోబోతున్నట్లు వైద్య నిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు ఇప్పటికైనా గత అనుభవాలతో పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమయాత్తం కావాలి.

ఏకాగ్రత యుద్ధంలో బలానికి రహస్యం. ఇదే మాట మనుషుల అన్ని వ్యవహారిక పోరాటాలకీ వర్తిస్తుంది.



ఎమర్సన్

ప్రపంచంలోని మేధావులందరికన్నా ఒక మంచి అంతరాత్మ గల వ్యక్తి గొప్పవాడు.



బుల్వర్‌లిటన్

# ప్రజావాక్కు



## రైలు ప్రయాణం సులభతరం

**కొవ్వూరు** రాజమండ్రిల మధ్య గోదావరి నదిపై దాదాపు మూడు కిలోమీటర్ల పొడవు కలిగిన రైల్ కమ్ రోడ్ బ్రిడ్జిని 1974లో అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్‌ఆలీ అహ్మద్ ప్రారంభోత్సవం చేసి ఈ నవంబరుకు యాభైఏళ్లు పూర్తి అయింది. దీనివల్లరైళ్ల రాకపోకలుక్రమబద్ధీకరణ జరిగింది. అంతకు ముందు బ్రిటిష్ వారు దాదాపు 150 ఏళ్లక్రితం కొవ్వూరు గోదావరి స్టేషన్ల మధ్య నిర్మించిన హేవలాక్ బ్రిడ్జిని మూసివేసిన తరువాత బాణం ఆకారంలో కట్టిన బ్రిడ్జివల్ల రైలు ప్రయాణం మాత్రమే చేయవలసి వచ్చేది. రైల్‌కమ్ రోడ్డుబ్రిడ్జివల్ల ప్రయాణాలు ఇంకా సులభతరం అయింది. ఇంతకు ముందు రావులపాలెంద్వారా రాజమండ్రి వైపువెళ్లవలసి వచ్చేది. ప్రతీ ఏటా వీటి నిర్వహణ తప్పక చేయాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## తల్లిదండ్రులు ఆలోచించండి

**యూ ట్యూబ్‌లు** ఇన్‌స్టాగ్రామ్‌లు మనుషులనెలా ప్రభావితం చేస్తున్నాయో చెప్పడంలో మంచి కన్నా చెడు ఎక్కువ అనే మాట వినిపించడం చూస్తున్నాం. కుటుంబాల వీడియోలు కూడా ఎంతో అసభ్య పదజాలాలతో చెత్త డైలాగ్స్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టేస్తున్నారు. ఆడపాదడపా ఏవో కొన్ని తప్పా. పెద్దలే ఇటువంటి ఇన్‌స్టాలు పెట్టేసి ఆనందం పొందుతుంటే ఇక యవ్వనంలో అడుగిడిన యువకులు, విద్యార్థుల మానసిక అల్లకల్లోలం ఎంతటి శారీరక మానసిక దౌర్బల్యానికి దారితీస్తుందో సంఘం ఊహిస్తోందా. ఇటువంటి వాటిని మీడియాలో రానివ్వకుండా ఒక స్పెషల్ సెల్ ఏర్పాటు చేసి సెన్సార్ చేసే కట్టుదిట్టాలు రావాలి. లేదా త్వరలో ఫోర్న్ మూవీస్ రావడంలో సందేహం లేదు. దిగజారిపోయేది పిల్లలే. తల్లిదండ్రుల్లారా ఆలోచించండి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## ధరలను తగ్గించాలి

**ఇవాళ** ప్రతి వస్తువుల ధరలు పెరిగిపోతూనే ఉన్నాయి. అన్నింటిపై పన్నుల భారం పెంచుతూనే ఉన్నారు. ఇలా అన్నింటిపై ధరలు పెంచుకుంటూపోతే సామాన్యుడు ఎలా బతకాలో ఎవరూ ఆలోచించడం లేదు. పెరుగుతున్న ధరలను అదుపులో ఉంచడానికి ఏ మార్గాలు లేవా? పాలకులు మేధావులు ఆలోచించాలి.

-ఎస్. లక్ష్మీనారాయణ, కరీంనగర్

## ట్రాఫిక్ సమస్యలను అధిగమించాలి

**చాలా** ఏళ్ల కిందట ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చించి తార్నాక కూడలివద్ద ఒక సన్న ఫ్లైఓవర్ కట్టింది. ఇది మెట్టుగూడా నుండి హబ్సిగూడ వెళ్లే బళ్లు కూడలి దగ్గర ఆగకుండా వెళ్లడానికి అవకాశం వుంది. దీని వల్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి లాలాపేట వెళ్లే బళ్లు ఫ్లైఓవర్ కిందనుంచి నేరుగా వెళ్ళచ్చు. కానీ ఈ బళ్ళని తిన్నగా వెళ్లనివ్వట్లేదు. ఉస్మానియా నుంచి లలాపేట వెళ్ళే బళ్లు మెట్టిగూడ వెపు వెళ్లి మెట్రో స్టేషన్ తరువాత గీ టర్న్ తీసుకుని తిరిగి కూడలి వద్దకు వచ్చి లాలపేట వెళ్ళాలి. దీనితో టర్నింగ్ పాయింట్ వద్ద ట్రాఫిక్ జామ్‌ఎంతో అమూల్యమైన పెట్రోల్ వృధా. ట్రాఫిక్ పోలీసులు దీనిని గమనించి ఫ్లైఓవర్ కింద నుంచి బళ్ళను నేరుగా వెళ్లేందుకు అనుమతించాలి.

- నరసింహ, లాలాపేట

## పాత పద్ధతులే మేలు

**ప్రైవేట్**, కార్పొరేట్ టీచర్ల కంటే ప్రతిభ ఎక్కువ నైపుణ్యాలున్న ప్రభుత్వ పాఠశాల టీచర్లు తెలుగు మీడియం ప్రోత్సహించడం దురదృష్టకరం. ప్రపంచం ఎలా పరుగులు పెడితే మనం అలా పరుగులు పెట్టాల్సిందే. ఆ రోజుల్లో కూడా స్కూల్ అవర్స్ అయిపోయిన తర్వాత విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల ఇల్లలోనే ఉండేవారు. ప్రైవేట్ చెప్పడానికి టీచర్లు గ్రామాల్లో ఉండేవారు. విద్యార్థినీ విద్యార్థులు రాత్రి పడుకోవడానికి మాత్రమే గ్రామాల్లో ఇళ్లకు చేరుకునేవారు. ప్రతి సబ్జెక్టు వంద మార్కులకు ఉండాలి. పాస్‌మార్క్ కనీసం నలభైశాతం కావాలి. చూసి రాతవిధానాలను ప్రోత్సహించకూడదు. లాంగ్వేజ్‌లకు సంబంధించి మూడులాంగ్వేజ్‌లు కూడా పాత పద్ధతిలో కాంప్రహెన్షన్, కాంపొజిషన్‌తోపాటు బైహార్ట్ చేసేటటువంటివి ఉండాలి.

-వీరగంట భాస్కర్ రావు, హైదరాబాద్

## పింఛను పంపిణీలో మార్పు రావాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో ఏకారణం చేతనయినా ఒక నెల వితంతు పింఛను స్వయంగా తీసుకొనకపోతే మరుసటి నెలలో బాకీ పడిన దానికి తీసుకునే అర్హతను కోల్పోతారు. రెండు నెలలు ఏకారణం చేతనయినా తీసుకోనట్లయితే మూడవ నెలలో మొత్తం ఇస్తామని సిఎం చెప్పినట్టు గుర్తు. ఏ కారణం చేతనైనా ఆస్పత్రిలో ఉండాల్సి వచ్చి ఆ నెల పింఛను తీసుకోలేని పరిస్థితులో ఉంటే మరుసటి నెల పింఛను మాత్రమే ఇస్తున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి స్పందించాలి.

- ఎన్.నాగరాజు, విజయవాడ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఫీజుల పెంపుపై నియంత్రణేది?

**విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే ప్రభుత్వ పరంగా ఓ ప్రకటన విడుదల చేయాలి. జీవో నెంబర్ 42 ప్రకారం ఫీజులను పెంచాలంటే జిల్లా ఫీజ్ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తీసుకోవాలి. రోజు రోజు ఫీజులు పెంచుతున్నారు తప్ప తగ్గించడం లేదు. ఫీజుల నియంత్రణ, టీచర్ల నియామకం, డొనేషన్ల వసూలు వంటి అంశాల్లో విద్యా హక్కు చట్టం చాలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిన వాటిని పాటించడం చాలాప్రైవేట్ పాఠశాలల్లో కనిపించడంలేదు. చట్టాన్ని ఉల్లంఘిస్తే భారీగా జరిమానాలు విధించేలా చర్యలు తీసుకోవాలని విద్యానిపుణులు డిమాండ్ చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల పేరుతో డొనేషన్లు వసూలు చేస్తే రూ. 25,000నుండి రూ.50,000 వరకు జరిమానావిధించేలా చట్టంలో ప్రొవిజన్స్ ఉన్నాయి. అంతేకాకుండా ప్రతి ప్రైవేట్ పాఠశాలలో కనీసం 25 శాతం సీట్లు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలన్న నిబంధన విద్యాహక్కు చట్టంలో ఉంది. కానీ దీనిపై కూడా పర్యవేక్షణ లేదు. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి.**

డాక్టర్ మోటె చిరంజీవి

ప్రైవేటు బడి ఫీజు భారమైంది. అక్షరాలు దిద్దించడానికే లక్షలు దాటింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరిగాయి. 5శాతం దాటని ధనవంతుల సంగతి పక్కనపెడితే మిగతా 95శాతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాలు ఈ ఆర్థిక భారం మోయలేక పిల్లలకు మంచి చదువులు చెప్పించలేక మనోవేదనకు గురవుతున్నారు. బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు సర్వాత్రా ఇదే పరిస్థితి. ముఖ్యంగా గత మూడేళ్లలో స్కూల్ ఫీజులు అనేక రెట్లు పెరిగాయని స్కూల్ పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా పాఠశాల ఫీజులు మూడు ఏళ్లలోనే 50 నుంచి 80 శాతం పెరిగాయని తాజా జాతీయ సర్వే సైతం నిర్ధారించింది. స్కూల్ ఫీజులపై ఎటువంటి నియంత్రణ లేకపోవడంతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఇష్టారీతిగా యేటా ఫీజులు పెంచుకుంటూ వెళ్తున్నారు. దీంతో పిల్లలను చదివించడానికి తల్లిండ్రులకు తడిసి మోపెడవుతుంది. కమ్యూనిటీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో 44శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్న పాఠశాలలో గత మూడేళ్లలో ఫీజులు 50 నుంచి 80 శాతం పెరిగాయని చెప్పినట్లు సర్వే నివేదిక వెల్లడించింది. దేశ వ్యాప్తంగా ఉన్న 309జిల్లాల్లోని 31 వేల మంది స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులపై ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో పాల్గొన్న దాదాపు 93శాతం మంది తల్లిదండ్రులు పాఠశాలల అధిక ఫీజుల నియంత్రణపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆశలను అవకాశంగా మలుచుకున్న ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు వివిధ పేర్లతో బురిడీ కొట్టిస్తున్నాయి. దీంతో అత్యాశకు పోయి లక్షలు కుమ్మరిస్తూ భారం భరిస్తున్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరిగాయి. 5 శాతం దాటని ధనవంతుల సంగతి పక్కనపెడితే మిగతా 95శాతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాలు ఈఆర్థికభారం మోయలేక పిల్లలకు మంచి చదువులు చెప్పించలేక మనోవేదనకు గురవుతున్నారు. ఒకప్పుడు గ్రామర్, కాన్సెప్ట్ స్కూళ్లు అంటేనే అదేదో బ్రహ్మ పదార్థంలా చూసేవారు. ఇప్పుడు కాన్సెప్ట్ పోయి టాలెంట్, టెక్నో, ఈటెక్నో, డీజీ, మోడల్ స్కూల్, ఐఐటీ, జేఈఈ, సివిల్స్ ఫౌండేషన్ అంటూ తల్లిదండ్రులను ఊహాలోకంలోకి తీసుకెళ్లేందుకు పాఠశాల యాజమాన్యాలు ప్రయత్నిస్తున్నాయి. ఎలాంటి అనుమతి లేకుండా ఏటా 20 నుంచి 30 శాతం ఫీజులను యాజమాన్యాలు యథేచ్ఛగా పెంచుతూ వెళ్తున్నాయి. జీవో నెంబర్ 91 ప్రకారం దరఖాస్తు రుసుం రూ.100, అడ్మిషన్ ఫీజు రూ.500 మాత్రమే తీసుకోవాలి. పాఠశాలలో పుస్తకాలు, విద్యా సామగ్రిని కొనుగోలు చేయాలన్న నిబంధనలు పెట్టరాదు. సెక్షన్ 8(1) ప్రకారం విద్యాసంస్థ పేర్లకు ఇంటర్నేషనల్, ఐఐటీ, ఒలింపియాడ్, కాన్సెప్ట్, ఈటెక్నో వంటి పదాలను చేర్చకూడదు. జీవో 88 ప్రకారం 200 మంది విద్యార్థులు చదివే పాఠశాలలో 700 చదరపు మీటర్ల విస్తీర్ణంలో క్రీడా మైదానం ఉండాలి. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. అగ్నిమాపక సామగ్రిని అందుబాటులో ఉంచాలి. కానీ ఏ ఒక్క కార్పొరేట్ విద్యాసంస్థల్లో అగ్నిమాపక సామగ్రిని పెట్టడం లేదు. కనీసం నోటీసు బోర్డుపై ఏ తరగతికి ఎంత ఫీజు వసూలు చేస్తామో కూడా చెప్పకుండా పరిమితి లేకుండా ఫీజులను వాళ్లే నిర్ణయించేస్తున్నారు. చాలా పాఠశాలల్లో ఎత్తయిన గోడలు, ఏసీ తరగతి గదులు, ప్రత్యేకమైన టేబుళ్లు, కుర్చీలు, ఏసీ బస్సులు, డిజిటల్ బోర్డులు, డిజిటల్ మెటీరియల్ చూపి, భారీగా ఫీజులు



వసూలు చేస్తున్నారు. సాధారణంగా, టైర్ 1, టైర్ 2 నగరాల్లో, ప్రైవేట్ స్కూళ్ల ట్యూషన్ ఫీజులు ప్రతి నెలా రూ. 2,500 నుండి రూ. 8,000వరకు ఉంటాయి. కొన్ని స్కూళ్లు వార్షిక ఫీజులు కూడా విధిస్తాయి, ఇవి ఒక్కో స్కూల్‌కి ఒక్కో విధంగా ఉంటాయి. ఉదాహరణకు, ముస్సోరీలోని వుడ్‌స్టాక్ స్కూల్ భారతదేశంలో అత్యంత ఖరీదైన పాఠశాలలలో ఒకటి. వార్షిక ఫీజులు రూ.18 లక్షలకు చేరుకుంటున్నాయి. ప్రైవేట్ స్కూల్‌ఫీజులు తల్లిదండ్రులకు ఒక ప్రధాన అంశం. ఫీజులు చాలా ఎక్కువగా ఉండటం వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చేర్చడానికి వెనకడుగు వేస్తున్నారు. కొన్ని రాష్ట్రాలు, నగరాలు ఫీజులను నియంత్రించడానికి చట్టాలు, నిబంధనలు తీసుకువచ్చాయి. కానీ రాష్ట్రంలో విద్యా కమిషన్ వున్న స్కూల్ ఫీజులలో ఎటువంటి మార్పు లేదు. విద్యార్థుల నుండి తీసుకున్న టువంటి ఫీజులో పాఠశాల నిర్వహణ, విద్యుత్, అద్దె ఖర్చులు, 15 శాతం స్కూల్ అభివృద్ధికి ఉపయోగించాలి. 15 శాతం ఫీజును స్కూల్ సిబ్బందికి బీమా, భవిష్యనిధి కోసం కేటాయించాల్సి ఉంటుంది. 2008 జీవో నెం.90, 91, 92 ప్రకారం ఫీజు నిర్ణయించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి, ఓ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, విద్యార్థి సంఘాలు, ప్రైవేటు విద్యా సంస్థల ప్రతినిధితో కమిటీని ఏర్పాటు చేయాలి. దీనికి కలెక్టర్ చైర్మన్‌గా ఉండాలి. ఈ కమిటీ పాఠశాలను పరిశీలించి మౌలిక సదుపాయాలు, పరిస్థితి చూసి ఎంత ఫీజులు వసూలు చేయాలనే విషయమై నివేదిక ఇస్తుంది. దీనిపై విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే ప్రభుత్వ పరంగా ఓ ప్రకటన విడుదల చేయాలి. జీవో నెంబర్ 42 ప్రకారం ఫీజులను పెంచాలంటే జిల్లా ఫీజ్ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తీసుకోవాలి. రోజు రోజు ఫీజులు పెంచుతున్నారు తప్ప తగ్గించడం లేదు. ఫీజుల నియంత్రణ, టీచర్ల నియామకం, డొనేషన్ల వసూలు వంటి అంశాల్లో విద్యా హక్కు చట్టం చాలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిన వాటిని పాటించడం చాలాప్రైవేట్ పాఠశాలల్లో కనిపించడంలేదు. చట్టాన్ని ఉల్లంఘిస్తే భారీగా జరిమానాలు విధించేలా చర్యలు తీసుకోవాలని విద్యానిపుణులు డిమాండ్ చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల పేరుతో డొనేషన్లు వసూలు చేస్తే రూ. 25,000నుండి రూ.50,000 వరకు జరిమానావిధించేలా చట్టంలో ప్రొవిజన్స్ ఉన్నాయి. అంతేకాకుండా ప్రతి ప్రైవేట్ పాఠశాలలో కనీసం 25 శాతం సీట్లు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలన్న నిబంధన విద్యా హక్కు చట్టంలో ఉంది. కానీ దీనిపై కూడా పర్యవేక్షణ లేదు. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. చట్టాన్ని ఉల్లంఘించే స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా విద్యావ్యవస్థను నడిపే దిశగాచర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన్ 12 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టీచర్లను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారి వివరాలు, విద్యార్హత, వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలని చట్టం చెబుతుంది. సెక్షన్ 12 ప్రకారం టీచర్ విద్యార్థుల నిష్పత్తి 1:20 కి మించరాదు. చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు యాజమాన్యం 25శాతం సీట్లను ఎస్సి, ఎస్‌టి, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. ఇవే కాకుండా పాఠశాలల్లో మున్సిపాలిటీ పరిధిలో అయితే 1000 చదరపు మీటర్ల ఆట స్థలం, గ్రామీణ ప్రాంతాల్లో అయితే 2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. కానీ ఇప్పుడు ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలు దేన్నీ పాటించడంలేదు. ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, విద్యావేత్తలు, మేధావులు, అధికారులు సభ్యులుగా ఉన్నటువంటి ఫీ రెగ్యులేషన్ కమిటీ ఫీజులను నియంత్రణ చేసే నియంత్రణ వ్యవస్థ ఉండాలి. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను ధిక్కరించిన సంస్థలపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వం కఠిన చట్టాలు రూపొందించాలి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు చిన్న విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా ఉద్యమం చేపట్టినటువంటి బాధ్యత ఉంది. ఈ విధంగా చేసినట్లయితేనే అధిక ఫీజులను వసూలు చేయకుండా ఉంటుంది. ఫీజులను కొంతమేరకు నియంత్రించవచ్చు. ●

# రైతు కాడివదిలితే దేశ భవిత ప్రశ్నార్థకం!

పులి రాజు

డెబ్భైఏడేళ్ల స్వతంత్ర భారతదేశంలో పండించిన పంటలకు ధరల పైన స్వతంత్రం రాని ఒకే ఒక వ్యక్తి రైతు. ఆదాయ భద్రత లేని ఏకైక రంగం వ్యవసాయ రంగం. వ్యవసాయదారుడు అంటేనే సమాజంలో ఒక చిన్న చూపు. ఆదాయం మాట పక్కన పెడితే కనీసం పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో అప్పులు తీర్చే మార్గం లేక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులను చూసి నేటి యువతరం వ్యవసాయం చేయడానికి ఎవరు ముందుకు రావడం లేదు. వ్యవసాయంలో ఉన్న యువతరం వ్యవసాయాన్ని వదిలి వేరే మార్గాన్ని వెతుక్కుంటున్నారు. ఇప్పటికే వ్యవసాయానికి అత్యంత ప్రధానమైన నాగలి, ఎడ్లు, కొడవలి లాంటివి ఇప్పటి తరానికి తెలవకుండా పోయిన సంగతి తెలిసిందే! భవిష్యత్తులో పై వాటిని, రైతులను మ్యూజియంలో చూసే పరిస్థితి వచ్చేటట్లు ఉంది. భారత వ్యవసాయం సంక్షోభంలో లేదు, కానీ రైతు మాత్రమే సంక్షోభంలో ఉన్నాడు. మన దేశంలో ప్రతి అర్ధగంటకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ప్రతిరోజు సుమారు 2 నుండి 3 వేల మంది రైతులు వ్యవసాయ రంగాన్ని వదిలి ఇతర రంగాలకు వెళ్లిపోతున్నారు. ఇంకా 40 శాతం మంది రైతులు వ్యవసాయం అంటే ఇష్టం లేకున్నా, నష్టాలను మూటగట్టుకుంటున్నా కూడా వ్యవసాయం ఎందుకు చేస్తున్నారంటే భార్య, పిల్లలను, తల్లిదండ్రులను, ఊరును, బంధువులను వదిలిపెట్టలేక వ్యవసాయం చేస్తున్నారు. ఎన్‌సిఆర్‌బి లెక్కల ప్రకారం భారతదేశంలో 1995 నుండి 2022 వరకు 3,97,540 మంది రైతులు, తెలంగాణలో 33,325 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు అధికారిక లెక్కలు వివరిస్తున్నాయి. దేశ జనాభాకు సరి పోయే ఆహారాన్ని ఉత్పత్తిచేస్తున్న వ్యవసాయ రంగంబాగానే ఉంది. కానీ ఆ ఉత్పత్తికి మూల కారణమైన వ్యవసాయ దారుడు మాత్రం అప్పుల ఊబిలోకి నెట్టబడి దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్న దృశ్యాన్ని మనం



నిత్యం చూస్తూనే ఉన్నాం. భూమి అనేది ఆకలి తీర్చే కన్న తల్లి లాంటిది. ఆ భూమి భవిష్యత్ తరాలకు వారసత్వ సంపద! రైతు అంటే ప్రభుత్వాలు నిర్వచనం ప్రకారం పట్టా పాస్ బుక్ ఉంటే రైతు. ఒకప్పుడు భూమి అంటేపంటలు పండించే ఒక ప్రధాన సాధనం, ఒక బతుకు దెరువు, ఆ కుటుంబానికి వారసత్వ సంపద, ఒక భరోసా! ఆ గ్రామస్తుల ఆస్తి కానీ ఇప్పుడు భూమి అంటే పంటలు పండించే సాధనం కాదు. భూమి అంటే సామాజిక హోదాకు ప్రతిరూపం. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న రైతు బీమా, రైతు బంధు/రైతు భరోసా, పన్నుల మినహాయింపు లాంటి పథకాలను ఉపయోగించుకోవడాకి ఐదుగుంటల నుండి వందల ఎకరాలలో కొనుగోలు చేస్తున్నారు. మాకు భూమి ఉంది అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నారు. సాధారణ ఉద్యోగి నుంచి మంత్రుల స్థాయి వరకు రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో వందల ఎకరాలు కొని ఫామ్ హౌస్ కట్టుకొని సెలవు రోజులలో ఎంజాయ్‌చేయడానికి ఉపయోగపడుతున్న పంట పొలాలు. ఇవాళ రైతుల చేతిలో భూమిలేదు. భూమి పట్టా ఉన్నవారు రైతులుకారు. తెలంగాణలో భూమి పట్టా దారుల సంఖ్య2018 -19 లో 50,23,861, 2024-25 లో 70,60,000. పట్టా దారులు పెరుగుతున్నారు కానీ రైతులకు తగ్గుతున్నారు. భూమి ఉండాలి కానీ ఆ కుటుంబం వ్యవసాయం చేయదు. వ్యవసాయం చేసే యువకులకు పిల్లను ఇవ్వడానికి ముందుకు రావడం లేదంటే అతిశయోక్తి కాదు. సిద్ధిపేట జిల్లా, వర్గల్ మండలం, తునికి ఖల్సా గ్రామంలో గ్రామస్తులకు 1133ఎకరాలుంటే ఇతరులకు 1203ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. నేటి యువతరం సెక్యూరిటీ గార్డ్ గానైనా పనిచేయడానికి సిద్ధపడుతున్నారు కానీ వ్యవసాయం చేయడానికి ఇష్టపడడం లేదు. యువతరాన్ని వ్యవసాయం వైపు మళ్లించాలంటే కొన్నిసూచనలు. మనం వ్యవసాయదారులను గౌరవించాలి. వ్యవసాయం బతుకులపైన భరోసా కల్పించాలి. పెట్టిన పెట్టుబడులను తిరిగి రాబట్టుకునేటట్టు ఉండాలి. పండిన పంటలకు లాభసాటిధరలుండాలి. రుణసౌకర్యం కల్పించాలి. రైతు బీమాతో పాటు పంటల బీమాలు కచ్చితంగా అమలుచేయాలి. రైతుల పిల్లలకు రిజర్వేషన్ సౌకర్యాలు కల్పించాలి. అభివృద్ధి పేరు మీద రైతుల దగ్గర నుండి బలవంతంగా పంటపొలాలను తీసుకోడదు. ●

# అంతర్జాతీయ గుర్తింపునకు బలూచిస్థాన్ నిరీక్షణ

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్

బలూచిస్థాన్, కఠినమైన పర్వతాలు, విశాలమైన ఎడారులతో కూడిన ఈ భూమి, ఎప్పటికప్పుడు అణచివేతకు వ్యతిరేకంగా తిరగబడిన ప్రాంతం. స్వంత సంస్కృతి, చరిత్రతో గుర్తింపు పొందిన బలూచి ప్రజలు, పాకిస్థాన్ చేతిలో దశాబ్దాలుగా వ్యవస్థాపిత అణచివేతను, క్రూరత్వాలను ఎదుర్కొంటున్నారు. స్వతంత్ర బలూచిస్థాన్ డిమాండ్ ఒక ఆకస్మిక తిరుగుబాటు కాదు. బ్రిటిష్ వలస పాలన తర్వాత పాకిస్థాన్ రాష్ట్రం చేతిలోని శతాబ్దాల పోరాటం ఫలితం. ఈ ఉద్యమాన్ని అర్థం చేసుకోవడానికి, బలూచిస్థాన్ భౌగోళిక స్థితి, చారిత్రక నేపథ్యం, సామాజిక ఆర్థిక పరిస్థితులు స్వాతంత్ర్య డిమాండ్‌కు కారణమైన దమనవిధానాలను తెలుసుకోవాలి. భౌగోళికంగా, బలూచిస్తాన్ పాకిస్థాన్‌లో అంతర్భాగం. భూభాగం పరంగా అతిపెద్ద విశాలమైన ప్రాంతం. కానీ, జనసాంద్రత చాలా తక్కువ. ఇరాన్, అఫ్ఘానిస్థాన్ సరిహద్దులు అలాగే అరేబియన్ సముద్ర తీరం ఉండటం వల్ల ఇది భూరాజకీయంగా (జియో పాలిటిక్స్‌కి స్ట్రాటజిక్)ముఖ్యమైన ప్రాంతం. ఇక్కడి ఎడారుల క్రింద సహజవాయు వనరులు, బంగారం, రాగి వంటి ఖనిజాలు ఎన్నో ఉన్నాయి. ఈ వనరులు సంపదను తెచ్చి పెట్టాల్సినవి, కానీ అది శాపంగా మారింది. పాకిస్థాన్ ప్రభుత్వం, విదేశీ పెట్టుబడిదారులతో కలిసి, ఈ వనరులను దోచుకుంటోంది. కానీ బలూచి ప్రజలు బీభత్సమైన పేదరికంలో మగ్గుతున్నారు. ప్రాథమిక మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సేవలు విస్మరించబడ్డాయి. నిరుద్యోగం అధికం. బలూచిస్తాన్ నుండి సంపద ఇస్లామాబాద్‌కు ఇతర విదేశీ కంపెనీలకు వెళ్తుంది కానీ, స్థానికులకు ఏమీ లభించదు. చారిత్రకంగా, బలూచిస్థాన్ 1948లో పాకిస్థాన్‌తో బలవంతంగా కలిపేముందు స్వతంత్ర రాజ్యంగా ఉండేది. కలాత్ ఖాన్ (స్వతంత్ర పాలకుడు) సైనిక బెదిరింపులతో పాకిస్థాన్‌లో విలీనానికి అంగీకరించాల్సి వచ్చింది. ఈ నిర్ణయాన్ని బలూచి ప్రజలు ఎప్పటికీ అంగీకరించలేదు. అప్పటి నుండి, ప్రతి తిరుగుబాటును క్రూరమైన సైన్యదాడులతో అణిచివేసారు. 1970లలో, ఎన్నికైన బలూచిస్థాన్ ప్రభుత్వాన్ని



రద్దు చేసిన తర్వాత పూర్తి స్థాయి తిరుగుబాటు జరిగింది. దానితో సైన్యం హింసాత్మకంగా ప్రతిస్పందించి, వేలాది మందిని చంపింది. ఈ రోజుకూడా ఇదే విధానం కొనసాగుతోంది. బలవంతపు అదృశ్యాలు, న్యాయవిధానం లేని హత్యలు, సామూహిక స్థానభ్రంశం అనేవి రోజువారీ సంఘటనలు. పాకిస్థాన్ సైన్యం ఏ విధమైన శిక్ష లేకుండా కార్యకలాపాలు చేస్తోంది. హక్కులు లేదా స్వయం ప్రభుత్వం గురించి మాట్లాడే కార్యకర్తలు, పత్రికా సంపాదకులు, విద్యార్థులను కూడా అత్యాచారాలు చేస్తోంది. 'కిల్ అండ్ డంప్' విధానం క్రింద యువకులను గుట్టుగా కిడ్నాప్ చేసి, చంపి గోతిలో పాతిపెడతారు. ఆ శవాలు ఎప్పటి కో దొరుకుతాయి. ప్రజల్లో అలాంటి భయాన్ని పాకిస్థాన్ ఆర్మీ పెంచి పోషించింది. కానీ బలూచి ప్రజల ధైర్యాన్ని అణచివేయలేకపోయింది. సామాజికంగా ఆర్థికంగా, బలూచిస్థాన్ ఉద్దేశపూర్వకంగా వెనుకబడిన ప్రాంతంగా ఉంచేశారు. అక్షరాస్యత రేటు పాకిస్థాన్తో పోలిస్తే అత్యంత తక్కువ. ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో లేవు. పాకిస్థాన్ విధానాలు బలూచి గుర్తింపును అణచివేయడానికి నాన్ బలూచి వలసదారులను ఇక్కడికి తెచ్చి జనాభా నిర్మాణాన్ని మార్చడానికి ప్రయత్నిస్తోంది. ప్రజల సాంస్కృతిక జీవనాన్ని కూడా అణచివేస్తూంది. బలూచి భాషను అణచివేస్తున్నారు, బలవంతంగా ఉర్దూ భాషను వారిపై రుద్దుతున్నారు. వారి సంప్రదాయాలను 'వెనుకబడినవి' అని తిరస్కరిస్తున్నారు. మీడియాపై నియంత్రణ విధించారు. అంతర్జాతీయ ప్రేక్షకులను ఈ అత్యాచారాలను డాక్యుమెంట్ చేయడానికి అనుమతించరు. పాకిస్థాన్ ప్రచారం బలూచి జాతీయవాదులను "తీవ్రవాదులు' గా చిత్రీకరిస్తుంది, కానీ నిజానికి వారి పోరాటం రాష్ట్రస్పాన్సర్ చేయబడిన అణచివేతకు వ్యతిరేకంగా జీవిత పోరాటం చేస్తున్నారు. ఆర్థికంగా, బలూచిస్థాన్ దోపిడీకి గురైన ప్రాంతం. చైనా, పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ) వంటి బహుళ బిలియన్ డాలర్ ప్రాజెక్టులు బలూచి భూముల్లోకి ప్రవేశిస్తున్నాయి. కానీ ప్రజలకు ఏమీ లాభంలేదు. బదులుగా, వారి భూములు జప్తు చేయబడుతున్నాయి. పర్యావరణ నాశనం జరుగుతోంది. చైనా పాకిస్థాన్ మిలిటెంట్లు మాత్రం వారిని క్రూరంగా హింసించేవారు. అనేక తిరుగుబాట్లు జరిగాయి. అందుకే ఇప్పుడు పాకిస్థాన్ మిలిటరీ పై తిరుగుబాటు చేసి, స్వాతంత్ర్య ప్రకటన చేశారు. వారి సరిహద్దులతో కూడిన మ్యాప్ రూపొందించి, జాతీయ జెండాను ఎగురవేశారు నెట్‌లో అదృశ్యాలను పోస్ట్ చేశారు. భారతదేశాన్ని, ఐక్యరాజ్యసమితిని తమ రిపబ్లిక్ బలూచిస్తాన్‌ను గుర్తించమని కోరుతున్నారు. ●

# సూర్యచంద్రులు ఉన్నంతకాలం తెదేపా తెలుగుజాతికి సేవలు అందిస్తుంది

### -తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫైజాన్

**ఎ కొండూరు, మే 27, ప్రభాతవార్త :** కడప మహానాడు ప్రాంగణంలో ఈ నెల 27,28,29 తేదీల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి లోకేష్ బాబుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించే పసుపు పండుగ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఫైజాన్ నేతృత్వంలో విజయవాడ రూరల్ మైలవరం నియోజకవర్గం గొల్లపూడి నుండి పసుపు దండు భారీగా కదిలివెళ్లింది. ఈ సందర్భంగా ఫైజాన్ మీడియాతో మాట్లాడుతూ తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేసి తెలుగుజాతి ఔనత్యాన్ని భారతదేశం నలుమూలల చాటి చెప్పిన తెదేపా వ్యవస్థాపక అధ్యక్షుడు నటరత్న ఎన్టి రామారావు స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఏడాది మే నెలలో 3 రోజులపాటు తెలుగుజాతి కనుల పండువగా నిర్వహించి ఎన్టిఆర్ స్ఫూర్తితో పసుపుదండులో నూతనోత్సాహం నింపి పార్టీని అగ్రస్థానంలో నింపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని భారతదేశంలో ఏ పార్టీకి లేని ఆ కృషి ఫలితమే నేడు కోటి సభ్యత్వాల నమోదు ప్రక్రియకు నాంది అని ఫైజాన్ పేర్కొన్నారు. భారతదేశంలో తెలుగుదేశం పార్టీ సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఆచంద్రార్కం పార్టీ తెలుగుజాతి కోసం సేవ చేస్తుందని ఫైజాన్ ఆశాబావం వ్యక్తం చేశారు. కడప గడప ప్రాంగణంలో మహానాడు జరపడం తెలుగుదేశం పార్టీ సిఎం చంద్రబాబు మంత్రి లోకేష్‌బాబుల మేరునగ ధీరత్వానికి దర్పనమని ఫైజాన్ తెలిపారు. కడప గడప మహానాడు తెలుగు జాతి పసుపు పండుగకు రాష్ట్ర నలుమూలల నుండి భారీగా తరలి వస్తున్న పసుపు దండుకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసిందని భోజన ఏర్పాట్లు తాగునీరు లాంటి కనీస వసతులకు పసుపు దండు ఇబ్బందులు పడకుండా భారీస్థాయిలో ఏర్పాటు పూర్తి చేసినట్లు లక్షలాదిగా తరలిస్తున్న పసుపుదండు తెదేపాకు జేజేలు పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్, ఎండి ఖలీల్, ఎంఎం బేగ్, ఎండి గఫారి, ఎస్కె మస్తాన్ నాయకత్వంలో తరలి వెళ్ళారు.

# 1982లో తెదేపా ఆవిర్భావంతో ప్రజల్లో రాజకీయ చైతన్యం : గడ్డి కృష్ణారెడ్డి వాసం మునియ్య

**ఎ కొండూరు, మే 27, ప్రభాతవార్త :** కడపలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 27,28,29 తేదీల్లో నిర్వహిస్తున్న టిడిపి మహానాడు పసుపు పండుగకు ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ ఎ కొండూరు మాజీ ఎంపిపి వాసం మునియ్య నాయకత్వంలో తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున



తరలివెళ్లారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మునియ్య మీడియాతో మాట్లాడుతూ 1982లో అన్న ఎన్‌టిఆర్ పార్టీని స్థాపించడం 9నెలల్లో అధికారంలోకి రావడం దేశ రాజకీయాల్లో ఒక చారిత్రక ఘట్టమని టిడిపి ఆవిర్భావం తర్వాత ప్రజల్లో రాజకీయ చైతన్యం వచ్చిందని తద్వారా అట్టడుగు వర్గాల ప్రజలకు సామాజిక రాజకీయ న్యాయం జరుగుతుందని అన్న ఎన్‌టిఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో రాజకీయాల్లో యువతకు రాజకీయంగా చట్ట సభల్లో సీట్లు పదవులు కేటాయించి యువతకు రాజకీయ స్ఫూర్తి రగిలించారని అదే స్ఫూర్తితో సిఎం చంద్రబాబు నారా లోకేష్ బాబా ముందుకు వెళుతున్నారని పసుపు పండుగ మహానాడు తెలుగు తమ్ముళ్ళలో మంజి జోష్ తెప్పిస్తుందని ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కడపలో నిర్వహించడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుందని గడ్డి కృష్ణారెడ్డి, మునియ్య పేర్కొన్నారు.

# ఏపి పశుసంవర్ధక శాఖలో బదిలీలు కౌన్సెలింగ్ విధానంలోనే జరగాలి

**విజయవాడ, మే 27, ప్రభాతవార్త :** పశువైద్య ఉద్యోగుల బదిలీ ప్రక్రియ కౌన్సెలింగ్ విధానంలోనే జరగాలని ఏపి ఏహెచ్ గెజిటెడ్ ఆఫీసర్స్ జెఎసి చైర్మన్ డా శివరామకృష్ణారావు అన్నారు. విజయవాడలోని ఏపి పశువర్ధక శాఖ అసోసియేషన్‌హాల్లో మంగళవారం జరిగిన రాష్ట్రస్థాయి పశువైద్యాధికారుల సమావేశంలో ఆయన



మాట్లాడుతూ బదిలీ అప్లికేషన్లో రాజకీయ సిఫారుస కంపల్సరి అని వుండరాదన్నారు. కార్యక్రమంలో జెఎసి కోచైర్మన్ డా గణేశ్వరరావు, ఏపి పశువైద్య అధికారుల రాష్ట్రాధ్యక్షుడు డా జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్‌రెడ్డి, సంఘ నాయకులు, వివిధ జిల్లాల నేతలు పాల్గొన్నారు.

# సెంట్రంరీచార్జ్ ఎనర్జీ డ్రింక్స్‌కు అనుష్కశర్మ ప్రచారం

**విజయవాడ, మే 27, ప్రభాతవార్త :** సెంట్రం రీచార్జ్ ఎనర్జీ డ్రింక్స్‌కు అనుష్కశర్మ ఇకపై ప్రచారకర్తగా వ్యవహరిస్తారని సంస్థ ప్రతినిథులు తెలిపారు. ఎటువంటి చక్కెర లేకుండా, పూర్తి రోగనిరోధకశక్తినందిస్తుందని, ఎక్కువ విటమిన్లు, ఖనిజాలతో సంపూర్ణ ఎనర్జీ లభిస్తాయన్నారు.


# టొయోటా మెగా సమ్మర్‌క్యాంప్

**అమరావతి, మే 27, ప్రభాతవార్త :** ఈ సమ్మర్లో టొయోటో మెగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు కిర్లోస్కర్ మోటార్స్ ప్రతినిథులు తెలిపారు. కొత్తకారుకొనడం, ఉన్నకార్లుకు సర్వీసింగ్, సర్టిఫైడ్ యూజ్డ్ కార్లను గుర్తించడం, వాహన ఉపకరణాలను అప్‌గ్రేడ్ చేయడం, ఆకర్షణీయమైన డీల్స్ అందిస్తామన్నారు. ఏపి, తెలంగాణ, కేరళ, కర్ణాక, తమిళనాడులో అందిస్తామన్నారు.

# మైనారిటీల తలరాత మార్చింది తెదేపానే

### మహానాడు వేదికగా గళం వినిపించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరుతూర్పు,మే27,ప్రభాతవార్త:** కడపలో జరుగుతున్న మహానాడు మహోత్సవంలో ముస్లిం మైనారిటీల కోసం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ గళం కంచుకంఠమై మోగింది. మైనారిటీల సంక్షేమానికి, అభ్యున్నతికి





బాటలు పరిచేందుకు మహానాడు వేదిక కావాలని నినదించింది. మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్ ముస్లిం మైనారిటీల సంక్షేమంపై మంగళవారం ప్రసంగించారు. తెలుగు నేలపై తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించాకే ముస్లిం మైనారిటీల జీవితాలలో ఆర్థికంగా మార్పు వచ్చిందని, తలరాత మారిందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కేవలం 10 నెలల కాలంలోనే ముస్లిం మైనారిటీలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. వక్ఫ్ బిల్లుపై వైసీపీ ద్వంద్వ వైఖరి పాటిస్తోందని, అసెంబ్లీలో ఒక మాట, పార్లమెంట్లో మరో మాట చెబుతూ ప్రజలను మభ్యపెడుతుందని మండిపడ్డారు. మోజన్లు రూ 10 వేలు, ఇమామ్లకు రూ.5 వేలు అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నామని తెలిపారు.. ముస్లిం మైనారిటీల జీవితాలను మార్చిన జెండా తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. ముస్లిం మైనారిటీల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు సబ్సిడీ రుణాలిచ్చి వెన్ను తట్టి ప్రోత్సహించింది తెలుగుదేశం పార్టీనేనన్నారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరుల కోసం హైదరాబాద్, అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు.. విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణం కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. పవిత్ర యాత్ర వెళ్లే ముస్లిం సోదరుల కోసం పవిత్రమైన మనసుతో పని చేస్తున్నామని చెప్పారు. ఉర్దూను రాష్ట్రంలో రెండో అధికార భాషగా గుర్తించామని, ఉర్దూ విశ్వవిద్యాలయాలను హైదరాబాద్ , కర్నూలులో స్థాపించామని చెప్పారు. విదేశాల్లో చదువు కోవాలనుకునే ముస్లిం విద్యార్థుల జీవితాలను జగన్ నాశనం చేస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చాక వారి కలలకు రెక్కలు తొడిగామన్నారు. మైనారిటీలకు స్కాలర్‌షిప్‌లు, ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ తో విద్యా వికాసానికి నాంది పలికారన్నారు. ఉపాధి శిక్షణతో ముస్లిం మహిళలకువఆర్థిక రక్షణ కల్పిస్తున్నామన్నారు. అందుకే ముస్లిం మైనారిటీలంతా తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటామని,. ఆ పార్టీని గుండెల్లో దాచుకుంటామని స్పష్టం చేశారు.

# విజయవాడ వార్త



# వల్లభాపురంలో పిచ్చికుక్క దాడి -12 మందికి గాయాలు



**కొల్లిపర,మే 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వల్లభాపురంలో పిచ్చికుక్క 12 మందిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం వల్లభాపురంలో ఒక వ్యక్తి పెంచుకుంటున్న కుక్కకు పిచ్చి ఎక్కటంతో దారిన వెలుతున్న దారిపై దాడికి దిగింది. ఈ దాడిలో 12 మందికి తీవ్ర గాయాలు కావటంతో వెంటనే కుటుంబసభ్యులు వారిని మండల కేంద్రం కొల్లిపర సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చి చికిత్స చేయించారు. ఈ విషయం తెలుసుకున్న తహశీల్దార్ సిద్ధార్థ,ఎంపీడీవో విజయలక్ష్మి,ఈవోపీఆర్డీ భార్గవ్ వెంటనే సామాజిక ఆరోగ్య కేంద్రానికి విచ్చి బాధితులను పరామర్శించారు.గాయపడిన వారి పరిస్థితిని వైద్యాధికారులను అడిగితెలుసుకున్నారు.

# నగరంలో పలు ప్రాంతాలలో పర్యటించిన కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,మే 27,ప్రభాతవార్త:** డ్రైనేజ్ నిర్మాణంలో అడ్డొచ్చిన కరెంటు స్తంభాలను తొలగించేటట్లు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఆయన ఎంజిరోడ్,కృష్ణవేణి స్కూలు రోడ్డు,పటమట,రాణీగారితోట,కృష్ణలంక వారది ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పటమట నిర్మలా కాన్వెంట్ వద్ద తరచూ వర్షపు నీటి నిల్వలు ఏర్పడటం గమనించి వాటిని మళ్ళించేందుకు కృష్ణవేణి స్కూలు రోడ్డు వద్ద డ్రైన్ నిర్మాణ పనులను చేపట్టిన సందర్భంగా ఆ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైనేజ్ నిర్మాణంలో పూర్తిగా లేకపోవడం గమనించి,అడ్డొచ్చిన విద్యుత్ స్తంభాలను తొలగించేటట్లు చర్యలు తీసుకోవాలని,అందుకనుగుణంగా ఏపీ సీపీడీసిఎల్ వారి సమన్వయంతో డ్రైన్ నిర్మాణంలో ఎటువంటి అడ్డంకులు లేకుండబా త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం రాణీగారితోట,కృష్ణలంక వద్ద అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఆహార నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, త్రాగునీటి,వాడుక నటి సరఠఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవలని, పైప్



లీకేజీలు ఎక్కడ ఉండకూడదని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి జాప్యం వహించరాదని, అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్లు ప్రతి రోజు అన్న క్యాంటీన్లను పరిశీలించి ఎటువంటి మరమ్మత్తులు లేకుండా చూసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. యంజి రోడ్డు,కనకదుర్గ వారధి,పారిశుధ్య నిర్వహనను ఆయన పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని నగరం సుందరంగా పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ కె.షమ్మీ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం,ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు కండువా కప్పుకున్న వైసిపి కౌన్సిలర్ దుర్గారావు

**తిరువూరు, మే 27, ప్రభాతవార్త :** ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ గద్దె అనురాధ సమక్షంలో మంగళవారం తిరువూరు 9వ వార్డు వైసిపి కౌన్సిలర్ మూడు దుర్గారావు పసుపు




కండువాతో టిడిపి తీర్థం తీసుకున్నారు. కార్యక్రమంలో వీరితో ఎన్‌టిఆర్ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మాదాల హరిచరణ్ (కిట్టు) పాల్గొన్నారు.

# తెలుగువారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్

### -ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే27,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మహ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, కారణజన్ముడు స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగువారి ఆరాధ్య దైవం, తెలుగునేలకు ఎన్నటికి, ఎప్పటికి తరగని ఆస్తి ఎన్టీఆర్ అని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఎన్టీఆర్ 1923 మే 28వ తేదిన కృష్ణజిల్లా పామర్రు మండలం నిమ్మకూరులో జన్మించారు. ఎన్టీఆర్ కృషి, పట్టుదల, మొండితనం, మొక్కవోని సంకల్పంతో అంచెలంచెలుగా ఎదిగి, సినీ, రాజకీయ రంగాలలో మకుటంలేని మహరాజుగా వెలుగొందారని ప్రత్తిపాటి తెలిపారు. ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ దేశ రాజకీయాలలో సంచనలంగా మారిందని అన్నారు. ప్రజల్లోకి వచ్చిన తొమ్మిది నెలలలోనే అధికారంలోకి వచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దశాదిశను ఎన్టీఆర్ మార్చారని అన్నారు. 1983



జనవరి 9న రాష్ట్రంలో తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా స్వర్గీయ ఎన్టీఆర్ ప్రమాణ స్వీకారం చేశారని అన్నారు. ఆయన పాలన తెలుగుప్రజలకు స్వర్ణయుగమని చెప్పాలన్నారు. నేడు ఆయన పుట్టినరోజు సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గంలో పార్టీ నాయకులు పలు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారని ప్రత్తిపాటి తెలిపారు

# మహానాడులో వైద్యసేవలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, మే 27 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కడప జిల్లాలో జరుగుతున్న తెలుగుదేశంపార్టీ మహానాడులో ప్రత్యేక సేవలను అందిస్తున్నారు. వైద్య శిబిరాలకు కన్వీనర్‌గా ఉన్న ఆయన రక్తదాన శిబిరాలతో పాటు అత్యవసర పరిస్థితులలో అందించే వైద్య సేవలకు సంబంధించి ఆయా విభాగాలను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. వైద్యసేవలు అందిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. మహానాడు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలకు పెద్ద పండుగ వంటిదని అన్నారు. పార్టీ కార్యకర్తలకు నూతన ఉత్సాహాన్ని మహానాడు అందిస్తుందన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా మహానాడు జరగడం సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దాలను ప్రతి ఒక్కదానిని అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భరోసాను మహానాడు ద్వారా కల్పించారని తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాల పాటు ప్రజలు ఎదుర్కొన్నటువంటి అనేక ఇబ్బందులకు ప్రభుత్వం చరమగీతం పాడి అద్భుతమైన పాలనను అందిస్తుందన్నారు. నరసరావుపేట నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో వేలాది మంది సభకు తరలిరావడం జరిగిందన్నారు.



కార్యకర్తలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చదలవాడ వెంట పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పులిమి రామిరెడ్డి, వాసిరెడ్డి రవి తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**మాచర్ల, మే 27 ప్రభాతవార్త:** ఆటోకు అడ్డుగా వీధి కుక్కలు రావడంతో ఆటో బోల్తాపడి మహిళ మృతి చెందన ఘటన మాచర్ల పట్టణ శివారులోని ఆర్టీసీ గ్యారేజీ వద్ద మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే పెదకూరపాడుకు చెందిన చెంబేటి జీవరత్నం (33) దైవదర్శనం కోసం మాచర్ల చేరుకుంది. రైల్వేస్టేషన్ నుంచి ఆటోలో వెళ్తుండగా ఆర్టీసీ గ్యారేజీ వద్ద వీధికుక్కలు రోడ్డుకు అడ్డంగా రావడంతో వాటిని తప్పించ



బోయి ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో జీవరత్నం తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. ఆటోలో ప్రయాణిస్తున్న తొమ్మిది ప్రయాణికులకు స్వల్పగాయాలతో బయటపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**మాచర్ల, మే 27 ప్రభాతవార్త:** రహస్యంగా పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి జూదరులను అరెస్టు చేసిన ఘటన మాచర్ల పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మాచర్లలోని నెహ్రూనగర్ ఫైర్‌స్టేషన్ సమీపంలో పేకాట ఆడుతున్న స్థావరంపై విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2,900 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు



పర్చనున్నట్లు పట్టణ ఎస్సై సంధ్యారాణి తెలిపారు. పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనవద్దని ఆమె హెచ్చరించారు.

# దూరవిద్య పరీక్షలకు ఫీజు గడువు పెంపు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 27,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ దూరవిద్య కేంద్రం జూన్/జూలై లో నిర్వహించనున్న పరీక్షలకు సంబంధించి ఫీజు చెల్లించేందుకు గడువు తేది పొడిగించినట్లు దూరవిద్య పరీక్షల ఇన్‌చార్జి కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ ఉత్తర్వులు జారీ చేశారు.ఎటువంటి ఫైన్ లేకుండా విద్యార్థులు ఈనెల 27నుంచి జూన్ 3వ తేది వరకు,రూ.100ల ఫైన్‌తో ఈనెల 31నుంచి జూన్ 8వ తేది వరకు,రూ.500ల తత్కాల్ ఫైన్‌తో జూన్ 5నుంచి 13వ తేదీ వరకు ఫీజు చెల్లించుకునే అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

# జూన్ 1 వ తేదీ నుండి డీలర్ల వద్దే లబ్ధిదారులకు రేషన్ పంపిణీ

### -తహశీల్దార్ సిద్ధార్థ

**కొల్లిపర,మే 27 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 1 వ తేదీ నుండి డీలర్ల వద్దే లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేయాలని తహశీల్దార్ సిద్ధార్థ అన్నారు.మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన రేషన్‌డీలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ రేషన్ కార్డుదారులు డీలర్లకు సహకరించాలన్నారు.డీలర్లు రేషన్‌ను సక్రమంగా పంపిణీ చేయాలని ఎటువంటి అవకతవకలు జరిగినా సహించేది లేదని హెచ్చరించారు.బియ్యం,కందిపప్పు,పంచదార వంటి నిత్యవసర సరుకులను రేషన్‌కార్డుదారులు డీలర్ల వద్దే తీసుకోవాలన్నారు.లబ్దిదారుల నుండి ఎటువంటి పిర్యాదులు రాకుండా డీలర్లు చూచుకోవాలన్నారు.

# ఘాట్ రోడ్డులో యువతుల హల్‌ఛల్

### -మత్తు పదార్దాలు సేవించి ఉన్నారన్న వైనంన
### -సహచర పర్యాటకులు, సిబ్బంది, గ్రామస్తులపై అనుచిత పదజాలంతో దుర్భాషలాడిన యువతులు

**యడ్లపాడు, మే 27, ప్రభాతవార్త :** చారిత్రక కొండవీడు ప్రాంతములో మత్తు పదార్దాలు సేవించిన మహిళా పర్యాటకులు అటవీ శాఖ పార్ట్‌టైమ్ సిబ్బంది, గ్రామస్తులను, సహచర పర్యాటకులను అసభ్య పదజాలంతో దుర్భాషలాడి స్టిక్కుతో, పెప్పర్ స్ప్రేతో దాడి చేసిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసు



కుంది. సంఘటనకు సంబంధించి చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బనాయుడు, గ్రామస్తులు, బాదితుల కథనం మేరకు కొండవీడులో పర్యటనలో భాగంగా గుంటూరుకు చెందిన ఓ మహిళ, కుమార్తె, మేనల్లుడు, మహిళ భర్త, కారుడ్రైవర్ సోమవారం కొండవీడు ఘాట్ రోడ్డు చెక్‌పోస్టు వద్దకు కారులో సాయంత్రం 6గంటల ప్రాంతములో రావటం జరిగింది.సమయా పాలన దృష్ట్యా కొండమీదకు వెళ్లటానికి అనుమతించమని చెక్‌పోస్టు సిబ్బంది మణి, ఫైరోజ్ వారికి తెలిపారు. తాము హైదరాబాద్ నుండి వస్తున్నామని, మేము జనసేన ముఖ్య నేతలము అంటూ చెక్‌పోస్టు సిబ్బందితో వాగ్వాదానికి దిగి బెదిరించి టిక్కెట్లు తీసుకొని కొండ పైకి వెళ్లారు. అటవీ శాఖ సిబ్బంది వారిస్తున్నా వినకుండా నిర్లక్ష్యంగా మూసి ఉన్న పిల్లల పార్కులోకి చొరబడ్డారు. వారిని అటవీశాఖ పార్ట్‌టైమ్ సిబ్బంది గోపి, ఫారూక్, ప్రతాప్, మల్లిసాయి, అచ్చారావు వారించినా వారు వినకుండా మహిళా పర్యాటకులు వాగ్వాదానికి దిగి పచ్చిబూతులు తిడుతూ స్టిక్‌తో దాడి చేసి గాయపరిచారు. అక్కడే ఉన్న సహచర పర్యాటకులపై అనుచితమైన దుర్భాషలాడారు. తిరుగు ప్రయాణంలో చెక్‌పోస్టు వద్ద ప్రశ్నించిన సిబ్బందిపై దాడి చేసి విచక్షణ రహితంగా స్టిక్‌తో మర్మాంగాలపై కొట్టారని తెలిపారు. అనంతరం కొత్తపాలెం గ్రామస్థులు వాహనాన్ని గ్రామంలో అడ్డగించటంతో వారి పై ఎదురు దాడికి దిగిన యువతులు గ్రామస్దులపై పెప్పర్ స్ప్రే వారి మొహాలపై కొట్టడంతో అక్కడ ఏమి జరుగుతుందో అర్దకాని పరిస్తితి నెలకొనటం వారు కారులో కూర్చోటం జరిగింది. ఆగ్రహించిన



గ్రామస్తులు కారుపై రాళ్లదాడి చేయటంతో వారు అక్కడి నుండి పలాయనం చేయటం జరిగిందన్నారు. చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బనాయుడు, యడ్లపాడు ఎస్సై టి శివరామకృష్ణ మంగళవారం ఉదయం కొండవీడు సందర్శించారు. ఘటనపై అటవీ శాఖ అధికారులు, కాంట్రాక్టు సిబ్బంది, పర్యాటకులను, కొత్తపాలెం గ్రామస్దులను విచారించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఘటనకు సంబంధించి పోలీసులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చిన మహిళ తరువాత అందుబాటులోకి రాలేదన్నారు. అటవీ శాఖ సిబ్బంది ఫిర్యాదు మేరకు ఘటనపై విచారణ చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. భవిష్యత్తులో పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసుల పోన్ నెంబర్ల వివరాలను అందుబాటులో ఉంచుతామని, అదేవిధంగా పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో వచ్చే రోజులలో పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్దామని, కావున పర్యాటకులు, సిబ్బంది సమన్వయంతో ఉండాలని, ఇటువంటి సంఘటనలు చోటుచేసుకోకూడదన్నారు. సిబ్బంది నిర్ణయించిన సమయం ఉదయం 6గంటల నుండి సాయంత్రంన 6గంటల వరకు మాత్రమేనని, దాని అనుగుణంగా పర్యాటకులు నడుచుకోవాలని కోరారు.

# ఏఎన్‌యుకు అంతర్జాతీయ ర్యాంకులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 27,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జాతీయ,అంతర్జాతీయ ర్యాంకుల్లో మరోసారి మెరిసింది. జాతీయస్థాయిలో ది వీక్ - హన్సా రీసెర్చ్ - బెస్ట్ యూనివర్సిటీ సర్వే -2025 ర్యాంకింగ్స్‌లో మల్టి డిసిప్లినరీ యూనివర్సిటీ కేటగిరిలో ఏఎన్‌యు జాతీయ స్థాయిలో 13వ ర్యాంకు,సౌత్ జోన్ స్థాయిలో 6ర్యాంకును,రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంక్‌ను కైవశం చేసుకుంది.ఇన్‌ఫ్రాస్ట్రక్చర్,ఇంటెలెక్చువల్ రిసోర్సెస్-ఫ్యాకల్టీ,రీసెర్చ్,అకాడమిక్ ప్రోగ్రామ్స్,స్టూడెంట్ అడ్మిషన్స్,ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్,ఎక్స్‌ట్రా కరిక్యూలర్



యాక్టివిటిస్,ప్లేస్‌మెంట్ ఆధారంగా ర్యాంకులను కేటాయించారని విసి ఆచార్య కె.గంగాధరరావు చెప్పారు.విద్యార్థులు,బోధన,బోధనేతర సిబ్బంది కృషివల్లే ఈ ర్యాంకు సాధ్యమైందన్నారు.అలాగే అంతర్జాతీయ స్థాయిలో ది టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్,యూకే ఆధ్వర్యంలో ప్రకటించిన ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2025లో విశ్వవిద్యాలయం అంతర్జాతీయంగా బ్యాండ్ 600 ర్యాంక్‌ని సొంతం చేసుకుంది.పనితీరు సూచికలు బోధన (అభ్యాస వాతావరణం),పరిశోధన వాతావరణం (పరిమాణం,ఆదాయం,కీర్తి) పరిశోధన నాణ్యత (సైటేషన్ ప్రభావం,పరిశోధన బలం,పరిశోధన శ్రేష్టత,పరిశోధన ప్రభావం,అంతర్జాతీయ దృక్పధం (సిబ్బంది,విద్యార్థులు,పరిశోధన) పరిశ్రమలు (ఇన్‌కమ్ అండ్ పేటెంట్స్)లను పరిశీలించి ర్యాంకులను విడుదల చేసింది.ఈ సందర్భంగా జాతీయ,అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌కి సంబంధించిన డేటాను పొందుపరిచినందుకు ర్యాంకింగ్స్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.రవిని ఇన్‌చార్జి విసి గంగాధరరావు,ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లు అభినందించారు.కార్యక్రమంలో ఆర్కిటెక్చర్ కళాశాల బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేలో నమోదైన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి : బాపట్లజిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

బాపట్ల,మే27,ప్రభాతవార్త: రెవిన్యూ సదస్సులు రీ సర్వే లో నమోదైన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని సి సి ఎల్ ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మీ తెలిపారు. రెవెన్యూ అంశాలపై మంగళవారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశం ద్వారా జిల్లా నుంచి కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు.ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జయలక్ష్మీ తెలిపారు. పర్యావరణ విపత్తు సమయంలో ఏదైనా సంఘటనలు జరిగితే తక్షణమే ఏపీ రాష్ట్ర పర్యావరణ విపత్తు నిర్మూలన, నిర్వహణ సంస్థకు సమాచారం ఇవ్వాలన్నారు. ఘటనకు సంబంధించిన వివరాలు వాట్సాప్ ద్వారా పంపాలని కలెక్టర్లకు సూచించారు. సముద్రంలో అల్పపీడన ద్రోణి వంటివి ఏర్పడగానే అకాల వర్షం, ఉరుములు, మెరుపులు పిడుగుపాటుతో ప్రమాదాలు జరగవచ్చున్నారు.

# మహానాడులో యువనేత ఉత్తేజభరిత ప్రసంగం ప్రాంగణాన్ని హోరెత్తించాయి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే25,ప్రభాతవార్త:** మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభోపన్యాసం, జాతీయ కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా



లోకేష్ ఉత్తేజ భరిత ప్రసంగాలు ప్రాంగణాన్ని హోరెత్తించాయని మాజీమంత్రి, శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. తొలిరోజు మహానాడు ఆసాంతం అద్భుతంగా జరిగిందని అన్నారు. కడపలో మొదలైన తెలుగుదేశం మహానాడు పండుగలో పాల్గొనడం ఎనలేని సంతోషాన్ని, సంతృప్తిని ఇచ్చిందని ప్రత్తిపాటి తెలిపారు. తొలుత మహానాడు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన నరసరావుపేట పార్లమెంట్ స్టాల్ వద్ద ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించిన అనంతరం పార్టీ నాయకులతో కలసి వేదికమీద ప్రత్తిపాటి ఆశీనులయ్యారు. చంద్రబాబునాయుడు చేసిన ప్రసంగం పార్టీ శ్రేణులను ఉర్రూతలూగించిందని అన్నారు. 43 ఏళ్ల పార్టీ ప్రస్థానంలోని ఘట్టాలను, ఎదుర్కొన్న సంక్షోభాలు, సవాళ్లు, కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు వివరించిన తీరు పార్టీ కార్యకర్తలను అమితంగా ఆకట్టుకోవడమేగాక, ఆలోచింపచేసిందని తెలిపారు.



అధినేత ప్రసంగం కొనసాగినంతసేపు పసుపు సైనికులు, ఈలలు, చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూనే ఉన్నారన్నారు. పార్టీలోని కీలకనాయకులు, మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులను కలసి వారితో ఇష్టాగోష్టిగా మాట్లాడటం జరిగిందని అన్నారు. మహానాడు వేదికపై యువనేత లోకేష్ సెంట్రాఫ్ అట్రాక్షన్‌గా నిలిచారని అన్నారు. ఆయన ప్రతి కదలికను నాయకులు, కార్యకర్తలు ఎంతో ఆసక్తిగా గమనించారని ప్రత్తిపాటి తెలిపారు. ముఖ్యంగా నా తెలుగుకుటుంబం పేరుతో ఆయన ఆరు అంశాల గురించి చెప్పే సందర్భంలో మహానాడు ప్రాంగణం జై లోకేష్, జై తెలుగుదేశం నినాదాలతో హోరెత్తిందని అన్నారు. పార్టీలో ఏ భాద్యతలు అప్పగించినా, తప్పక శిరసావహిస్తానని కార్యకర్తలకు న్యాయం చేస్తానన్న లోకేష్ వ్యాఖ్యలు ఆయన ఇమేజ్‌ను, ప్రతిష్టను మరింత పెంచాయని అన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలతోనే ప్రజలకు దగ్గరవుతాం, వారి సమస్యలు తెలుసుకోగలుతామన్న లోకేష్ వ్యాఖ్యలను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. మహానాడులో ప్రదర్శితమైన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయన్నారు.

## టిసియస్‌కు ఎంపికైన కృష్ణవేణి విద్యార్థులు

**నరసరావుపేట, మే 27 ప్రభాతవార్త :** టిసియస్ ఐటి సంస్థలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మంగళవారం తెలియజేశారు. మంగళవారం కళాశాలలో ఉద్యోగాలు సాధించిన 15 మంది విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడారు. 2024-25 చివరి సంవత్సరం బిఎస్సీ విద్యార్థులకు ఫిబ్రవరి 14న క్యాంపస్ డ్రైవ్ జరిగిందన్నారు. ఆన్‌లైన్ ఎగ్జామ్‌లో ఎంపికైన వారికి ఏప్రిల్ 14,15 తేదీలలో ఫైనల్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలియజేశారు. ఇందుకు సంబంధించిన ఫలితాలను ఈ నెల 26న విడుదల చేశారన్నారు. వీరిలో కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన 15 మంది ఉద్యోగాలు సాధించారని తెలియజేశారు. డిగ్రీ విద్యతో పాటు నూరు శాతం ఉద్యోగ కల్పన కృష్ణవేణి విద్యాసంస్థల లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నాసరయ్య, టిపిఓ బాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.



## చదువుతోపాటు విభిన్న అంశాలలో శిక్షణ ఇవ్వటం అభినందనీయం

**యడ్లపాడు, మే 27, ప్రభాతవార్త :** విద్యార్థులకు చదువుతోపాటు విభిన్న అంశాల్లో శిక్షణ ఇవ్వటం ద్వారా వారిలో ఆత్మస్థైర్యం, సామాజిక స్పృహ పెరుగుతుందని, నర్సరావుపేట ఉప విద్యాశాఖ అధికారి షేక్ మహబూబ్ సుభాని అన్నారు. బాసట(సామాజిక, సాంస్కృతిక వేదిక)అధ్వర్యంలో గత నెల రోజులుగా యడ్లపాడులో నిర్వహించిన వేసవి శిక్షణా తరగతుల ముగింపు సభలో మంగళవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. వేసవి శిక్షణలో పిల్లలకు మట్టి బొమ్మలు తయారీ, చేతిరాత, పేపర్ క్రాఫ్ట్



తదితర అంశాల్లో శిక్షణ ఇవ్వటంపై బాసట నిర్వాహకులను అభినందించారు. అనంతరం బాసట అధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో విజేతలు తొలి ఐదు స్థానాల్లో గెలుపొందిన విజేతలు బి యశస్విని లింగారావుపాలెం జెడ్పీ పాఠశాల, ఏ గీతాలక్ష్మీ సొలస జెడ్పీ పాఠశాల, మేఘనాశ్రీ లింగారావుపాలెం జెడ్పీ పాఠశాల, ఎస్ నాగ అజయ్‌బాబు లింగారావుపాలెం జెడ్పీ పాఠశాల, డి హారిక లింగారావుపాలెం జెడ్పీ పాఠశాల వరుసగా 50వేలు, 30వేలు, 20వేలు, 11వేలు, 9వేలు, మరో ఐదుగురు విద్యార్థులకు వెయ్యి రూపాయల వంతున కన్సోలేషన్ బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో నాగరత్నం, బాసట అధ్యక్షుడు నూతలపాటి కాళిదాసు, కార్యదర్శి సామినేని శ్రీనివాస్, కోశాధికారి కేతా రామబ్రహ్మం, విద్యా కమిటీ కన్వీనర్ కల్లూరి శ్రీనివాసు, సభ్యుడు ముత్తవరపు రవీంద్రబాబు, హెచ్‌ఎమ్ విజయభారతి, అయా పాఠశాలల హెచ్‌ఎమ్‌లు, ఉపాధ్యాయులు, లింగారావుపాలెం గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి : తెదేపా మహిళా నాయకులు

**చిలకలూరిపేట,మే27,ప్రభాతవార్త:** మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పుట్టినరోజు సందర్భంగా ఈనెల 29వ తేదిన స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో పెదకాకానికి చెందిన శంకర కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించే ఉచిత మెగా కంటి వైద్యశిబిరాన్ని చిలకలూరిపేట నియోజకవర్గంలోని మూడు మండలాలు, పట్టణంతో పాటు పక్క



నియోజకవర్గాల ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, నియోజకవర్గ తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మీ, పట్టణ తెలుగుమహిళా అధ్యక్షురాలు అనితాబాయిలు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ శిబిరంలో శంకర కంటి ఆసుపత్రికి సంబందించిన 100మంది వైద్యబృందం పాల్గొంటారని, ఎన్నివేలమంది కంటి పరీక్షలకు వచ్చినా వారందరికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వారికి ఉచిత భోజన వసతికూడా గార్డెన్స్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలు చేసిన అనంతరం శస్త్ర చికిత్సలకు అవసరమైన వారిని గుర్తించి వారిని ప్రత్యేక వాహనాలలో పెదకాకాని శంకర కంటి ఆసుపత్రికి తీసుకొని వెళ్లి శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించి, తిరిగి వారిని చిలకలూరిపేట తీసుకురావడం జరుగుతుందని వారు వివరించారు. కావున ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవలసినదిగా వారు కోరారు.

## శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ

**మంగళగిరి, మే 27, ప్రభాతవార్త :** అమావాస్యను పురస్కరించుకుని శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు నేతృత్వంలో మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మి నరసింహ స్వామివారి దేవస్థానం మెట్ల మార్గం వద్ద భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం మంగళవారం జరిగిందిమంగళగిరి పవిత్ర పుణ్య క్షేత్రంలోని దేవాలయాల దర్శనార్థం విచ్చేసిన



సుమారు 2 వేల మంది భక్తులు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించారుఈ సందర్భంగా శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ పరమశివుని ఆశీస్సులతో గత 2 సంవత్సరాలుగా నిర్విరామంగా ప్రతి నెలా వచ్చే అమావాస్య సందర్భంగా తమ ట్రస్ట్ ద్వారా 40 మంది దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఏడాది కొన్ని అనివార్య కారణాల వల్ల 2 నెలలు అన్నప్రసాద వితరణ ఆపడం జరిగిందని, ఆ భగవంతుని ఆశీస్సులతో కార్యక్రమాన్ని మంగళవారం నుండి పునః ప్రారంభించామని తెలిపారు. ఆధ్యాత్మిక భావంతో, ధార్మిక సేవలో భాగంగా ప్రతి నెలా అమావాస్య నేపథ్యంలో వ్యయ ప్రయాసలను అధిగమిస్తూ ఏర్పాటు చేస్తున్న ఈ బృహత్తర కార్యక్రమానికి తమ ట్రస్ట్ సభ్యులు, దాతలు ఎంతో ప్రోత్సాహం అందిస్తున్నారని వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు, సభ్యులు నంగళం ప్రసాద్, కర్నాటి శివ సత్యనారాయణ, ఖగ్గా శ్రీనివాసరావు, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, పంచల శివన్నారాయణ, మారం మల్లికార్జునరావు, కోరాడ శ్రీనివాసరావు, ఉద్దంటి మురహరిరావు, దోగిపర్తి శ్రీహరిరావు తదితరులు పాల్గొన్నారు

## జులై 5న జాతీయ లోక్ అదాలత్

### - మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ నరేంద్రరెడ్డి

**చిలకలూరిపేట,మే27,ప్రభాతవార్త:** జాతీయ న్యాయసేవాధికార సంస్థ న్యూఢిల్లీ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ గుంటూరు వారి ఆదేశాల ప్రకారం జులై 7వ తేదిన చిలకలూరిపేట మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కె నరేంద్రరెడ్డి మంగళవారం తెలియచేశారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, భరణం, చెక్ బౌన్స్ మరియు ముందస్తు రాజీ పడదగిన కేసులు పరిష్కరించబడతాయని ఆయన వివరించారు. కావున కక్షిదారులు, ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పట్టణంలోని రెండు న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను పరిష్కరించుకోవలసినదిగా కోరారు. ప్రతి రోజు కోర్టులలో ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ కూడా ఏర్పాటు చేయటమైనదని, కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా న్యాయమూర్తి తెలిపారు.

## నేడు పట్టణంలో విద్యుత్తు సరఫరా నిలిపివేయూ ప్రాంతాలు

**చిలకలూరిపేట,మే27,ప్రభాతవార్త:** పట్టణంలో విద్యుతల్‌లైన్ల మరమ్మత్తుల కారణంగా టౌన్1 పరిధిలోని వాసవినగర్, పట్టణ పోలీస్‌స్టేషన్ రోడ్డు, రిజిష్టార్ ఆఫీస్ రోడ్, రెడ్ల బజార్, చౌత్రా సెంటర్, నెహ్రునగర్ ప్రాంతాలలో బుధవారం ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ మంగళవారం తెలిపారు.

## వైద్యశాలలో ప్రసూతి కాన్పుల సంఖ్య పెంచాలి

### - జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి రవి

**నాదెండ్ల,మే27,ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యశాలలో బయటరోగుల (ఓపి) సేవలతో పాటు ప్రసూతి కాన్పుల సంఖ్య గణనీయంగా పెంచాలని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి రవి ఆదేశించారు. నాదెండ్ల మాతాశిశు ఆరోగ్య (పిహెచ్‌సి) కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలోని వార్డులు,




రక్తపరీక్షల కేంద్రం, శస్త్ర చికిత్సల గది, ఔషధ దుకాణాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు అందించాల్సిన సేవలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్య అధికారి డాక్టర్ శ్వేత, డాక్టర్ జ్ఞానేశ్వరి, యంపిహెచ్‌ఎస్ దిలీప్‌కుమార్, హనుమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన బర్లీ పొగాకును రూ 15వేలకు మార్క్‌ఫెడ్ సంస్థద్వారా కొనుగోలు చేయాలి

### -నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు

**చిలకలూరిపేట,మే27,ప్రభాతవార్త:** రైతుల పండించిన బర్లీ పొగాకును వ్యవసాయశాఖా మంత్రి అంగీకరించిన రేట్లకు క్వింటాల్ రూ15వేలకు తగ్గకుండా ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించేలా చర్యలు తీసుకోవాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు కోరారు. మంగళవారం పట్టణంలోని నరసరావుపేట సెంటర్ వద్దనున్న ఐటిసి పొగాకు కంపెనీ ఎదుట చిలకలూరిపేట ప్రాంతంలోని పొగాకు



రైతులు చేపట్టిన నిరసనదీక్షను డాక్టర్ రాజమోహన్‌రావు ప్రారంభించి మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకును పొగాకు బోర్డు పరిధిలోకి తేవాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర మాజీ వ్యవసాయశాఖా మంత్రి వడ్డే శోభనాదీశ్వరరావు పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. నల్లబర్లీ పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొని రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లా రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రెట్టింపు డబ్బులిస్తానని ఆశ చూపి కోట్లలో డబ్బులు వసూలు

**తాడేపల్లి,మే 27,ప్రభాతవార్త :** రెట్టింపు డబ్బులు ఇస్తామని ఆశ చూపి కోట్ల రూపాయలు వసూలు చేసి,పేదల జీవితాల్ని ఛిద్రం చేసిన గుంటూరు ట్రేడింగ్ కంపెనీ,క్లిక్ మీడియా నిర్వాహకులు కన్నెగంటి రవి ని అరెస్టు చేయాలని కోరుతూ ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో పలువురు బాధితులు డిజిపి కార్యాలయంలో వినతిపత్రం అందజేసినట్లు ఎమ్మార్పిఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్,న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ మీడియా కు తెలియజేశారు. నిందితుడికి సపోర్టు చేస్తూ బాధితులను బెదిరిస్తున్న అతని భార్య శ్రావణి అతని అన్న కన్నెగంటి వాసుపై చట్టపరమైన చర్యలు



తీసుకోవాలన్నారు. లక్షల్లో వడ్డీలు కట్టలేక ఆత్మహత్య శరణ్యమంటున్న బాధితులు వాపోయారు. బాధితులను కులం పేరుతో దూషించి అంతు చూస్తానని బెదిరించిన సదరు ప్రొప్రైటర్ పై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని, బాధితులకు న్యాయంగా రావాలసిన డబ్బులు ఇపి ్పంచి వారికి జీవించే హక్కును కల్పించాలని చిలువూరు నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. బాధితులతో కలసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి డబ్బులు చెల్లించిన బాధితులందరూ పేదలమైన మా నుండి కోట్లాది రూపాయలు అక్రమంగా వసూలు చేసి మోసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని తగిన న్యాయం చేసి మా కుటుంబాలను కాపాడి,మాకు జీవించే హక్కును,సామాజిక రక్షణ కల్పించాల్సిందిగా ఆ వినతిపత్రంలో కోరారు. దీనిపై సమగ్ర విచారణ చేసి నిందుతులను నేరస్తులను చట్టపరంగా కఠినంగా శిక్షించి న్యాయబద్ధంగా మాకు రావాలసిన డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు మాదిగ, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు కట్టెపోగు బాబురావు మాదిగ,పచ్చల శ్రీధర్ మాదిగ, చిలువూరు ప్రసాద్ మాదిగ,రావూరి కృష్ణారావు ,గుడిసింటి నరేష్,అవదూతల మహేష్,తోకల రామారావు,మూల్పూరి జగన్,కొండల రాంబాబు ,మూల్పూరి రూత్,వంగా వెంకటలక్ష్మీ,కూచిపూడి ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఛలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి!

**విజయపురిసౌత్, మే 27 ప్రభాతవార్త:** మహాజన నేత మందకృష్ణ మాదిగకు భారత



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇచ్చే పద్మశ్రీ అవార్డుని ఈ నెల 27న రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకుని తిరిగి ఈ నెల 31న వరంగల్‌కు వస్తున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టే ఛలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు బీర్నీడి కుమార్, మానవ సేవ సహాయక సమితి అధ్యక్షులు పలుకూరి జోసెఫ్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాటాన్లడుతూ మహాజన నేత మందకృష్ణకు ఘనస్వాగతం పలకడానికి వేలాదిగా నియోజకవర్గం నుంచి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు కటికల కుమారి, వంకాయలపాటి రామదాసు, తోడేటి విజయమ్మ, హారిక, వంకాయలపాటి అరుణ, కొమ్మూరి ప్రేమ, బీర్నీడి మరియమ్మ, ఉరవకొండ గురవమ్మ, నాగెండ్ల ప్రేమలత, కటికల ఆశీర్వాదం, సిద్దెల విజయకుమారి, దానమ్మ, రాజశేఖర్, పున్నా రత్నం, అభిషేక్, వీరాంజనేయులు, తోడేటి నాని, ఉరవకొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లల నమోదు సర్వే


**కొల్లూరు, మే 27 (ప్రభాతవార్త) :** ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించే పనిలో భాగంగా సమగ్ర శిక్ష సిబ్బంది సర్వే ప్రారంభించారు. ఏపీసి నాగిరెడ్డి ఆదేశాల మేరకు భవిత సెంటర్ ఉపాధ్యాయులు ధనరాజ్, అంతోనమ్మ మండలంలోని పలు గ్రామాలలో సర్వే చేసి పిల్లలను గుర్తిస్తున్నారు. మంగళవారం గౌడ్‌పాలెం, అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గృహాలను సందర్శిస్తూ వికలాంగ పిల్లల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ధనరాజు



మాట్లాడుతూ 6నుంచి 8సంవత్సరాల లోపు వయస్సు ఉన్న విభిన్న ప్రతిభావంతులైన పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించే విధంగా వారికి మెరుగైన విద్యను ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వివరించారు. ఈనెల 13నుంచి జూన్ 9వ తేది వరకు సర్వే నిర్వహిస్తున్నారు అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త శొంఠి ఆదిలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ మ్యాన్యుఫ్యాక్చర్ ఏపి అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా గుడివాడ జయకుమార్ ఎన్నిక


**గుంటూరు కల్చరల్,మే 27,ప్రభాతవార్త :** నవ్యాంధ్ర ప్రదేశ్ ప్లాస్టిక్ మాన్యుఫ్యాక్చర్ ఏపి అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా గుడివాడ జయకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ సెక్రటరీగా ఎం.కోటేశ్వరరావు, కోశాధికారిగా బాల శివారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం 2025నుంచి 2027వరకు కొనసాగుతుంది. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన



గుడివాడ జయకుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ తయారీ వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర కోస్తాంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో ప్లాస్టిక్ కారిడార్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్లాస్టిక్ కారిడార్ల ఏర్పాటు వలన యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. అసోసియేషన్ తరపున యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ లో అవగాహన కల్పిస్తామన్నారు. సంఘ సభ్యులకు అసోసియేషన్ కు స్థలం కేటాయించి నూతన భవింతి నిర్మాణం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## దేశానికి నెహ్రూ అందించిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి : షేక్ సలీం

**తాడేపల్లి,మే 27,ప్రభాతవార్త :** భారతదేశ మొదటి ప్రధాని,భారతరత్న అవార్డు గ్రహీత పండిట్ జవహర్ లాల్‌నెహ్రూ దేశానికి అందించిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కాంగ్రెస్ పార్టీ మంగళగిరి



నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం అన్నారు. మంగళవారం నెహ్రూ వర్థంతి సందర్భంగా తాడేపల్లి నెహ్రూబొమ్మ సెంటర్లో ఉన్న నెహ్రూ విగ్రహానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్ సలీం మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర్య ఉద్యమం కోసం తన ఆస్తిపాస్తులను కూడా అమ్ముకొన్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు .జవహర్ లాల్ నెహ్రూ దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్ళిన నాయకుడని,బ్రిటిష్‌వారు దేశాన్ని పూర్తిగా దోచుకున్న తర్వాత భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటిసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నెహ్రూ భారతదేశంలో ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారని, పంచవర్ష ప్రణాళిక ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. నెహ్రూ భూ పున:పంపిణీ విధానాన్ని అనుసరించడంతోపాటు నీటి పారుదలకు కాల్వలు తవ్వించడం, ఆనకట్టలు కట్టించడం, వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలకు ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ జిల్లా కాపు సాధికారిక చైర్మన్ రేమడిశెట్టి హనుమంతరావు, మంగళగిరి నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ షేక్ మున్ని,తాడేపల్లి మండల అధ్యక్షులు పఠాన్ సుభాని,మైనార్టీ నాయకులు చాంద్ భాషా,షేక్ జల్సి,తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతికి మార్గదర్శి జవహర్‌లాల్ నెహ్రూ

**రెంటచింతల, మే 27 ప్రభాతవార్త:** దివంగత ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మహాత్మాగాంధీ అడుగు జాడల్లో నడచి దేశాన్ని



పంచవర్ష ప్రణాలికలతో, నవరత్న పరిశ్రమలతో ముందుకు తీసుకెళ్లి దేశ ప్రగతికి మార్గదర్శిగా నిలిచారని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్వతంత్ర భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 61వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ మోహన్, కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు, బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు పుల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నేత కర్నాటి కోటయ్య, జిల్లా డీసీసీ కార్యదర్శి రాగిడి ప్రతాప్‌బాబు నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నెహ్రూ సేవలను కొనియాడారు. ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశ ఆర్థికాభివృద్ధిలో నెహ్రూ తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన కాలంలోనే భారీ ఆనకట్టలు, తాగునీటి ప్రాజెక్టులు, కుటీర పరిశ్రమలు, జలవిద్యుత్తు, అణుశక్తి వినియోగించడం లాంటి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. తొమ్మిదేళ్ల జైల్లో ఉన్నా కృంగిపోకుండా గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ, ది డిస్కవరీ ఆఫ్ ఇండియా లతోపాటు తన జీవిత చరిత్రను రాసిన నెహ్రూను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో బత్తిన కోటేశ్వరరావు, కాకుమాను సురేష్, శ్రీనునాయక్, పద్మ, లక్ష్మి, ఖాసిం, నాజర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైన్ పూడికతీత పనులు పర్యవేక్షణ

**తిరువూరు, మే 27, ప్రభాతవార్త :** తిరువూరు పట్టణంలోని 2,3 వార్డు సచివాలయ పరిధిలో మంగళవారం సూర్య రెస్టారెంట్ రోడ్డులో డ్రైన్ పూడికతీత పనులను మునిసిపల్ కమీషనర్ జి లోవరాజు పర్యవేక్షించారు.



## ఐక్యూ నియో 10 ఆవిష్కారం

**విజయవాడ, మే 27, ప్రభాతవార్త :** హైపెరఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ తన లేటెస్ట్ పవర్ హౌస్ ఐక్యూ నియో 10ను లాంచ్ చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. యువ నిపుణుల నుండి భారీ పనితీరు వినియోగదారుల వరకు యువతకోసం రూపొందించామన్నారు. డ్యూయల్ చిప్ ఆర్కిటెక్చర్, మెరుగైన శీతలీకరణ వ్యవస్థతో భారత్‌లో మొదటిగా స్నాప్‌డ్రాగన్, 8ఎస్‌జెన్ చిప్సెట్తో, 7000 ఎంఏహెచ్ బ్యాటరీ స్లిమ్ డిజైన్‌తో లభిస్తుందన్నారు.

## బాలికలు వ్యక్తిగత వివరాలను ఆన్‌లైన్‌లో షేర్ చేయకూడదు

**కొల్లూరు, మే 27 (ప్రభాతవార్త) :** బాలికలు చాట్ చేస్తున్నప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని కొల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మీ అన్నారు. మంగళవారం పెసర్లంక అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర వికాసం కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో విజయలక్ష్మీ మాట్లాడుతూ బాలికల వ్యక్తిగత వివరాలను ఆన్‌లైన్‌లో షేర్ చేయకూడదన్నారు. పరాయి వ్యక్తులతో ఎక్కవ సంభాషణలు జరపరాదన్నారు. బాలికలు తమ పాస్వర్డ్‌ను ఎప్పుడు బహిర్గతం చేయకూడదన్నారు. పాస్వర్డ్‌లను ఎప్పటికప్పుడు మార్పు చేయాలన్నారు. సమావేశంలో అంగన్‌వాడీ సిబ్బంది, కిశోర బాలికలు పాల్గొన్నారు.



**దోనేపూడి సెక్టార్ పరిధిలో....** దోనేపూడి సెక్టార్ పరిధిలో పోతార్లంక అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ ఫజరన్నీసా ఆధ్వర్యంలో కిశోర వికాసం కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో సూపర్‌వైజర్ మాట్లాడుతూ బాలికల సెల్‌ఫోన్ వాడకం పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫాస్వర్డ్‌లను గోప్యంగా ఉంచుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో చెడు భాషను ఉపయోగించరాదన్నారు. సమావేశంలో కిశోర బాలికలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# కట్టు కథలతో పిన్నెల్లి సోదరుల పై ఆక్రమ కేసులు : మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే

**నరసరావుపేట , మే27 ప్రభాతవార్త:** కట్టు కథలతో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, 4సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన పినెల్లి రామకృష్ణారెడ్డి ఆయనసోదరుడు వెంకట్రామిరెడ్డి పై ఆక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్



గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి విడుదల రజనీలు విమర్శించారు. మంగళవారం స్థానిక జిల్లా వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు సత్తెనపల్లి పార్టీ సమన్వయకర్త గజ్జెల సుధీర్భార్గవ్రెడ్డి తో కలిసి మాట్లాడారు. 24వ తేదిన జరిగిన వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు జంట హత్యాల కేలో స్వయంగా జిల్లా ఎస్పీ కె శ్రీనివాసరావు మీడియాతో చెప్పిన నిజాలను టిడిపి వక్రికరించదన్నారు. మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఈ కేసులోకి వచ్చిన తర్వాత పోలీస్ల స్క్రిప్ట్ మారిందన్నారు. గ్రామంలో ఆధిపత్య పోరు కోసం టిడిపిలో రెండు ముఠాల మధ్య జరుగుతున్న దాడులు, హత్యలు అన్యాయంగా ఎటువంటి సంబంధం లేని పిన్నెల్లి సోదరుల పై నెట్టి కేసులలో ఇరికించే కుట్ర చేస్తున్నారని విమర్శించారు.అదే విధంగా మాజీ మంత్రులు పేర్ని నాని, కాకాని గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వంటి వారిపై ఎన్నో కేసులు పెట్టి దారుణంగా హింసించటం కూటమి ప్రభుత్వ దారుణాలకు పరాకాష్ఠ గా తెలిపారు. ఖచ్చితంగా ఆక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తున్న పోలీస్అధికారులపై చర్యలు ఉంటాయని శ్వాశతంగా టిడిపి అధికారంలో ఉండదని వారు అన్నారు. జంట హత్యాల కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్లో పోలీస్లు ఏ విధంగా కట్టు కథలు రాసారో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , మాజీ మంత్రి విడుదల రజనీ, డాక్టర్ గజ్జెల సుధీర్ భార్గవ్రెడ్డిలు వివరించారు.

# ఒలింపియాడ్లో విజయవాడ విద్యార్థుల ప్రతిభ



**విజయవాడ, మే 27, ప్రభాతవార్త :** విజయవాడకు చెందిన ముగ్గురు విద్యార్థులు 2024-25 సంవత ్సరంలో ఎస్ఓఎఫ్ ఒలింపియాడ్ పరీక్షల్లో అగ్రస్థానంలో నిలిచారు. అట్కిన్సన్ హైస్కూల్ విద్యార్థులు జి గౌతం రెడ్డి, సిహెచ్ కావ్యశ్రీ లు, ఎన్సెయింట్ మాథ్యూస్ పబ్లిక్స్కూల్ విద్యార్థి భువన్ సహర్ జె లు మొదటిరాంక్ సాధించి బంగారు పతకంతోపాటు మెరిట్ సర్టిఫికెట్ లను ఢిల్లీలోని డా అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జెకె మహేశ్వరి చేతులమీదుగా అందుకున్నారు.

# కొరిశపాడు రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలి

**బాపట్ల,మే27,ప్రభాతవార్త:** కొరిశపాడు రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు.యర్రం చినపోలి రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిపై మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీక్షణ సమావేశ మందిరంలో



జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్లకమ్మ రిజర్వాయర్ నుండి 1.33 టీఎంసీలతో బాపట్లలో 20వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కొరిశపాడు రిజర్వాయర్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్దేశించిందని, వాటికి సంబంధించిన పనులపై ఆయన సంబంధిత ఇంజనీర్లను ఆరా తీశారు. రిజర్వాయర్ పనులలో మిగిలిన పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. కొరిశపాడు రిజర్వాయర్ లో మిగిలిన పనులను పూర్తి చేయుటకు కావలసిన నిధుల కొరకు ప్రతిపాదన పంపించడమైనదని, అందులో భూ సేకరణకు 6.65 కోట్లు మంజూరు చేశారని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ మంజూరు చేసిన మొత్తంలో రైతులకు చెల్లించాల్సిన 3.6 ఎకరాలకు సంబంధించి మరియు ఫీడర్ కెనాల్ పనులకు గాను కావాల్సిన 41 ఎకరాల భూమిని కొనుగోలుకు సకాలంలో ఆయన జిల్లా కలెక్టర్ వివరించారు. భూ సేకరణకు సంబంధించిన బకాయి బిల్లుల చెల్లింపుకు సత్వర చర్యలు తీసుకోవాలని గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్ట్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.బాపట్ల జిల్లాకు సంబంధించి పూర్తిగా ఒక గ్రామం పాక్షికంగా 5 గ్రామాలు ముంపుకు గురయ్యాయని అధికారులు జిల్లా కలెక్టర్ వివరించారు. ముంపు గ్రామ ప్రజలందరూ ఆయా గ్రామాలను ఖాళీ చేసి వారికి కేటాయించిన ప్రదేశానికి తరలి వెళ్లారా లేదా అనే విషయంపై ఆయన ఆరా తీశారు. వారిలో కొంతమంది అదే ప్రాంతంలో ఉన్నారని, మరి కొంతమంది కొత్త ప్రాంతానికి తరలి వెళ్లారని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కొత్త ప్రాంతాలకు తరలి వెళ్లిన ప్రజలకు మౌళిక వసతుల కల్పనపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతానికి నష్ట పరిహారంగా ప్రజలకు ఇచ్చిన భూములపై పూర్తి హక్కు కల్పించే విధంగా ప్రతిపాదనలు తయారు చేయాలని కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు ప్రత్యేక ఉప కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొత్త ప్రాంత ప్రజలకు స్మశానవాటికలకు సంబంధించి భూ సేకరణ పనులు చేపట్టాలని తాసిల్దార్లను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు ప్రత్యేక ఉప కలెక్టర్ సిహెచ్ విజయ జ్యోతి కుమారి, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె. శ్రీహరి, ఎం రవి, డిఇ లు ఏఈలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర తైక్వాండో పోటీలలో ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థినికి బంగారు పతకం

**నరసరావుపేట, మే 27 ప్రభాతవార్త :** అంతర్ రాష్ట్ర తైక్వాండో పోటీలలో ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థిని వి.తులసితన్మయ్ బంగారు పతకం సాధించారు. మంగళవారం కళాశాలలో తులసితన్మయ్ని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్కుమార్, నాగసరపు సుబ్బరాయ గుప్తాలు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర తైక్వాండో ప్రథమ ఇన్విటేషన్ ఛాంపియన్షిప్ -2025 టోర్నమెంట్లో ఎస్ఎస్ఎన్ కళాశాల నర్సింగ్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న వి.తులసితన్మయ్ బంగారు



పతకం సాధించారన్నారు. ఈ నెల 25వతేదీన తెనాలిలో యూనిక్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో టోర్నమెంట్ జరిగిందన్నారు. 49 కిలోల విభాగంలో బంగారు పతకాన్ని తులసితన్మయ్ సాధించారని తెలియజేశారు. విద్యార్థిని అభినందన కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు అభినందించారు. అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధీర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాససాయి, పి.డి. యక్కల మధుసూదనరావులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ యోగా చేయటం అలవాటు చేసుకోవాలి

### -ఎంపీపీ భీమవరపు పద్మావతి



**కొల్లిపర,మే 27 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ యోగా చేయటం అలవాటు చేసుకోవాలని..యోగా శారీరక..మానసిక,ఆధ్మాత్మిక అభ్యాసనం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించటానికి ఉపయోగపడుతుందని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపరలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రజలను చైతన్య పరిచేందుకు ప్రజాప్రతినిధులు,అధికారులు యోగా నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనశైలి అధిగమించాలంటే యోగా ఒక్కటే ఏకైక మార్గమన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ సిద్దార్థ,ఎంపీడీవో విజయలక్ష్మి,ఈవోపిఆర్డి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్కార్డు ధరఖాస్తుకు గడువు లేదు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు

### -ఎంపీడీఓ విజయలక్ష్మి

**కొల్లిపర,మే 27 ప్రభాతవార్త:** రేషన్కార్డు ధరఖాస్తుకు గడువు అనేది లేదని ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంటులతో కొత్త రేషన్కార్డులు,పెన్షన్ల పంపిణీపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించి రేషన్కార్డు ఆన్లైన్ నమోదుపై తీసుకోవలసి జాగ్రత్తలపై తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ అర్హులందరికీ తప్పనిసరిగా రేషన్కార్డు ఇవ్వాలన్నారు.రేషన్కార్డు కోసం పెట్టుకున్న ధరఖాస్తును పరిశీలించి ఆన్లైన్ చేయాలన్నారు.పెన్షన్లు కూడా సక్రమంగా పంపిణీ చేయాలన్నారు.సమావేశంలో పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి,ఈవోపిఆర్డి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# అహల్యాభాయ్ హోల్కర్ జీవిత చరిత్రపై అవగాహన

గుంటూరు విద్య,మే 27,ప్రభాతవార్త : పుణ్యశ్లోకం అహల్యాభాయ్ హోల క్ర్ త్రి శతాబ్ది ఉత్స వాల్లో భాగంగా వివేకానంద యోగసెంటర్ పిచ్చుకలగుంటలో కార్యక్రమం జరిగింది.



కార్యక్రమానికి ముఖ్యవక్తగా డాక్టర్ శనక్కాయల అరుణ అహల్యాభాయ్ హోల్కర్ జీవిత చరిత్ర గురించి యోగా శిష్యులకు చెప్పారు.ఆమె దేశభక్తి కలిగిన మహిళగా అనేక దేవాలయాలు నిర్మాణం చేసే మహిళగా సాదికారతకు మహిళా అభివృద్ధికి ఎన్నో గొప్ప పనులు చేసిన మహాశక్తి వంతురాలు అని రాజ్యంలో రాజనీతి సమపరిపాలన చేయగలిగిన ఏకైక రాజమాత అని భర్తను కోల్పోయిన కొడుకుని, కుటుంబంలో ఎలాంటి అడ్డంకులు వచ్చినా ధైర్యం కోల్పోకుండా ప్రజలు శ్రేయస్సు కొరకు తనకున్న తెలివితేటలతో యుద్ధం,దౌత్యపరంగా లౌక్యం చాకచక్యంతో ఎదుటివారిని గెలిచి రాజ్యానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చి,మహిళగా బాల్య వివాహాలు, సతీసహగ మనం లాంటి దురాచారాలు అప్పట్లోనే మహిళ్లో పోగొట్టి వితంతువులకు ఆస్తులు అందేటట్లు పిల్లలను దత్తత తీసుకునేటట్లు అనేక చట్టాలు సవరణచేసిన గొప్పవ వ్యక్తి రాణి రాజమాత అహల్యాభాయ్ హోల్క ర్ అని కొనియాడారు. కార్యక్ర మంలో గుంటూరు జిల్లా బిజేపి అధ్యక్షులు చెరుకూరు తిరుపతి రావు మాట్లాడుతూ అహల్యా భాయ్ హోల్కర్ ప్రపంచం లోనే ప్రసిద్ధి చెందిన 200పైగా దేవాలయ నిర్మాణం ఘాటు నిర్మాణం రోడ్ల నిర్మాణం సత్రాల నిర్మాణం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేసిన గొప్ప వ్యక్తి అహల్యాభాయ్ హోల్కర్ అని ప్రజా పరిపాలనలో ఎటువంటి విశ్రాంతి లేకుండా 30సంవత్స రాలు ఏకధాటిగా పరిపాలన చేసిన ప్రపంచ గొప్ప వ్యక్తిని అనేక పరిశ్రమలు స్థాపించారని కొనియాడారు. కార్యక్రమానికి గుంటూరు పార్లమెంట్ మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగ మల్లేశ్వరీ యాదవ్ బిజేపి సినయర్ నాయకులు భజరంగ్ రామకృష్ణ,నాలుగో మండల జనరల్ సెక్రటరీ చైతన్య కృష్ణ యోగా గురువులు ఆళ్ల రాజేశ్వరరావు, నాగేశ్వరరావు ప్రసాద్,రాజేశ్వరరావు కి ముఖ్య ముఖ్యశిష్యురాలైన జయశ్రీ అనేకమంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

**గుంటూరు విద్య,మే 27,ప్రభాతవార్త :** జూన్ 5వ తేదిన జరిగే మూడవ రాష్ట్ర కౌన్సి ల్ సమావేశాలకు ఉద్యోగుల్ని ఆహ్వానిస్తు గుంటూరు జిలా అధ్యక్షులు చాంద్భాష ప్రభుత్వ కార్యా లయాలను సందర్శించి ఉద్యోగులను అవగాహన పరుస్తూ కౌన్సి ల్ సమావేశాలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి



చేశారు.జూన్ 5వ తేదిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్య నారాయణ గుంటూరు జిల్లాలో ఉద్యోగులను ఆహ్వానించి,రాష్ట్రకౌన్సి ల్ సమా వేశాలు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమం ద్వారా ఉద్యోగులకు ఒక మంచి ప్లాట్ఫామ్ ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ తోపాటు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిఎం రమేష్కుమార్,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.నాగసాయి,ఉపాధ్యక్షులు కేదార్, వ్యవసాయ శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామిరెడ్డి,గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ భాష,మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సుమిత్రాదేవి,అరుణకుమారి,షబానా సుల్తానా, ఆలీషు,లీలాబాయి మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

### -అర్బన్ సిఐ లావూరి వీరానాయక్

**పొన్నూరు, మే 27,ప్రభాతవార్త:** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని అర్బన్ సిఐ లావూరి



వీరానాయక్ అన్నారు. పట్టణంలోని మూడవ వార్డు(ఎరుకుల వాడ)లో జరిగిన పల్లె నిద్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వార్డులో పోలీసులు పరిష్కరించగలిగే సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ కోసమే పల్లె నిద్ర కార ్యక్రమాన్ని నిర్వహిసు ్తన్నట్లు చెప్పారు. ప్రజలు సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫోన్ చేసి ఓటీపిలు చెప్పమన్న, బ్యాంకు ఖాతా నెంబర్లు చెప్పమన్నా చెప్పవద్దన్నారు. మీ ఫోన్పై లాటరీ తగిలిందని, మీకు డబ్బులు ఖాతాలో జమ చేస్తామని చెప్పి వివరాలను అడుగుతారని, అలాంటి వారికి వివరాలు చెప్పవద్దన్నారు. వార్డు పరిధిలో పేకాట, జూదం, కోత ముక్కాట, సింగిల్ నెంబర్, గంజాయి విక్రయాలు తదితర అసాంఘిక కార ్యక్రమాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే పోలీసులకు తెలియజేయా లన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసులు కర్తవ్యంగా పనిచేస్తున్నారన్నారు. అలాంటి పోలీసులకు ప్రజలు సహకరించాల న్నారు. కార్యక్రమంలో అర్బన్ ఎస్సై వాగాల శ్రీహరి, మాజీ కౌన్సి లర్ సుబ్బారావు, పఠాన్ అహమ్మద్ఖాన్, అడితి శ్రీనివాసరావు, జాగర్లమూడి సుధీర్, లక్ష్మీనారాయణచౌదరి తదితరులున్నారు.

# ఎండియు వ్యవస్థపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి

### -కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్

**పొన్నూరు, మే 27,ప్రభాతవార్త:** గత ప్రభుత్వంపై కక్షసాధించే విషయంలో వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఎండియు వ్యవస్థను రద్దు చేయడంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ ్యక్షుడు అందె దిలీప్



కోరారు. పిడిఎస్ వ్యవస్థలో చౌకదుకాణాలకు ప్రజలకు మధ్య అనుసంధానకర్తగా వ్యవహరించిన ఎండియు వాహన వ్యవస్థను రద్దు చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 29వేల పైచిలుకు రేషన్ దుకాణాలు ఉన్నాయని, వాటికి మద్దతుగా సుమారు 9వేలకు పైచిలుకు ఎండియు వాహనాలను, ఒక్కో వాహనానికి ఒక్కో హెల్పర్ను గత ప్రభుత్వం కేటాయించి ఇంటి వద్దకు పిడిఎస్ సరుకులు అందజేసిందన్నారు. దీని వలన రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15వేల మంది గ్రామీణ యువతక ఉపాధి లభించిందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రభుత్వానికి ఆర్థిక భారం అవుతున్నప్పటికీ సుమారు లక్ష మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. ఈ వ్యవస్థను కొనసాగించాలని ప్రభుత్వం ఏర్పడ్డాక సంవత్సరానికి ఎండియు వాహనాలను రద్దు చేయడం ప్రభుత్వ కక్షసాధింపు చర్యగానే చూడాల్సి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు, ముఖ్యంగా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించకపోగా గతంలో విలేజ్, వార్డు వాలంటీర్లను తొలగించారని, ఇప్పుడు ఎండియు వాహన దారులను తొలగించిందన్నారు. 2014-2019 మధ్య కూడా ఇదే కూటమి ఆదర్శ రైతు వ్యవస్థను రద్దు చేసిందని, ఇలా ఒక్కొక్కటిగా వ్యవస్థలను రద్దు చేసుకొంటూ పోతే ఈ రాష్ట్రంలో కేవలం కూటమి నాయకులే మిగులుతారని ఎద్దేవా చేశారు.

# యోగాసనాలు వేయడం ద్వారా మానసిక ప్రశాంతత

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్బాబు

**పొన్నూరు, మే 27,ప్రభాతవార్త:** యోగాసనాలు వేయడం ద్వారా మానసిక ప్రశాంతత



లభిస్తుందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్బాబు అన్నారు. యోగాంధ్రలో భాగంగా మంగళవారం స్థానిక లయన్స్ పాలీ సర్వీస్ సెంటర్లో యోగా దినోత్స వ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్బాబు మాట్లాడుతూ పూర్వ కాలం నుంచి మన పూర్వీకులు ప్రతి రోజు కొద్ది సేపు యోగాసనాలు వేసేవారన్నారు. అయితే ప్రస్తుతం ఈ ఆధునిక సమాజంలో మనిషి తీరికలేకుండా గడపడం వల్ల ఆరోగ్యాన్ని కోల్పోతున్నాడన్నారు. మనిషి ఒత్తిడి నుంచి బయట పడాలంటే తప్పని సరిగా కొంత సమయాన్ని యోగాకు కేటాయించాలన్నారు. ప్రతి రోజు ఉదయం 7.30గంటలకు ఒక గంటపాటు మొదటి ఐదు రోజులు శిక్షణా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఇందులో యోగా గురువులు పాల్గొని యోగాసనాలు ఏ విధంగా వేయాలో..? ఎలాంటి ఆహారాన్ని భుజించాలో తదితర విషయాలను వివరిస్తారన ్నారు.యోగా గురువులు చెప్పినట్లుగా ప్రతి ఒక్కరూ చేసినట్లయితే మానసిక ప్రశాంతతను పొందవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ షేక్ యాసిన్బాబా, ఆకుల సాంబశివరావు, ఎం.సుబ్రహ్మణ్యం, నాగ మంజరి, పాపారావు, కె.వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, లక్ష్మీనారాయణ చౌదరి, అహమ్మద్ఖాన్, వీరబాబు, బాజీసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం

**పెదనందిపాడు మే 27 (ప్రభాతవార్త):** తెలుగు నాట సంస్కరణలకు ఆద్యులు, తొలి వితంతు వివాహాన్ని జరిపించిన ధీరుడు, తొలి తెలుగు నాటక ప్రదర్శన చేసిన గొప్ప వ్యక్తి, తెలుగు సాహిత్యాన్ని వాడుక భాషలోనికి తెచ్చిన మహనీయుడు, తెలుగులో తొలి నవల రచయిత, తెలుగు జాతి నవయుగ వైతాళికుడు, సంఘ సంస్కర్త కందుకూరి వీరేశ లింగం పంతులు గారి జీవితం ప్రజలందరికీ ఆదర్శనీయమని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సి లర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. నవీన సమాజానికి బాటలు వేసిన గొప్ప సంఘ సంస్కర్త, రచయిత కందుకూరి వీరేశలింగం పంతులు 106 వ



వర్థంతి సందర్భంగా మంగళవారం పెదనందిపాడు శాఖా గ్రంధాలయం లో కందుకూరి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ నిర్వహకురాలు పి సుభాషిని అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో పాల్గొన్న గేరా మోహనరావు మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని మూఢనమ్మకాలపై పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి కందుకూరి వీరేశలింగం పంతులు అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్, సభ్యులు వెలినేని శివయ్య,పోపూరి రామారావు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# మెగా కంటివైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కమిషనర్ పి శ్రీహరిబాబు

**చిలకలూరిపేట,మే27,ప్రభాతవార్త:** మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుట్టినరోజు సందర్భంగా ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదిన పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పెదకాకాని శంకర కంటి వైద్యశాల సహకారంతో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ పతి శ్రీహరిబాబు మంగళవారం తెలిపారు. గత 25 సంవత్సరాలనుంచి క్రమం తప్పకుండా మే 29వ తేదినఈమెగా కంటి వైద్య శిబిరాలను ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికే వేలాదిమందికి ఈ వైద్య శిబిరాల ద్వారా కంటి చూపును ప్రసాదించడం జరిగిందన్నారు.



అదేవిధంగా ఈ సంవత్సరం కూడా 29వ తేదిన నిర్వహించే మెగా వైద్యశిబిరంలో చిలకలూరిపేట నియోజకవర్గంలోని మూడు మండలాలు, పట్టణానికి చెందిన ప్రజలు, ప్రక్క నియోజకవర్గాలకు చెందిన ప్రజలు కూడా ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేసిన అనంతరం శస్త్ర చికిత్సకు అవసరమైన వారిని శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక వాహనాలలో తీసుకుని వెళ్లి, శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి చిలకలూరిపేట తీసుకువస్తారని శిబిర కన్వీనర్ కంచర్ల శ్రీనివాసరావు తెలిపారు.

# పెట్రోల్ పోసి నిప్పంటించిన కేసులో ముద్దాయికి జీవితఖైదు : జరిమానా

**నరసరావుపేట క్రైం, మే 27 ప్రభాతవార్త :** తమ్ముని కుమారునిపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసిన కేసులో ముద్దాయికి జీవితఖైదు, రూ.10 వేలు జరిమానాను న్యాయమూర్తి ఎన్.సత్యశ్రీ విధించారు. ఏపిపి దేశిరెడ్డి మల్లారెడ్డి ప్రాసిక్యూషన్ నిర్వహించి వివరాలు తెలియజేశారు. 2019 అక్టోబర్ 17వ తేదిన ఆస్థి విషయంలో ఈపూరు మండలం కూచినపల్లి గ్రామంలో ముద్దాయి నాసిన పెదకొండయ్యకు, తమ్ముడు కుమారుడు అయిన నాసిన రాకేష్లకు మధ్య ఆస్థికి సంబంధించి వివాదం జరిగింది. ఈ క్రమంలో అర్థరాత్రి మృతుడు రాకేష్పై పెట్రోల్ పోసి పెదకొండయ్య నిప్పంటించారు. మంటల్లో చిక్కుకున్న రాకేష్ నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ కనుమూశారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేశారు. వినుకొండ రూరల్ సి.ఐ. ఎం.వి.సుబ్బారావు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం డిఎస్పీ కె.నాగేశ్వరరావు పర్యవేక్షణలో సి.ఐ. ప్రభాకర్, ఎస్.ఐ.ఉమామహేశ్వరరావు సాక్ష్యాలను కోర్టుకు అందజేశారు. న్యాయమూర్తి సత్యశ్రీ సాక్ష్యాలను పరిశీలించి శిక్షను ఖరారు చేశారు. పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు, డిఎస్పీ కె.నాగేశ్వరరావులు అభినందించారు.

# జెఎన్టియు కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన

**నరసరావుపేట టౌన్, మే 27 ప్రభాతవార్త :** జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకులు మంగళవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా తమ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఎటువంటి ఇంటర్వ్యూలు లేకుండా తమను రెన్యూవల్ చేయాలన్నారు. బ్రేక్ పిరియడ్ను 15 రోజుల నుండి 5 రోజులకు తగ్గించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్ట్ అధ్యాపకులను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం జరిగే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని కాంట్రాక్ట్ అధ్యాపకులు తెలియజేశారు. తమ సమస్యలను కళాశాల ప్రిన్సిపాల్కు తెలియజేశారు.

# జిడిసిసి బ్యాంక్ ఆవరణలో శిక్షణ తరగతులు


**నరసరావుపేట, మే 27 ప్రభాతవార్త :** జిడిసిసి బ్యాంక్ ఆవరణలో మంగళవారం అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉద్యోగులకు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల కమిటీ సభ్యులకు, కార్య నిర్వాహక కార్యదర్శులకు సామర్థ్య నిర్మాణం - సుపరిపాలనపై జిల్లా సహకార అధికారి వెంకటరమణ పలు సూచనలు చేశారు. సహకార సంఘాల అభివృద్ధిలో సిఈవోలు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని తెలియజేశారు. శిక్షణా కేంద్రం వైస్ ప్రిన్సిపాల్ ఎన్.వేదాంతరెడ్డి మాట్లాడుతూ వార్షిక సాధారణ సభ, బడ్జెట్ ఆమోదం, ఆడిట్ నివేదికలకు సంబంధించి వివరాలను తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కమిటీ నిర్ణయాలు తీసుకోవాలన్నారు. సంఘం ఆస్తులు, లావాదేవీల పర్యవేక్షణ కమిటీ సభ్యులతో పాటు సిఈవో బాధ్యత తీసుకోవాలని వేదాంతరెడ్డి సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సహకార సంఘాల పర్సన్ ఇన్ఛార్జిలు, ఆయా సంఘాల సిఈవోలు పాల్గొన్నారు.

# మల్లమ్మసెంటర్లో ట్రాఫిక్ సిగ్నల్స్ను బాగు చేయించాలి

**నరసరావుపేట టౌన్, మే 27 ప్రభాతవార్త :** పట్టణంలోని మల్లమ్మసెంటర్లో ట్రాఫిక్ సిగ్నల్స్ను బాగు చేయించాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పంగులూరి విజయ్కుమార్ మంగళవారం అధికారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా ముఖ ద్వారమైన నరసరావుపేట పట్టణంలో మల్లమ్మసెంటర్ నిత్యం రద్దీగా ఉంటుందన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ గత కొద్ది నెలలుగా పని చేయడం లేదన్నారు. దీని వలన రాకపోకలు సాగించే వాహనదారులకు ఎటు వెళ్ళాలో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందన్నారు. దీని వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సిగ్నల్స్ సరిగా లేకపోవడంతో ట్రాఫిక్ ను నియంత్రించే పోలీస్ సిబ్బంది సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సిగ్నల్స్కు మరమ్మత్తులు చేయించి ఇబ్బందులు లేకుండా చూడాలని పంగులూరి విజయ్కుమార్ కోరారు.

# ఆసుపత్రిలో అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలి : డాక్టర్ పద్మావతి

**రాజుపాలెం, మే 27 ప్రభాతవార్త :** ఆసుపత్రిలో అందుబాటులో ఉండి వైద్య సిబ్బంది మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పద్మావతి అన్నారు. రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య ఆమె వైద్య సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. అలాగే రోగులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు.



వైద్యాధికారి డాక్టర్ రవితేజ నాయక్ను ఇక్కడ అందే వైద్యసేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్, ఎన్సిడిసిడి సర్వే, ఆయుష్మాన్భారత్ హెల్త్ కార్డ్స్, ఈకెవైసి సర్వేపై ప్రత్యేక దృష్టి పెట్టి నూరు శాతం లక్ష్యాలు సాధించాలన్నారు. గర్భిణీల నమోదు వంటి వివరాలు పరిశీలించారు. వేసవిలో వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున తగిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ప్రత్తి జీవన్రావు, స్టాఫ్ నర్సు చందన, ఫార్మసిస్ట్ శివ, ల్యాబ్ టెక్నీషియన్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ సైన్స్ విభాగంలో రామకృష్ణకు పిహెచ్డి డిగ్రీ ప్రధానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 27,ప్రభాతవార్త : ఏఎన్యులోని డిపార్ ్టమెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్లో పరిశోధన చేసినందుకు పాలడుగు రామకృష్ణకు పిహెచ్డి డిగ్రీని ప్రధానం చేసినటు ్ల రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ ఇన్చార్జీ కోఆర్డినేటర్ డాక్టట్ పి.సుధాకర్ తెలిపారు.ఇన్చార్జీ విసి ఆచార్య కె.గంగాధరరావు పరిశోధన పర్యవేక్షణలో టెక్స్ట్ క్లస్టరింగ్ అండ్ డాక్యుమెంట్ క్లాసిఫికేషన్ టెక్నిక్స్ యూజింగ్ డీప్ కాంటెక్స్ వల్ అండ్ ఎక్స్ టెన్డెడ్ గ్లోవ్ మెథడ్ అనే అంశంపై రామకృష్ణ పరిశోధన గ్రంధం సమరి ్పంచారు.ఈ సందర్భంగా విభాగం అధ్యాపకులు పరిశోధకులు రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

28-5Pg8exHMNWJQEffffffff.qxd:28-5Pg8exHMNWJQE.qxd 01/01/01 9:56 AM Page 1



# గంజాయి తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠా అరెస్టు

## -13కిలోల గంజాయి స్వాధీనం

**.తొట్టంబేడు, మే 27 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మరియు అదనపు ఎస్పీ రవిమనోహరాచారి ఆదేశాల మేరకు పట్టణ డిఎస్పీ



గంజాయి నిందితులను చూపుతున్న డిఎస్పీ, సిఐలు

నరసింహమూర్తి పర్యవేక్షణలో ఈనెల 26న శ్రీకాళహస్తి టుటౌన్ సిఐ డి.నాగార్జునరెడ్డికి అందిన రహస్య సమాచారం మేరకు ఒరిస్సా రాష్ట్రం నుంచి తమిళనాడు రాష్ట్రం, అంబత్తూరు ప్రాంతానికి గంజాయి తరలిస్తున్న ముఠా సభ్యులు శ్రీకాళహస్తి శివార్లలో ఉన్న ఎంజిఎం ఆస్పత్రి సర్కిల్ వద్ద చెన్నై బస్సు కోసం ఎదురు చూస్తుండగా వారిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ తెలిపారు. దీంతో మంగవారం పోలీస్‌సేష్టన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిఎస్పీ నరసింహమూర్తి వివరాలను వెల్లడించారు. గంజాయి అక్రమరవాణా సమాచారం అందుకున్న సిఐ నాగార్జునరెడ్డి వారి సిబ్బందితో వెంటనే అక్కడకు వెళ్ళి తమిళనాడుకు వెళ్ళేందుకు సిద్దంగా ఉన్న ముగ్గురు యువకులను అరెస్టుచేసి వీరి నుంచి 13 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అరెస్టు చేయబడిన వారిలో సోలాపూర్, అంబత్తూరు చెన్నైకు చెందిన ఎం.మురళీ(22), చెన్నైలోని వెంకటాచలం వీధి అంబత్తూరు చెన్నైకు చెందిన జె.శ్యాంరాజ్(21), గంగై అమ్మన్ కోవిల్ వీధి సోలాపురం, అంబత్తూరు, చెన్నైకుచెందిన ఎం.సంజయ్‌కుమార్(22)లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని సంబందిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ వివరించారు. మరో ఇద్దరు నిందితులు పరారయ్యారని వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈకేసులో ప్రత్యేక శ్రద్ధ కనపర్చిన సిఐ డి.నాగార్జునరెడ్డి, ఎస్ఐ పార్ధసారధి, సిబ్బంది బాలకృష్ణ, శ్రీనివాసులు, సుబ్రమణ్యం, నందకుమార్, ప్రవీణ్, సుధాకర్, రేగాన్‌లను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అభినందించారు.

# నేటి నుంచి సీమాంధ్ర మీదుగా తూర్పునకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మే 27,ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ సీమాంధ్ర మీదుగా తూర్పుకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి నారంగి(గౌహతి) వెళ్లే నెంబర్ 06559ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27నుంచి జూన్ 24వరకు ప్రతి మంగళవారం రాత్రి 11.40గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి, శుక్రవారం తెల్లవారుజామున 5గంటలకు నారంగీ(గౌహతి) చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నారంగి నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06560ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 31నుంచి జూన్ 28 శనివారం తెల్లవారుజామున 5.30గంటలకు నారంగి(గౌహతి) నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 9.45గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ రైల్లు మార్గ మధ్యలో రాష్ట్రంలో రేణిగుంట, గూడూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పలసలతో పాటు కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

హుబ్లీ-కతిహార్ ప్రత్యేక రైల్లు :– హుబ్లీ నుంచి కతిహార్ వెళ్లే నెంబర్ 07325ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28నుంచిజూన్ 18వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 3.15గంటలకు హుబ్లీ నుంచి బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు కతిహార్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కతిహార్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07326ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 31నుంచి జూన్ 21వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 2.30గంటలకు కతిహార్ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 10.50గంటలకు హుబ్లీ చేరుకుంటుంది.

# రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో ఒకేసారి 10773 మందికి ఆన్‌లైన్ సర్టిఫికెట్లు

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ట్రిపుల్‌ఐటీల్లో చదువుతున్న విద్యార్థులు ఒకేసారి 10773 ఆన్‌లైన్ సర్టిఫికేషన్లు సాధించి రికార్డు నెలకొల్పారు. జనవరి – ఏప్రిల్ రెండో సెమిస్టర్‌లో భాగంగా ఎన్‌పీటీఎల్ ఆన్‌లైన్ కోర్సులకు విద్యార్థులు హాజరై, ఈ సర్టిఫికేషన్లు సాధించారు. ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులను ఆర్జీయూకేటీ ప్రోత్సహిస్తోంది. ఇంజినీరింగ్ మూడో ఏడాదిలో 2 ఎలెక్టివ్ కోర్సులు, నాలుగో ఏడాదిలో ఒక ఎలెక్టివ్ కోర్సును విద్యార్థులు పూర్తి చేశారు. నాలుగు ట్రిపుల్ ఐటీల నుంచి పలు కోర్సులకు మొత్తం 11755 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 10773 మంది సర్టిఫికేషన్లు సాధించారు. సర్టిఫైడ్ విద్యార్థుల్లో 80 శాతం మంది ఎలైట్, ఉన్నత స్థాయి సర్టిఫికెట్లు పొందారు. ఈ సర్టిఫికేషన్ కోర్సులను పూర్తి చేయడం వల్ల విద్యార్థులకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ఆర్జీయూకేటీ కులపతి మధుమూర్తి రిజిస్ట్రార్ సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు.

# 'చిరుత'ను బంధించకుంటే ప్రమాదమే!

## - కాలినడక మార్గాలు, ఘాట్‌లో సంచారంపై భక్తుల్లో భయం

**తిరుమల,మే 27ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో శేషాచలంఅటవీప్రాంతం వీడి చిరుతలు దారితప్పి కాలినడకమార్గాల్లో, ఘాట్‌రోడ్లపై సంచారంతో ప్రమాదకరంగా మారాయి. చిరుతలు ఎప్పుడైనా దారితప్పి జనావాసాల్లోకి వచ్చి ఒకసారి మనిషి రక్తం రుచిచూస్తే మళ్ళీ దాడిచేయడానికి సిద్దంగా ఉండి మనిషి రక్తంకోసం వేటాడుతుందనేది అనుభవం ఉన్న అటవీశాఖ అధికారుల సమాచారం. ఇప్పుడు ఘాట్‌రోడ్లలో సంచారంతో మళ్లీ ఎటువైపు నుండి ఎప్పుడు ఎలా దాడిచేస్తుందనే భయం భక్తులను వెంటాడుతోంది. సోమవారం రాత్రి 8గంటల ప్రాంతంలో దిగువఘాట్‌లో వినాయకుడిగుడి వద్ద ఏకంగా రైలింగ్‌గోడపై చిరుతకూర్చుని ఉండటం, వాహనాల వెలుగులకు, శబ్దాలకు చిరుత భయపడి గోడపై పరుగులుపెడుతుండం జరిగింది. ఘాట్‌లో ఒకటి చిరుతగా.లేక రెండు చిరుతలు సంచారం ఉంటాయనేది భక్తులను భయపెడుతోంది. గతంలోనే చిరుతలు కాలినడక మార్గాల్లో చిన్నారిని బలిగొనడం, మరో చిన్నారిబాబుపై దాడిచేయడం వంటి విషాధఘటనలు జరిగాయి. చిరుతలు కాలినడక మార్గాల్లోకి రాకుండా,ఘాట్‌లో సంచారంపై 7వ మైలునుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు హైఅలెర్ట్‌జోన్‌గా ప్రకటించారు. 500 సిసి కెమెరాలతో బాటు డ్రోన్ కెమెరాలను వినియోగించి వాటి కదలికలను గమనిస్తున్నారు. ఇప్పుడు కొద్దిరోజులుగా ఒంటరి చిరుత కాలినడకమార్గాలలో, ఘాట్‌లో సంచరిస్తు డటంతో చిరుతను బందించడం తప్ప మరో మార్గం లేదనేది భక్తులు ఆందోళన చెందుతున్నారు. భక్తులు గుంపుగా వెళ్లేలా ,వీలైతే సాయంత్రం 6గంటల తరువాత ఘాట్‌లో ద్విచక్రవాహనదారులను నిలువరించాలని టిటిడి అధికారులు భావిస్తున్నారు. చిరుతపులులు, వన్యమృగాలు సంచారం తగ్గే పరిస్థితులు చక్కబడే వరకు ఈ నిర్ణయాలు తీసుకోవాలనే చర్చ మొదలైంది.

# పనితీరు మెరుగుపరిచే దిశగా బదలీలు: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన సాధారణ బదిలీ ప్రక్రియను అవినీతికి అడ్డుకట్ట వేయడంతో పాటు అత్యున్నత వైద్యుల పనితీరు మెరుగుపరిచే దిశగా వినియోగించడానికి వైద్యారోగ్య శాఖ నిర్ణయించింది. ఈ దిశగా బదిలీలకు సంబంధించి కొన్ని ప్రత్యేక సడలింపులకు ముఖ్యమంత్రి ఆమోదాన్ని పొందిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాకు తెలిపారు.వైద్యారోగ్య శాఖలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు విధులు నిర్వహించడం, ఇందుకు సంబంధించిన కొన్ని క్లిష్టమైన అంశాలు, మంత్రిత్వ శాఖకు సంబంధించిన ప్రత్యేక అవసరాల నేపథ్యంలో ఈనెల 15న బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ జారీ చేసిన విధివిధానాల్లో శాఖ అవసరాల మేరకు 10 సడలింపులకు సంబంధించి తాము నేరుగా చేసిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదించారున్నారుప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు అన్ని విభాగాధిపతులతో బదిలీలకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించిన అనంతరం ఈ సడలింపుల ప్రతిపాదన చేసినట్లు వివరించారు. రెండేళ్ల క్రితం సాధారణ బదిలీలకు సంబంధించి గత ప్రభుత్వం విడుదల చేసిన విధివిధానాల్ని సమగ్రంగా సమీక్షించి ఆశించిన ఫలితాలను సాధించే దిశగా ప్రస్తుత బదిలీల విషయంలో వినూత్న చర్యల్ని మంత్రిత్వ శాఖ చేపట్టనున్నట్లు వివరించారు. క్షేత్ర స్థాయిలో రీజనల్ డైరెక్టర్లు, డిఎంహెచ్‌వోలు, డిసిహెచ్‌ఎస్ కార్యాలయాలతో పాటు ప్రిన్సిపాళ్లు, ఆసుపత్రుల సూపరింటెండెంట్ల కార్యాలయాల్లో పలు సంవత్సరాలుగా పనిచేస్తున్న కింది స్థాయి పాలనా సిబ్బందిపై పలు అవినీతి, అక్రమాల ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో దీన్ని అరికట్టడానికి వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ ప్రధానమైన నిర్ణయాన్ని తీసుకున్నట్లు వివరించారు.. ఆర్థిక శాఖ విధానాల ప్రకారం ఒకే చోట ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసిన వారిని తప్పనిసరిగా బదిలీ చేయాలన్న నిబంధనను సడలిస్తూ ఒకే చోట మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన పాలనా సిబ్బందిని బదిలీ చేయాలని మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఈ రకమైన చర్య చేపట్టడం ఇదే మొదటిసారి అని ఉన్నతాధికారులు తెలిపారు. జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు వంటి పాలనా సహాయక సిబ్బంది స్థాన బలిమితో పలు సంవత్సరాలుగా పలు అక్రమాలకు పాల్పడుతున్నారంటూ వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ఈ నిర్ణయాన్ని తీసుకుంది. నియమాల మేరకు వారు పనిచేయడంలేదని, వారి అలసత్వంతో పలు పాలనాపరమైన సమస్యలెదురవుతున్నాయని, ప్రతి పనికీ ధరను నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారని, ప్రధానమైన కోర్టు వ్యవహారాల్లో కూడ నిర్లక్ష్యంతో వ్యవహరించి ఇబ్బందికర పరిస్థితుల్ని కల్పిస్తున్నారని, సీనియర్ల ఆదేశాల్ని సైతం పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారుల్ని పలు విషయాల్లో తప్పుదోవ పట్టిస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన వారిని బదిలీ చేస్తూ అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా స్పష్టమైన సందేశాన్ని ఇవ్వడానికి మంత్రిత్వ శాఖ ప్రస్తుత బదిలీ ప్రక్రియను వినియోగించనుంది. ఇటువంటి అక్రమాలతో పాలనా సామర్థ్యం కుంటుపడడంతో పాటు మంత్రిత్వ శాఖ ప్రతిష్ట మసకబారే అవకాశమున్నందున ఈ చర్యను చేపట్టారు. వివిధ ఉద్యోగ సంఘాల్లో బాధ్యతలు నిర్వహిస్తూ ఒకే చోట మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న సిబ్బందిని అదే స్టేషన్లోనే వేరొక కార్యాలయానికి బదిలీ చేస్తారు. పనితీరు ఆధారంగా ఉన్నత స్థాయి వైద్యుల బదిలీలుంటాయన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్ల, అనుబంధ బోధానాసుపత్రుల సూపరింటెండెంట్లు, ప్రభుత్వ స్పెషాలిటీ ఆసుపత్రుల సూపరింటెండెంట్లతో కలిపి 37 మంది సీనియర్ డాక్టర్లు, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(ఎడిఎంఇ) స్థాయిలో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తున్నారు.

# ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో ఎన్‌సిసి క్యాంపు

**గుంటూరు కల్చరల్, మే 27,ప్రభాతవార్త :** భారతదేశ రక్షణ వ్యవస్థలో విద్యార్థులు భాగస్వాములు అయ్యేందుకు సిద్ధంగా ఉండాలని ఎన్‌సిసి ద్వారా తీసుకునే శిక్షణ తరగతులు సైనిక శిక్షణలో ప్రాథమిక దశను పూర్తి చేసుకోవడంతోపాటు నాయకత్వ లక్షణాలను పొందుపరచుకోవచ్చని క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల న్ల్ ఎస్.వి.ఎస్.సుదర్శన్ పేర్కొన్నారు.ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో 10వ ఆంధ్రా గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్–1 శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లెఫ్టినెంట్ కల్నల్ ఎస్.వి.ఎస్.సుదర్శన్ ప్రారంభించారు.ఈ శిక్షణా తరగతుల్లో గుంటూరు,పల్నాడు,ప్రకాశం,నెల్లూరు జిల్లాల్లోని వివిధ పాఠశాలలు,కళాశాలల నుండి 710మంది ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.జూన్ 4వ తేది వరకు శిక్షణా తరగతులు జరుగుతాయని,ఇందులో పాల్గొన్న విద్యార్థులకు ఎన్‌సిసి అధికారులు నిపుణులచే యోగ,వెపన్ ట్రైనింగ్,ఫైరింగ్,ట్రెక్కింగ్,ఫిజికల్ ట్రైనింగ్,లీడర్‌షిప్ క్యాలిటీస్,సోషల్ సర్వీస్ యాక్టివిటీస్,సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్,పర్సనాలిటి డెవలప్‌మెంట్,ఎన్‌డిఆర్‌ఎఫ్ ట్రైనింగ్ తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణను అందించనున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుత భారతదేశ పరిస్థితుల్లో ఎన్‌సిసి క్యాడెట్స్ థర్డ్ లైన్ ఆఫ్ డిఫెన్స్‌లో ఉన్నారు కాబట్టి తమ యొక్క పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సంసిద్ధంగా ఉండాలని క్యాంపు కమాండెంట్ హితబోధ చేశారు.దేశభక్తి,సామాజిక సేవలో ఎన్‌సిసి విద్యార్థుల పాత్ర అభినందనీయమని,అధికసంఖ్యలో ఎన్‌సిసి విద్యార్థులో కూడి ఈ కార్యక్రమం తమ కళాశాల్లో నిర్వహించడం గర్వకారణమని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్,డాక్టర్ జగదీష్ పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఎన్‌సిసి బాలిక క్యాడెట్లు మనోధైర్యంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ,ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులకు కళాశాల ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర,కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ మేజర్ అవినాశ్ పట్వాల్,క్యాంపు సీనియర్ జేసిఓ ఇమాం సాహెబ్ షేక్,క్యాంపు ట్రైనింగ్ జేసిఓ ఆర్.ఎస్.రాజు,క్యాంపు సూపరింటెండెంట్ కొల్లా రాజశేఖర్‌బాబు,కళాశాల ఎన్‌సిసి అధికారులు డాక్టర్ తారాచంద్,డాక్టర్ ఉషాక్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ స్థాయిలో యోగా దినోత్సవం

## ఏర్పాట్లు సమీక్షించిన స్పెషల్ సిఎస్ కృష్ణబాబు

**విశాఖపట్టణం, మే 27, ప్రభాతవార్త** విశాఖపట్టణం వేదికగా జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా చేయాలని, చిన్నపాటి సమన్వయ లోపం కూడా తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) ఎం.టి. కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లు, క్షేత్రస్థాయి పరిస్థితుల పరిశీలన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన ఆయన మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి మీటింగు హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకొని కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని సూచించారు. ఇటీవల జరిగిన నీతీ ఆయోగ్ సమావేశంలో కూడా ముఖ్యమంత్రి యోగా దినోత్సవం గురించి, నిర్వహణ, ప్రపంచ రికార్డు సాధించేందుకు అనుసరించే విధానాల గురించి వివరించారని కృష్ణబాబు గుర్తు చేశారు. దీన్నిబట్టి యోగా దినోత్సవ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, దానికి తగ్గట్టుగా సన్నద్ధం కావాలని హితవు పలికారు. ప్రతి కంపార్ట్మెంట్ వద్ద అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, మొబైల్ టాయిలెట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. వాలంటీర్ల సాయంతో కంపార్ట్మెంట్ లోపలికి వచ్చే వారిని సాంకేతిక పరికరాలను ఉపయోగించి లెక్కించాలని, దానికి ముందుగా ప్రతి ఒక్కరికీ క్యూఆర్ కోడ్లను అందజేయాలని సూచించారు. కంపార్ట్మెంట్ వద్ద స్రెచర్, మెడికల్ కిట్లను ఉంచాలని, ప్రతి రెండు, మూడు కంపార్ట్మెంట్లకు ఒకటి చొప్పున వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలని సూచించారు. బారికేడింగ్, లైటింగ్ ఇతర ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. దీనికి ముందు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ వీర పాండియన్, ఆయుష్ డైరెక్టర్ దినేశ్ కుమార్ లతో కలిసి ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు కార్యక్రమం జరిగే వివిధ ప్రాంతాలను పరిశీలించారు.జూన్ 19న ఫుల్ డ్రెస్ రిహార్సల్ కార్యక్రమం...జూన్ 19వ తేదీన ఫుల్ డ్రెస్ రిహార్సల్ కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు కృష్ణబాబు సూచించారు. పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన అన్ని వర్గాల భాగస్వాములతో ఆ రోజు కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. ప్రధాన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాల్లో ప్రతి రోజూ ఒక గంట యోగా ప్రాక్టీస్ చేయించాలని,

ఈ ప్రక్రియను పక్కాగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వైద్య విద్యార్థులను, నర్సింగ్ కళాశాల విద్యార్థులను, ఆయా శాఖలు, సంస్థల నుంచి ఉద్యోగులు, కార్మికులతో పాటు కుటుంబ సభ్యులను కూడా 21న జరిగే ప్రధాన కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారుల మధ్య వాగ్వాదం

**జగ్గయ్యపేట, మే 27, ప్రభాతవార్త :** మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలుశాఖల అధికారులతో ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు వాగ్వాదపడ్డారు. ఇందుకు ప్రతిగా డిఇ కరీముల్లా కూడా తమ ఇంజనీరింగ్‌శాఖ పనితీరులను ఎలా విమర్శిస్తున్నారంటూ ప్రతిదాడికి దిగారు. తుదకు చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వాగ్వాదాలను సరిదిద్దారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగింది. సభలో 78 అంశాలతో ప్రవేశపెట్టిన ఎజెండాపై



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో డిఇతోగొడవపడుతున్న వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్ వట్టెం మనోహర్, వివరిస్తున్న వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

దాదాపు గంటన్నరపాటు చర్చలు జరిగాయి. పలు అంశాలపై వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్ వట్టెం మనోహర్, జనసేన నేత, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, టిడిపి కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, గింజుపల్లి వెంకట్రామయ్య, జనసేన కౌన్సిలర్ కొలగాని రాము, పందుల రోశయ్య, కో–ఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాబు ప్రసంగించారు. ప్రతిపక్ష కౌన్సిలర్ మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోని పాలకపక్షం ఏకపక్ష నిర్ణయాలు, సింగిల్ టెండర్ విధానాలతో కౌన్సిలర్లకు తెలియజేయకుండా నామినేషన్ పద్ధతిన టిడిపికాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని, వార్డుల్లో జరిగే పనులపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన లేకపోవటం వలన అవినీతి జరిగేందుకు అవకాశాలు కల్పించినట్లు అవుతుందని ఆరోపించారు. రెండు బోరు పంపుల రిపేర్లకు రూ.99 వేలకు టెండర్ పిలిచారని, కాంట్రాక్టర్ రూ.88 వేలకు చేస్తామనిటెండర్ వేశారని దీన్నిబట్టి మరమ్మతుల పేరుతో ఎంత మొత్తంలో అవినీతి జరుగుతుందో గమనించవచ్చునన్నారు. అలాగే రెండు నెలల క్రితం బడ్జెట్ సమావేశంలో రూ.9 కోట్ల ప్రతిపాదనలు కౌన్సిల్‌లో ఆమోదించటం జరిగిందని ఇంత వరకు టెండర్లు ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు.

# మోటారుబైక్ ఢీకొని తిరుపతమ్మ మృతి

**కావలి (నెల్లూరు), మే 27, ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కోసూరు తిరుపతమ్మ(55) మోటారుసైకిల్ ఢీకొని మృతిచెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు రామచంద్రాపురం గ్రామానికి చెందిన కోసూరు తిరుపతమ్మ ఈ నెల 24వ తేదీ ఉదయం తన ఇంటివద్ద నుండి అంగడికి నడుచుకుంటూ వెళుతుండగా ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన కొమ్మన శివకుమార్ తన మోటారుసైకిల్‌పై అతివేగంగా అజాగ్రత్తగా హారన్ కొట్టకుండా వచ్చి నడిచి వెళుతున్న తిరుపతమ్మను ఢీకొనగా ఈ ప్రమాదంలో తిరుపతమ్మకు బలమైన గాయాలు తగలడం జరిగిందని తెలియచేశారు. తిరుపతమ్మను చికిత్స నిమిత్తం కావలిలోని డాక్టర్ ఆనంద్ హాస్పిటల్‌కు అక్కడినుండి నుండి మెరుగైన చికిత్సకోసం నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌కు తిరిగి అక్కడినుంచి చెన్నైలోని బ్రెయిన్ అండ్ స్పైన్ హాస్పిటల్‌కు అక్కడి నుండి ఈ నెల 26వ తేది నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు తెలియచేశారు. తిరుపతమ్మ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు తెలియచేశారు. తిరుపతమ్మ పెద్ద కుమారుడైన వెంకట్రావు ఫిర్యాదు మేరకు కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# స్థూల జాతీయోత్పత్తి లో నాలుగో స్థానంలో ఉన్నా ఇతర రంగాలలో అట్టడుగున భారత్

## మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు

**గుంటూరుతూర్పు, మే 27, ప్రభాతవార్త :** నీతి అయోగ్ సీఈవో బి.వి. ఆర్. సుబ్రహ్మణ్యం ఇటీవల భారతదేశ స్థూల జాతీయోత్పత్తి 4.18 ట్రిలియన్ డాలర్ల తో ప్రపంచంలో 4వ స్థానానికి చేరిందని, త్వరలో జర్మనీ ని అధిగమించి 3వ స్థానానికి భారత స్థూల జాతీయోత్పత్తి చేరుకుంటుందని గొప్పగా ప్రకటించారని అయితే లోతుగా వెళ్లి భారతదేశ పరిస్థితిని అధ్యయనం చేస్తే మనం ప్రపంచంలో బాగా వెనుకబడిన దేశాలతో పోటీ పడుతున్నామని అర్థమోతుందని మాజీ శాసనమండలి సభ్యులు కె .ఎస్. లక్ష్మణరావు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రముఖ ఆర్థిక వేత్త ప్రొఫెసర్ డి. ఏ ఆర్ సుబ్రహ్మణ్యంలు తెలిపారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ భూభాగంలో కేవలం 2.4 శాతం మాత్రమే భూభాగం గల ఇండియా 18 శాతం జనాభాతో ప్రపంచంలో అగ్రగామిగా నిలబడటమే మనకు శాపంగా మారిందన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన నేత మోహన్ భగవత్ లాంటివారు ఇంకా పిల్లలను మరింతగా కనండి అని బాధ్యతారహితంగా పేర్కొనడం బాధాకరమన్నారు.1990 లో భారతదేశం, చైనా రెండింటి ఆర్థిక వ్యవస్థ దాదాపు ఒకటిగా ఉంటే నేడు చైనా మనకన్నా తలసరి ఆదాయంలో, స్థూల జాతీయోత్పత్తిలో దాదాపు 5 రెట్లు ఎక్కువగా ఉన్నదన్నారు. మానవ వనరుల అభివృద్ధి సూచికలో 193 దేశాలను పరిశీలిస్తే భారతదేశం 130వ స్థానంలో, ప్రపంచ పౌష్టిక ఆహార సూచికలో 127 దేశాలలో 105 వ స్థానంలో, అక్షరాస్యతలో 127 దేశాలలో 106వ స్థానంలో, ప్రపంచ ఆహార భద్రతలో 113 దేశాలలో 68వ స్థానంలో, శ్రామిక ఉత్పాదకతలో 190 దేశాలలో ఇండియా 133 స్థానంలో, జెండర్ అసమానతల సూచికలో 133 దేశాలలో 108వ స్థానంలో, ఆర్థిక అసమానతల సూచికలో 127వ స్థానంలో కొనసాగడం వాస్తవిక పరిస్థితికి నిదర్శన మన్నారు. శాసనమండలి మాజీ సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ భారతదేశ జాతీయ ఆదాయంలో పై భాగాన ఉన్న ఒక్క శాతం ప్రజల చేతుల్లో 22 శాతం జాతీయ ఆదాయం ఉందని, అట్టడుగున ఉన్న 50 శాతం ప్రజల వద్ద కేవలం 13 శాతం జాతీయ ఆదాయం మాత్రమే కలిగి ఉండటం మన దేశ ఆర్థిక అసమానతలకు దర్పణం పడుతుందన్నారు .ప్రపంచంలోని ప్రతి ముగ్గురు నిరక్షరాస్యలలో,ప్రతి ముగ్గురు పేదలలో, ప్రతి ముగ్గురు నిరుద్యోగ్యులలో ఒకరు భారతీయుడు గా కొనసాగటం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. వాస్తవ పరిస్థితులు ఇలా ఉంటే 6 కోట్ల జనాభా ఉన్న ఇంగ్లాండ్ స్థూల జాతీయోత్పత్తి కన్నా ఎక్కువగా ఉన్నామని, 146కోట్ల జనాభా గల భారతదేశం గొప్పగా భావించి, గొప్పగా ప్రచారం చేసుకోవటం అర్థరహితమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ, అధికార అవినీతిలను రూపు మాపి, కార్పొరేట్ శక్తులను బలోపేతం చేయడం మాని, ఆర్థిక అసమానతలు, పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగిత లాంటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ప్రముఖ ఆర్థిక వేత్త ప్రొఫెసర్ డిఎఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 1947 కి ముందు ఒక్క డాలర్ విలువ ఒక్క రూపాయికి సమానంగా ఉంటే నేడు 85 రూపాయలకు చేరిందని, 2028 నాటికి 100 రూపాయలకు చేరుతుందని తెలిపారు. 1950 51 లో భారత ప్రభుత్వ అప్పు 2865 కోట్లు ఉండగా 2025 మార్చి నాటికి 185 లక్షల కోట్లకు చేరిందన్నారు. 1950 నుండి 2014 వరకు 65 సంవత్సరాలలో భారత ప్రభుత్వం 56 లక్షల కోట్లు అప్పు చెయ్యగా 2014 నుండి 2024 మధ్య నేటి బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాలలో అదనంగా 130 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. 2025 లో ప్రపంచ ఆనంద సూచికలో 147 దేశాలలో భారత్ 118 స్థానంలో ఉందన్నారు. అవినీతి సూచికలో 180 దేశాలలో ఇండియా 96 వ స్థానంలో ఉందన్నారు. తలసరి ఆదాయంలో భారతదేశం 2025లో 136వ స్థానంలో ఉందన్నారు. మీడియా సమావేశంలో సామాజిక విశ్లేషకులు అడపా వేణుగోపాల్ పాల్గొన్నారు

# నగరంలో పలు ప్రాంతాలలో పర్యటించిన కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్ మే 27, ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వర్షాల వలన లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు లేకుండా టెండర్ పొందిన పనులను త్వరగా ప్రారంభించాలని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం విద్యా నగర్, కృష్ణ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ ల వారీగా టెండర్ పొందిన పనులను జాప్యం లేకుండా జరిగేలా ఇంజినీరింగ్



అధికారులు యాక్షన్ ప్లాన్ చేసుకోవాలన్నారు. వర్షాల వలన లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా ప్రతిపాదించిన రోడ్లు, డ్రైన్లను తక్షణం ప్రారంభించి, వేగంగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. పనుల్లో జాప్యం జరిగితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారు కనుక ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నూతన బహుళ అంతస్తు భవన నిర్మాణదారులు తప్పనిసారిగా డ్రైన్ ని మేజర్ డ్రైన్ లోకి కనెక్ట్ చేసేలా, ర్యాంప్ లు రోడ్ల మీదకు రాకుండా పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో రోజువారి చెత్త సేకరణకు ప్రజారోగ్య కార్మికులు రావడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని, సచివాలయం పరిధిలో నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ భాధ్యత శానిటేషన్ కార్యదర్శిదేనని స్పష్టం చేశారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, టిపిఎస్ సత్యనారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలి

**బాపట్ల,మే27,ప్రభాతవార్త:** పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. పక్కా గృహ నిర్మాణాల లక్ష్యాలపై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో మంగళవారం ఆయన కలెక్టరేట్ నుంచి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణాలలో పురోగతి లేకపోతే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.గృహ నిర్మాణాలలో పురోగతి కనిపించాలని, ప్రస్తుతం లెంటిల్ దశలో ఉన్నవి స్లాబ్ దశకు, స్లాబ్ వేసినవి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 10వ తేదీన మెగా గృహప్రవేశాల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లాలోనూ నిర్మాణాలు పూర్తిచేసిన వాటిని ప్రారంభించాలన్నారు. ఇందుకొరకు 8,299 గృహాలు పూర్తిచేయాలనే ఉద్దేశంతో లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు 3,240 గృహాలు పూర్తిచేసిన విషయాలను అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగిలిన వాటిని ఎందుకు పూర్తి చేయలేదని మండల స్థాయిలో అధికారులను నిలదీశారు. 57 మంది సచివాలయాల సిబ్బంది పనితీరులో పురోగతి లేదని, విధినిర్వహణలో నిర్లప్తంగా వ్యవహరిస్తున్నారనే కారణంతో 57 మంది సచివాలయాల సిబ్బందిని తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీలకు అదనంగా రూ.50,000 రుణం, ఎస్టీలకు రూ.75,000 రుణాలను అదనంగా ఇస్తున్నప్పటికీ ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నించారు. 2,651 మంది ఎస్సీ, ఎస్టీలకు అదనంగా రుణం ఇస్తున్నామన్నారు. వారికి ఆర్థిక ప్రోత్సాహం అందించినప్పటికి గడిచిన నెల రోజులలో వారి విధుల పట్ల నిర్లిప్తం, పురోగతి శూన్యంగా ఉండడంతో 92 మంది సచివాలయాల సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. 2,303 గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలలోనూ పురోగతి కనిపించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపంతోనే నిర్మాణాలలో జాప్యం జరుగుతోందన్నారు.

# రాష్ట్రపతిపాలన సైతం మణిపూర్‌లో విఫలం



## గవర్నర్‌ను వెంటనే రీకాల్‌చేయాలి

**ఇంఫాల్, మే 27:** ప్రభుత్వరంగ సంస్థ ఆధ్వర్యంలోనడుస్తున్న బస్సులపై రాష్ట్రంపేరును తుడిచేస్తే అడిగే దిక్కులేదని, రాష్ట్రపతి పాలన విధించినప్పటికీ మణిపూర్‌లో శాంతియుత వాతావరణం ఏర్పడలేదని,రాష్ట్రం, కేంద్రం రెండూ కూడా విఫలం అయ్యాయని మణిపూర్ పిసిసి చీఫ్ కీషమ్ మేఘచంద్ర ఆరోపించారు. రాష్ట్రంలో శాంతినెలకొల్పడంలో రాష్ట్రపతి పాలన పూర్తిగా విఫలం అయిందన్నారు. గవర్నర్ అజయ్‌కుమార్‌భల్లాను వెంటనే కేంద్రం రీకాల్‌చేయాలని డిమాండ్‌చేసారు. ఫిబ్రవరి 13న కేంద్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించింది. ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్ రాజీనామాచేయడం, సుదీర్ఘకాలంగా రాష్ట్రంలో హింస అట్టుడికిపోవడంతో కేంద్రం రాష్ట్రపతి పాలన విధించింది. రాష్ట్ర అసెంబ్లీ కాలపరమితి 2027 వరకూ ఉన్నప్పటికీ సస్పెండ్‌చేసి రాష్ట్రపతి పాలన విధించారు. తన సోషల్‌మీడియా పోస్టులో కీషమ్ మాట్లాడుతూ డబుల్ ఇంజిన్‌ప్రభుత్వం మణిపూర్‌లో ఇప్పటికే రెండేళ్లుగా విఫలం అయిందని, రాష్ట్రపతి పాలనలో కూడా కేంద్రం మణిపూర్‌లో విఫలం అయిందన్నారు. వాంగ్‌ఖెమ్ ఎమ్మెల్యేకూడా అయిన పిసిసి చీఫ్ ప్రధానిమోడీ సైతం మణిపూర్‌పై దృష్టిపెట్టలేదని, ఇప్పటివరకూ పర్యటించలేదని హోంమంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామాచేసి మణిపూర్ గవర్నర్‌ను రీకాల్ చేయాలని డిమాండ్‌చేసారు. గడచిన కొన్ని రోజులుగా రాష్ట్రంలో నిరసనలు వెల్లువెత్తడంతో పిసిసి చీఫ్ స్పందించారు. గతవారం ఒక ప్రభుత్వ బస్సు ముందుభాగంలో ఉన్న రాష్ట్రం పేరును తొలగించడంతో హింస మళ్లీ ప్రజ్వరిల్లింది. 20వ తేదీ జరిగిన ఈసంఘటనపై గవర్నర్ క్షమాపణలు చెప్పాలని ఆందోళనకారులు డిమాండ్‌చేస్తున్నారు. సెక్యూరిటీ సిబ్బంది గ్వాల్టాబి చెక్‌పోస్టువద్ద బస్సును నిలిపివేసారు. డిఐపిఆర్ సిబ్బందిని ఆ బస్సు పైభాగంలో ఉన్న రాష్ట్రం పేరును తెల్లకాగితంతో మూసేయాలని ఆదేశించారు. ఉఖ్రుల్ జిల్లాలోని షిరూయి లిలీ వేడుకలకు వెళుతున్న జర్నలిస్టుల బస్సుపై సెక్యూరిటీసిబ్బంది నిర్బంధంగా రాష్ట్రం పేరుతొలగించారన్నారు. గవర్నర్ స్వయంగా మణిపూర్ పదం తొలగించాలని సూచించడం వల్లనే ప్రభుత్వ రవాణా బస్సుపై ఈ పేరు తొలగించారని వారు తీవ్రనిరసన తెలిపారు. ఆరుకిలోమీటర్లమేర మానవహారం నిర్మించి తమ నిరసనను తెలిపారు. ఇంఫాల్ ఎయిర్‌పోర్టు నుంచి కీసమ్‌పట్‌వరకూ ఈ మానవహారం రిగింది. గవర్నర్ హెలికాప్టర్‌పై రాజ్‌భవన్‌కు వెళ్లడంపైనా పిసిసిచీఫ్‌ఘాటు విమర్శలుచేసారు.




## రక్షణరంగానికి అధునాతన
# ఐదోతరం యుద్ధవిమానం
### 2030నుంచి తయారీకి ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ రెడీ

**న్యూఢిల్లీ, మే 27:** భారత్ రక్షణరంగంలోకి ప్రతిష్టాత్మకమైన ఐదోతరం యుద్ధవిమానం వస్తోంది. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ వివిద పారిశ్రామికసంస్థల భాగస్వామ్యంతో ఈ అధునాతన యుద్ధవిమానాన్ని తయారుచేసింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉంచేలా ఈ అధునాతన మధ్య తరహా యుద్ధ విమానం (ఎఎంసిఎ)ను రూపొందించాలని అనుమతించారు. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ(ఎడిఎ)ఈరంగ పరిశ్రమల భాగస్వామ్యంతో ఈ యుద్ధవిమానం రూపొందిస్తున్నట్లు రక్షణరంగ అధికారులు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లోకూడా వీటి తయారీకి అనుమతివ్వాలని రక్షణశాఖ భావిస్తోంది. కంపెనీలు స్వతంత్రంగాను, లేదా జాయింట్ వెంచర్లు, లేదా కన్సార్టియమ్‌ల తరహాలో రూపొందించుకోవచ్చుని, బిడ్డరు మాత్రం భారతీయ కంపెనీ అయిఉండాలని, భారత చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుందని రక్షణశాఖ తెలిపింది. ఏరోస్పేస్ రంగంలో ఆత్మ నిర్భర్‌భారత్‌ను సాధించే దిశగా ఈ యుద్ధ విమానం తయారీ ఉంటుందని రక్షణరంగం భావిస్తోంది. ఎడిఎ ఇందుకోసం ముందు ఆసక్తి ఉన్న పార్టీల దరఖాస్తులను కోరుతూ నోటిఫికేషన్ జారీచేస్తుంది. రక్షణమంత్రిత్వశాఖలో ఎడిఎ ఒక స్వతంత్ర ప్రతిపత్తికలిగిన వ్యవస్థ కావడం, యుద్ధవిమానాల తయారీలో నైపుణ్యం ఉండటంతో ఈ సంస్థ ఆధ్వర్యంలోనే కొత్త 5వ జెన్ యుద్ధవిమానం రూపొందుతోంది. అధునాతన ఆయుధాలను సైతం తీసుకెళ్లే సామర్థ్యంతో ఈ యుద్ధవిమానం ఉంటుంది. భారతీయ వాయుసేన అవసరాలకు తగినట్టుగా నిర్మిస్తారు. 2030 తర్వాతనుంచి ఈ విమానాల తయారీ ప్రారంభిస్తారు. మెరుపుదాడులు, అతిసమీపంనుంచి దాడులు, స్వింగ్‌రోల్ వంటివి ఈ విమానం ప్రత్యేకతలు. అంతేకాకుండా భావితరం క్షిపణులు కూడా ఈ విమానంలో తీసుకెళ్లేవిధంగా ఏర్పాట్లు ఉంటాయి. కేవలం అమెరికా, రష్యా,చైనాలు మాత్రమే ఇప్పటి వరకూ ఐదోతరం యుద్ధవిమానాలు రూపొందించాయి. ఈ విమానం రెండి ఇంజన్ల మధ్యతరహా మల్టీరోల్ ఎయిర్‌క్రాఫ్టుగా పనిచేస్తుంది. 25 టన్నుల బరువుతో అధునాతన శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో రూపొందుతుంది.



## భారత్‌తో శాంతి చర్చలకు
# పాకిస్థాన్ సిద్ధమే
### ఇరాన్ పర్యటనలో పాక్‌ప్రధాని షెహబాజ్

**టెహ్రాన్, మే 27:**పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తదితర పరిణామాలతో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ మరోసారి శాంతిచర్చలు ప్రస్తావించారు. భారత్‌తో శాంతి చర్చల గురించి ప్రస్తావిస్తూ కశ్మీర్, ఉగ్రవాదం, వాణిజ్యం, జల వివాదం వంటి దీర్ఘకాలిక సమస్యలపై భారత్‌తో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. నాలుగు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా షెహబాజ్ షరీఫ్ సోమవారం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు వెళ్లారు. ఆ దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో సమావేశమయ్యారు. ఈ క్రమంలో సంయుక్త విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మా పొరుగు దేశంతో (భారత్) శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నాం. వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి కూడా ఇండియాతో మాట్లాడటానికి మేము సిద్ధం. పాక్ శాంతిని కోరుకుంటున్నదని శాంతి చర్చల ద్వారా ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రయత్నిస్తాం. భారత్ నిజంగా శాంతియుత వాతావరణాన్ని కోరుకుంటున్నట్లైతే శాంతి చర్చల ప్రతిపాదనలకు అంగీకరించాలని షెహజాజ్ షరీఫ్ అన్నారు. కాగా, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తమకు అప్పగిస్తేనే పాకిస్థాన్‌తో చర్చలు జరుపుతామని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. అయినప్పటికీ ఇతర సమస్యల కోసం శాంతి చర్చలకు షెహబాజ్ పిలుపునివ్వడం గమనార్హం. భారత్, పాకిస్థాన్ మధ్య శాశ్వత కాల్పుల విరమణకు ఇరాన్ మద్దతును ప్రకటించిదని ఆ దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తెలిపారు.

## పహల్గాంలో సిఎం ఒమర్ అబ్దుల్లా
# కేబినెట్ సమావేశం



**శ్రీనగర్, మే 27:** పహల్గాంలో అమాయక పర్యాటకులపై ఉగ్రమూకలు జరిపిన దాడి తర్వాత జమ్ముకాశ్మీర్ పర్యాటక రంగానికి విఘాతం కలిగింది. ప్రత్యేకించి పహల్గాంకు యాత్రీకులు పూర్తిగా రావడం మానేసారు. దీనితోపాటు కాశ్మీర్‌లోని దాల్‌లేక్ ఇతర పర్యాటక ప్రాంతాలన్నీ కూడా మూతపడుతున్నాయి. పర్యాటక రంగమే ప్రధాన జీవనాధారంగా కొనసాగే కాశ్మీర్‌లో ఈరంగం పరిపుష్టంచేసేందుకు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రత్యేక కసరత్తులు చేపట్టారు. దక్షిణకాశ్మీర్‌లోని పహల్గాంలోనే తన కేబినెట్ సమావేశం నిర్వహించేందుకు నిర్ణయించారు. తద్వారా కాశ్మీర్‌లో పర్యాటకులకు పూర్తి రక్షణ ఉంటుందని, భద్రత కల్పిస్తారన్న నమ్మకం పెంచేందుకే ఈచర్యలు తీసుకుంటున్నట్లు ఆయన సన్నిహితులు చెపుతున్నారు. పహల్గాంలోని పర్యాటక వ్యాపారంచేసేవారితోకూడా ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు కలిసిచర్చలుజరిపారు. ఏప్రిల్ 22 దాడి తర్వాత లోయలో పర్యాటకం ఎలా వృద్ధిచేయాలన్న అంశంపై వారినుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. మంగళవారం కేబినెట్ సమావేశం నిర్వహించడం ద్వారా కాశ్మీర్‌లో పర్యాటకులకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందన్న విశ్వాసం పెంపొందించినట్లవుతుందని ఒమర్ మంత్రివర్గం భావిస్తోంది. ఇప్పటివరకూ శ్రీనగర్, జమ్ముల్లో మాత్రమే జరిగే కేబినెట్ సమావేశాలు మొట్టమొదటిసారి బయటి ప్రాంతం అయిన పహల్గాంలో జరుగుతోంది. పహల్గాంలో దాడి తర్వాత పర్యాటకులందరూ ఎవరిప్రాంతాలకు వారు వెళ్లిపోయారు. శ్రీనగర్ ఇతరప్రధాన ప్రాంతాల్లో హోటళ్లు ఖాళీ అయిపోయాయి. దక్షిణకాశ్మీర్, సోనామార్గ్, గుల్మార్గ్ వంటి ప్రాంతాల్లో ఆతిథ్యరంగం పూర్తిగా అడుగంటిపోయింది. మంగళవారం కేబినెట్ సమావేశం తర్వాత బుధవారం ఉత్తరకాశ్మీర్‌లోని గుల్మార్గ్‌లో అత్యున్నత స్థాయిసమావేశం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి, కేబినెట్‌మంత్రులు, సిఎం సలహాదారు, ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వశాఖల అధిపతులు, సీనియర్ సివిల్ పోలీస్ అధికారులు ఈసమావేశంలో పాల్గొంటారు. ఇలాంటి సమావేశం వల్ల కొంతమేలు జరుగుతుందని అక్కడి వ్యాపారులు చెపుతున్నారు. సీనియర్ నాయకుడు ఎమ్మెల్యే తన్వార్ సాదిక్‌మాట్లాడుతూ ప్రజలవద్దకే ప్రభుత్వం అన్న రీతిలో ఈసమావేశాలు నిర్వహిస్తున్నారనిదీనివల్ల ప్రజల్లో మరింతనమ్మకం పెరుగుతుందన్నారు.

# జార్ఖండ్‌లోఎన్‌కౌంటర్.. మావోయిస్టు కీలకనేత హతం


**రాంచి, మే 27:** జార్ఖండ్‌పరిధిలోని పలాము మహుదానంద పంచాయితీపరిధిలో 12 గంటల పాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు టాప్ నాయకుడు తులసి భూయాన్‌ను భద్రతా దళాలు మట్టుపెట్టారు. రాత్రి ఏడుగంటలకు ఆ కాల్పులు ప్రారంభించారు. సోమ, మంగళ వారాల్లోకూడా కొనసాగాయి. మావోయిస్టు నాయకుడి మృత దేహంతోపాటు సెల్ఫ్‌లోడింగ్ రైఫిల్ కూడా అక్కడ రికవరీచేసుకన్నారు. 15 లక్షల రివార్డు ఉన్న మావోయిస్టునేత నితేష్ యాదవ్‌కు కూడా బుల్లెట్ గాయాలయినట్లు పోలీసులు గుర్తించారు. సుమారు ఆరుడజన్ల కేడర్లకు నితీష్ యాదవ్ నేతృత్వం వహిస్తు న్నాడు. సంజయ్ గోద్రామ్‌కూడా వీరిలో ఉన్నాడు. ఆతని తలపైనా 10 లక్షల రివార్డుఉంది. ఇపుడు నితేష్ జార్ఖండ్, బీహార్ పోలీసు లకు సవాల్‌గా మారడంతో పోలీసులు నిరంతర గాలింపుచేపట్టారు. గడచిన 15ఏళ్లనుంచి ఆతనికోసం వేట ప్రారం భించారు. నితేష్‌యాదవ్ ఆతని స్క్వాడ్ మహుదానర్‌పికెట్ వద్ద ఉన్నట్లుతేలింది. మేజర్ మావోయిస్టు కార్యాకలాపాలకు శ్రీకారంచుట్టారని తెలియడంతోనే పలాము ఎస్పీ రిష్మారమేషన్‌గాలింపు ముమ్మరం చేసారు. జార్ఖండ్ జాగ్వార్ సిఆర్‌పిఎఫ్‌లతో జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. గాలింపులో బలగాలకుతారసపడిన మావోయిస్టులు కాల్పులు జరపడంతో ఎదురుకాల్పులు ప్రారంభించారు. రెండు రోజులపాటుజరిగిన ఈ కాల్పుల్లో తుల్సి భూయాన్ అనే సీనియర్‌నేత హతమయినట్లు ప్రకటించారు. ఎన్‌కౌంటర్ తర్వాతకూడా గాలింపు చేపట్టారు. ఇపుడు ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం మావోయిస్టులకు సురక్షిత హబ్‌గా కొనసాగుతోంది. దీనిసమాచారం పూర్తిగా తెలుసుకున్నదళాలు ఆప్రాంతంచుట్టుముట్టాయి. బీహార్, జార్ఖండ్‌లకు సరిహద్దుల్లో ఉన్న ఈప్రాంతంలో నక్కిన మావోయిస్టులు పలాములో ఆపరేషన్ పూర్తిచేసి ఇక్కడే దాక్కునేవారని తేలింది.

## పాక్‌వైపునుంచి పేలుడు సామాగ్రిని తీసుకోబోయి
# అనుమానిత బబ్బర్‌ఖల్సా సానుభూతిపరుడు మృతి

**అమృత్‌సర్, మే 27:** పాకిస్తాన్ కేంద్రంగాపని చేస్తున్న బబ్బర్‌ఖల్సాతో లింకులు ఏర్పాటుచేసుకుని డ్రోన్లద్వారా వచ్చే పేలుడు పదార్థాలను స్వాధీనంచేసుకునే యత్నంలో సామగ్రి పేలి ఒక వ్యక్తిచనిపోయాడు. మజీతారోడ్డు బైపాస్‌లోని డీసెంట్ అవెన్యూకాలనీలో ఈసంఘటన జరిగింది. పోలీసులకు ముందుగానేసమాచారం అందడంతో ఆతని ఆచూకీతోపాటు మరికొందరు ఆతని సన్నిహితులకోసం గాలింపు చర్యలు చేపట్టారు. పాకిస్తాన్ మద్దతు ఉన్న ఉగ్రగ్రూపుతో మృతునికి సంబంధాలున్నట్లు అనుమానిస్తున్నారు. పోలీస్, ఫోరెన్సిక్ సిబ్బంది ఈ పేలుడు పదార్థం తీవ్రతను మదింపుచేస్తున్నారు. పేలుడు తీవ్రతకు మృతుడి రెండుచేతులు కూడా భుజాల వరకూ కాలిపోయాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఈ ప్రాంతంలో భారీ పేలుడు శబ్దం వినిపించిందని, దీనితో స్థానికులంతా ఆప్రాంతానికి వెళ్లి పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. సదర్ పోలీస్‌స్టేషన్ నుంచి సిబ్బంది, బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌లు ఆప్రాంతానికి వెళ్లాయి. సిసిటివి ఫుటేజిని కూడా స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించినా ఫలితంలేదు. చనిపోయినట్లుధృవీకరించారు. అమృత్‌సర్ రూరల్ ఎస్ఎస్‌పి మణీందర్‌సింగ్ మాట్లాడుతూ తీవ్ర గాయాలకులోనయి ఈ వ్యక్తి వివరాలను ప్రస్తుతం ఆరాతీస్తున్నట్లు చెప్పారు. డ్రోన్లద్వారా వచ్చిన పేలుడు సామగ్రిని తీసుకునేందుకు వచ్చి ఉంటాడని,ఆ సామగ్రిని తీసుకోవడంలో అజాగ్రత్తవల్లపేలిపోయి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నామని, అయితే ఈ కన్‌సైన్‌మెంట్ పాకిస్తాన్‌నుంచే వచ్చిందని కూడా ఆయన సందేహం వ్యక్తంచేసారు.

బోర్డర్‌రేంజ్ డిఐజి సతీందర్‌సింగ్‌మాట్లాడుతూ ఐఎస్ఐ మద్దతున్న బబ్బర్‌ఖల్సా ఈ సంఘటన వెనుక ఉన్నట్లు తెలుస్తోందని, ప్రాంతంలో శాంతికి భగ్నం కలిగించే కుట్రలుచేస్తోందని తెలిపారు. ఈ సంఘటనలో గ్యాంగ్‌స్టర్లు, ఉగ్రవాదుల ప్రమేయం లేదని, ఈ వ్యక్తి తుక్కు వ్యాపార డీలర్‌అని పాత బాంబు మెటల్ వేస్ట్‌ను నిర్వీర్యం చేసే క్రమంలో కూడా ఇలాంటివి జరుగుతాయన్నారు.

## బీహార్ సరిహద్దుల్లో
# నేపాల్ డ్రోన్లు
### హై అలర్ట్‌ప్రకటించిన ప్రభుత్వం



**పాట్నా, మే 27:** భారత్‌నేపాల్ సరిహద్దు జిల్లాల్లో డ్రోన్లు ప్రవేశించడంతో బీహార్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. సుమారు 15 నుంచి 20 వరకూ డ్రోన్లు నేపాల్ గగనతలం నుంచి బీహార్‌లోకి ప్రవేశించి ముందురోజు రాత్రి చక్కర్లు కొట్టాయి. కమల్లా సరిహద్దు పోస్టుపరిసరాల్లో సుమారు 40 నిమిషాలపాటు ఈ డ్రోన్లు చక్కర్లుకొట్టాయి. మధుబని జిల్లాలో నేపాల్‌సరిహద్దు ఉంది. 15నుంచి 20 డ్రోన్లు కొంత సామగ్రితో వస్తున్నట్లుగా కనిపించాయని, కమ్లా సరిహద్దు చెక్‌పోస్టువద్ద రాత్రి 7.30 నుంచి 8 గంటలప్రాంతంలో తిరుగాడ ి నట్లు ఎస్పెస్పీ వివేక్ ఒఝా చెప్పారు.మళ్లీ తిరిగి నేపాల్‌వైపు వెళ్లిపోయాయయని, బీహార్‌లో తిరిగిన తర్వాత నేపాల్ సరిహద్దుల్లో పశ్చిమ, తూర్పు ప్రాంతాలకు ఇవి వెళ్లినట్లు గుర్తించామన్నారు. దీనితో దర్భంగా ఎయిర్‌ఫోర్స్, ఢిల్లీ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్లకు సమాచారం అందించామని, వెంటనే హై అలర్ట్‌కూడా ప్రకటించినట్లు తెలిపారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి హైఅలర్ట్ కొనసాగుతున్నదన్నారు. ఈడ్రోన్లు నిత్యంజరిగే విన్యాసాల్లో భాగంగా వచ్చాయా అన్నదానిపై ఆరాతీస్తున్నారు.ఇదే విషయమై సమగ్ర దర్యాప్తు ప్రారంభించామని డిప్యూటి కమాండంట్ ఒఝా తెలిపారు. సరిహద్దుల్లో తీవ్రస్థాయి తనిఖులుచేస్తున్నామని ఎస్‌హెచ్‌ఒ రాకేష్‌కుమార్ తెలిపారు. పోలీస్ జాగిలాలను కూడా ప్రవేశపెట్టామని, స్కానింగ్‌మెషిన్లుకూడా పనిచేస్తున్నట్లు తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్‌పై బిఎస్ఎఫ్ విడియో
### 2.2 కిలోమీటర్లు దూసుకుపోయి ధ్వంసంచేసాం: బిఎస్ఎఫ్ ఐజి శశాంక్ ఆనంద్

**శ్రీనగర్, మే 27:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' ను విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను త్రివిధదళాలు సమన్వయంతో ధ్వంసం చేశాయి. కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించి ఉగ్రమూకల పనిపట్టాయి. ఇక ఆపరేషన్‌కు సంబంధించిన దృశ్యాలను మన బలగాలు గత కొన్ని రోజులుగా ఎక్స్ వేదికగా షేర్ చేస్తున్నాయి. తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తూ శత్రుదేశాలకు స్ట్రాంగ్ మెసేజ్ ఇస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ వివరాలను వివరిస్తూ.. తాజాగా బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కూడా ఆ తరహా విడియోని పంచుకుంది. అందులో మూడు టెర్రర్ లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసినట్లు చూపించింది. ఈ మేరకు పాక్‌లో 2.2 కిలోమీటర్ల దూరం చొచ్చు కెళ్లి ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు ఖచ్చితమైన దాడులను నిర్వహించారు. పాక్ ఆర్మీ పోస్టులపై కూడా దాడిచేసి ధ్వంసం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలను జమ్ము ఫ్రాంటియర్ బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శశాంక్ ఆనంద్ విడుదలచేసారు. మే 9, 10 తేదీల మధ్య రాత్రి సరిహద్దు సమీపంలో లష్కరే తోయిబాకు చెందిన లూని ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ను నాశనం చేశాం. ఆర్ఎస్ పురా సెక్టార్‌కు ఎదురుగా ఉన్న మస్త్‌పూర్ అనే మరో లాంచ్‌ప్యాడ్‌ను కూడా ధ్వంసం చేశాం. భారత దళాల దాడులతో పాక్ రేంజర్లు అక్కడి నుంచి పారిపోయారని జమ్ము ఫ్రాంటియర్‌లోని బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అన్నారు.

## కర్ణాటకలో ఇద్దరుబిజెపి ఎమ్మెల్యేలపై
# బహిష్కరణ వేటు



**బెంగళూరు, మే 27:** ఇద్దరు బిజెని ఎమ్మెల్యేలపై బహిష్కరణ వేటు పడింది. పార్టీ నియమాలను ఉల్లంఘించారనే కారణంతో బిజెపి వారిపై వేటు వేసింది. కర్ణాటకకు చెందిన ఇద్దరు బిజెపి ఎమ్మెల్యేలు ఎస్టీ సోమశేఖర్, ఎ శివరామ్ హెబ్బర్ ఆరేసి ఏళ్లపాటు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీకి చెందిన కేంద్ర క్రమశిక్షణ కమిటీ తెలిపింది. ఈ ఏడాది మార్చి 25న ఆఇద్దరు ఎమ్మెల్యేలకు పార్టీ షాకాజ్ నోటీసులు ఇచ్చిందని, ఆ నోటీసులకు వారు సమాధానాలు ఇచ్చారని, వారిచ్చిన సమా ధానాలను పరిగణలోకి తీసుకున్న తర్వాతనే వారిపై బహిష్కరణ వేటు వేశామని బిజెపి కేంద్ర క్రమశిక్షణ కమిటీ తెలిపింది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల సందర్భంగా వారు పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేశారని, దానిపై షాకాజ్ నోటీసు ఇచ్చినా వారి నుంచి సరైన సమాధానం రాలేదని, అందుకే ఆ ఇద్దరిపై బహిష్కరణ వేటు వేశామని పేర్కొంది.

# కారులోనే కుటుంబం ఆత్మహత్య!
### కోట్ల రూపాయల్లో అప్పు, వ్యాపారంలో నష్టాలు



**చండీఘర్, మే 27:** కోట్లరూపాయల్లో అప్పులు పేరుకుపోవడం, వ్యాపారంలో నష్టాలు పెరిగిపోయి ఒక కుటుంబం మొత్తం కారులోనే ఆత్మహత్యకు పాల్పడింది.ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌కు చెందిన కుటుంబం హర్యానాలోని పంచకుల వద్ద రాత్రివేళ ఈ ఆత్మహత్యకు పాల్పడింది.

కుటుంబంమొత్తం విషరసాయనాలు సేవించి కారులోనే ఆత్మహత్యచేసుకున్నారు. పంచకుల సెక్టార్ 27వద్ద పార్కుచేసిన కారులో మొత్తం అందరూ విగతజీవులై పడి ఉన్నారు. వెనుక అద్దాలను ఒక టవల్‌తో కవర్‌చేసారు. కారును లోపలినుంచే లాక్‌చేసారు. ఆరోడ్డున పోయే పాదచారులు అనుమానం వచ్చి తొంగిచూస్తే లోపల స్పృహతప్పి పడి ఉన్న వ్యక్తులను గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. తక్షణ స్పందన వాహనాలు వెంటనే స్పాట్‌కు వచ్చాయి. కారులో ఏడుగురు ఉన్నట్లు గుర్తించి వారంతాకూడా స్పృహలో లేనట్లు గుర్తించారు. సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

పంచకులలో భాగేశ్వర్‌ధామ్ ఏర్పాటుచేసిన హనుమాన్‌కథను వీక్షించేందుకు వారంతా బయలుదేరినట్లు తేలింది. కార్యక్రమం ముగిసాక వారంతా డెహ్రాడూన్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలోనే ఈ ఆత్మహత్యలకు పాల్పడినట్లు తేలింది.

42 ఏళ్ల ప్రవీణ్ మిట్టల్; తండ్రి దేశ్‌రాజ్ మిట్టల్, ఆయన భార్య, ప్రవీణ్ భార్య,మరో ముగ్గురుచిన్నారులు, ఇద్దరుటీనేజి కుమార్తెలు, ఒక కుమారుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు తేలింది. ఈ కుటుంబానికి టూర్స్ ట్రావెల్స్ బిజినెస్ ఉంది. ఈవ్యాపారం విపరీత నష్టాల్లో ఉన్నట్లు తేలింది. పోలీసులువచ్చిన తర్వాత కూడా వారిలో మిట్టల్ ఒక్కటే కొన ఊపిరితో ఉన్నాడు. తీరా ఆసుపత్రికి తీసుకెళ్లాక చనిపోయినట్లు తేలింది. చేతిరాతతో రాసిన లేఖను కారునుంచి స్వాధీనంచేసుకున్నారు. పంచకుల డిప్యూటి కమిషనర్ హిమానరది కౌశిక్, లా అండ్ ఆర్డర్ డిసిపి అమిత్ దహియాలు ఆ ప్రాంతానికిచేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

ఆరుగురిని ఓజాస్ ఆసుపత్రికితీసుకెళ్లారు. అయితే అప్పటికే వారు చనిపోయినట్లు ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. మరో వ్యక్తిని సివిల్ ఆసుపత్రికీ తీసుకెళ్లారు. ఆతడిని కూడా చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రాథమికంగా ఇదొక ఆత్మహత్యకేసుగా నిర్ధారించారు. ఆర్థిక సమస్యలే ఈ ఆత్మహత్యకు కారణమని గుర్తించారు. పంచకులలో నివసిస్తూ వ్యాపారం నిర్వహించారు.

తొలినాళ్లలో ఆర్థికంగా సజావుగానే సాగిన తర్వాత డెహ్రాడూన్‌కు వెళ్లిన తర్వాతనుంచి వ్యాపారం నష్టాల్లో నడించింది. దీనితో కోట్లరూపాయలు అప్పు పేరుకుపోయింది. మృతదేహాలను సివిల్ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

# జ్యోతి మొబైల్స్‌నుంచి 12 టెరాబైట్ల డేటా రికవరీ



**న్యూఢిల్లీ, మే 27:** గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఇక ఈ కేసు దర్యాప్తు ముమ్మురంగా కొనసాగుతోంది. ఇప్పటికే ఆమె ఫోన్లు, ల్యాప్‌టాప్‌ను దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అందులో డిలీట్ అయిన సమాచారాన్ని దర్యాప్తు అధికారులు రికవరీ చేస్తున్నారు.సుమారు 12 టెరా బైట్ల డేటాను రికవరీ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జ్యోతి మల్హోత్రాకు చెందిన మూడు ఫోన్ల నుంచి 12 టెరా బైట్ల డేటాను స్వాధీనం చేసుకున్నాం. రికవరీ చేసిన డిజిటల్ డేటాను పరిశీలిస్తున్నాము. ఆమె ల్యాప్‌టాప్‌లోని డేటాను ఇంకా పరిశీలించాల్సి ఉందని సీనియర్ పోలీసు అధికారిని ఊటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వచ్చాయి. అదే విధంగా జ్యోతి మల్హోత్రా నాలుగురు పాకిస్థానీ నిఘా ఏజెంట్లతో నేరుగా సంప్రదింపులు జరిపినట్లు కూడా తేలింది. వీరిలో ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌ను సందర్శించినప్పుడు పరిచయమైన డానిష్, అహ్సన్, షాహిద్ ఉన్నారు. దీంతో పాక్ భద్రతా సంస్థలో వీరి పాత్ర గురించి అధికారులు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా పాక్ కోసం గూఢచర్యం చేసిందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు సంబంధించి కీలక విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. పాకిస్థాన్ పర్యటనలో అక్కడి అధికారులు ఆమెకు రాచమర్యాదులు చేసారు. లాహోర్‌లోని అనార్కలీ బజార్‌ని సందర్శించిన సమయంలో యూట్యూబర్‌కు ఏకంగా ఆరుగురు గన్‌మెన్లు ఏకే 47తో భద్రత కల్పించినట్లుగా తేలింది. స్కాట్లాండ్‌కు చెందిన ఓ యూట్యూబర్ వీడియోతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. జ్యోతికికల్పించిన సెక్యూరిటీని చూసి స్కాట్లాండ్ యూట్యూబర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'కాలమ్ అబ్రాడ్' అనే యూట్యూబర్ స్కాటిష్ పౌరుడు కాలమ్ మిల్ గత మార్చి నెలలో పాక్‌లో పర్యటించారు. లాహోర్‌లోని ప్రసిద్ధ అనార్కలీ బజార్‌లో తిరుగుతుండగా.. అక్కడ కొందరు తుపాకులతో కనిపించారు. వారి చొక్కాలపై 'నో ఫియర్' అని రాసి ఉంది. స్కాటిష్ యూట్యూబర్ విడుదల చేసిన తాజా వీడియోలో ఆయన పాకిస్థాన్‌లోని అనార్కలి బజార్‌లో జ్యోతి మల్హోత్రాతో మాట్లాడుతున్నారు. ఇందులో ఆమె 'మొదటిసారి పాకిస్థాన్ వచ్చారా' అంటూ కల్లమ్‌ను ప్రశ్నిస్తున్నది. 'లేదు ఇది ఐదోసారి' అంటూ ఆయన సమాధానమిచ్చారు. తాను ఇండియన్‌ను అంటూ ఆమె పరిచయం చేసుకుంది. అయితే పాకిస్థాన్ ఆతిథ్యం గురించి జ్యోతిని కల్లమ్ ప్రశ్నించగా గొప్పగా ఉందంటూ ఆమె సమాధానమిచ్చింది. అయితే ఆమె వెంట ఆరుగురు సాయుధులైన పోలీసులు ఉండడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన చెప్పుకొచ్చాడు.

# మహిళల భద్రతకు 'శక్తి వాట్సప్ నంబర్' 79934 85111 : డిజిపి హరీష్ కుమార్ గుప్తా




"శక్తి వాట్సప్ నంబర్" 79934 85111ను ఆవిష్కరిస్తున్న డీజీపీ హరీష్ కుమార్ గుప్తా,ఐజీపీ రాజకుమారి

**విజయవాడ, మే, 27,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలు, చిన్నారుల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తీసుకొచ్చిన"శక్తి" యాప్ అత్యంత ప్రజాదరణ పొందింది. తాజాగా మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తూ "ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్' శక్తి వాట్సప్ "నంబర్ ..79934 85111.. అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. మంగళవారం రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా "శక్తి వాట్సప్ నంబర్" ను ప్రారంభించారు.. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నంబరు కాల్ (వీడియో, నార్మల్ కాల్), మేసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. 24గంటలు ఈ నంబర్ అందు బాటులో ఉంటుందని తెలిపారు. సాంకేతికత సహాయంతో మహిళలు చిన్నారులపై జరిగే అఘాయిత్యాలకు చెక్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ వాట్సాప్ వినియోగం అత్యంత సులభమన్నారు."ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్' శక్తి వాట్సప్ను వినియో గించుకోవాలన్నారు. కచ్చితంగా శక్తి యాప్తో పాటు,మహిళలు విధిగా తమ మొబైల్ లో ఈ శక్తి వాట్సప్ నంబర్ ను సేవ్ చేసుకోవలసిందిగా ఐజీపీ బి. రాజకుమారి కోరారు.ఆపదలో ఉన్న ఆడపిల్లలకు శక్తియాప్, వాట్సాప్ ద్వారా సమాచారం అందిన క్షణాల్లో సహాయక చర్యలు ప్రారంభమవు తాయ న్నారు. లైంగిక వేధింపులు, ఇతరసంద్భాల్లో నిందితుల ఆట కట్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శ్రీదేవి రావు పాల్గొన్నారు.

# గోదావరి దుర్ఘటనలో ఏడు మృతదేహాలు లభ్యం

## ఒక మృతదేహం కోసం ఇంకా గాలింపు




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 27 ప్రభాతవార్త** అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమిని లంక వద్ద గోదావరి నదిలో జరిగిన ప్రమాదం ఒక విషాద గాథగా మారింది. శేరిలంకలో ఒక శుభకార్యానికి వచ్చి సరదాగా గడిపేందుకు గోదావరిలో స్నానానికి దిగిన ఎనిమిది మంది యువకులు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. ఇప్పటివరకు ఏడుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఒక్కొక్కరి మరణం వెనుక ఒక్కో విషాద కథ దాగి ఉంది. ఈ దుర్ఘటన యావత్ రాష్ట్రాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మండపేటకు చెందిన పులపాక రోహిత్ అనాథ. తల్లిదండ్రులు లేకపోవడంతో అమ్మమ్మ, తాతయ్యల వద్ద తన చెల్లెలితో కలిసి పెరిగాడు. కుటుంబానికి చేదోడుగా ఉండేందుకు రైస్ మిల్లులో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోహిత్ మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న అతని చెల్లెలిని ఓదార్చడం ఎవరి తరమూ కాలేదు. అండగా ఉంటాడనుకున్న అన్నను కోల్పోయిన ఆమె రోదన హృదయాలను పిండేస్తోంది. కాకినాడకు చెందిన పాస్టరు కుమారులు సబ్బతి పాల్ అశోక్ , క్రాంతి కిరణ్ ఈ దుర్ఘటనలో గల్లంతయ్యారు. వీరిలో పాల్ మృతదేహం లభ్యమవగా, క్రాంతి కోసం గోదావరిలో ఇంకా గాలిస్తున్నారు. కళ్లెదుటే ఇద్దరు కుమారులు ప్రమాదంలో చిక్కుకోవడంతో ఆ తండ్రి గుండె వేదన వర్ణనాతీతం. ఒక కుమారుడి మృతదేహం లభ్యం కాగా, మరొక కుమారుడి జాడ కోసం ఎదురుచూపులు ఆయనను క్షణక్షణం కుంగదీస్తున్నాయి. కాకినాడకు చెందిన తాతిపూడి నితీష్ కుమార్ తన చదువు తండ్రికి భారం కాకూడదని భావించాడు. అందుకే గ్రాఫిక్ డిజైన్ కోర్సు నేర్చుకుని, సంపాదించిన డబ్బుతో తన కాలేజీ ఫీజును స్వయంగా చెల్లించుకునేవాడు. కష్టపడి చదివి మంచి భవిష్యత్తును అందుకోవాలనుకున్న నితీష్ ఇక లేడన్న వార్తను అతని తండ్రి జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇద్దరు కుమార్తెలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి, కుమారుడిని మంచి ప్రైవేటు కళాశాలలో చేర్పించానని తమ కుటుంబానికి, తన సోదరీమణులకు అండగా ఉంటాడని ఆశించానని ఆయన రోదిస్తూ తెలిపాడు. ఇక ఐ.పోలవరం మండలం యర్రగరువుకు చెందిన వడ్డి మహేష్, రాజేష్లు అన్నాతమ్ముళ్లు. వీరి బంధం మరణంలోనూ వీడలేదు. ఇద్దరి మృతదేహాలు ఒకేచోట లభ్యమవడంతో ఆ కుటుంబ సభ్యుల దుఃఖానికి అంతులేదు. భీమనపల్లిలోని ప్రభుత్వ వసతిగృహంలో ఉంటూ ఎనిమిది, తొమ్మిదవ తరగతులు చదువుతున్న ఈ అన్నదమ్ములు ఇక లేరన్న వార్త ఆ గ్రామంలో విషాదాన్ని నింపింది. ఒకేసారి ఇద్దరు కుమారులను కోల్పోయిన ఆ తల్లిదండ్రుల వేదనను ఊహించటం కూడా కష్టం.

# ప్రైవేట్ స్కూల్ విద్యార్థుల ప్రవేశాల ఫీజుల ఖరారు

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రైవేటు స్కూల్స్ లో విద్యా హక్కు చట్టం కింద అనుమతించే 25 శాతం విద్యార్థుల ప్రవేశాల ఫీజు నిర్ణయ కమిటీ ప్రాథమికంగా ఖరారు చేసింది. ప్రైవేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం కింద కల్పించే ప్రవేశాలకు ఫీజులను నిర్ణయించేందుకు ప్రభుత్వం ఇటీవల కొన్ని ప్రైవేటు యాజమాన్యాలతో కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ కార్యాలయంలో సమావేశమైంది. దీనికి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు సమగ్రశిక్షా అభియాన్ ఎస్పీడీ బి.శ్రీనివాసరావు హాజరయ్యారు. కొన్ని యాజమాన్యాల అభ్యర్థన మేరకు ఫీజుల్లో స్వల్ప మార్పులు చేశారు. స్టార్ రేటింగ్ ప్రకారం చెల్లింపులను నిర్ణయించారు. స్టార్ 1 లో 95 స్టార్ 2లో 3420 స్టార్ 3 లో 5730 స్టార్ 4 లో 708 పాఠశాలలు ఉండగా స్టార్ 5లో ఒక్క పాఠశాలా లేదు. స్టార్ 1 లో ఉన్నవాటికి ఒకటో తరగతికి రూ.7500 ఐదో తరగతికి 10500 స్టార్ 2 ఒకటో తరగతికి రూ.12 వేలు, ఐదో తరగతికి రూ.13900 స్టార్ 4 లో ఒకటో తరగతికి రూ.15 వేలు, ఐదో తరగతికి రూ.17 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. ఫీజుల డబ్బులను నేరుగా పాఠశాలల బ్యాంకు ఖాతాలకు జమ చేసే అంశాన్ని పరిశీలిస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు హామీ ఇచ్చారు. ప్రభుత్వ బడుల్లో ఒక్కో విద్యార్థిపై చేస్తున్న ఖర్చును గరిష్ట ఫీజుగా నిర్ణయించి ప్రైవేట విద్యా సంస్థలకు చెల్లించాలని కొని యాజమన్యాలు సూచించాయి. ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై చేస్తున్న వ్యయం తక్కువగా ఉంటే దాన్ని లేదా ఆయా విద్యాసంస్థల తక్కువ ఫీజును చెల్లించాలని డిమాండ్ చేశాయి. గత ప్రభు త్వంలో విద్యాహక్కు చట్టం కింద ప్రవేశాలు పొందిన విద్యార్థుల ఫీజులను సక్రమంగా చెల్లించడం లేదని గత ప్రభుత్వం ప్రవేశాల ఫీజుల చెల్లింపునకు ఇచ్చిన జిఒలున్నాయన్నారు.

# కడప గడపలో గర్జించిన తెలుగు తమ్ముళ్లు

**కడప, మే 27, ప్రభాతవార్త ప్రతినిధి** మహానాడు వేదికగా జరిగిన పసుపుపండుగ సందర్భంగా కడప గడపలో తెలుగుతమ్ముళ్లు గర్జించారు. పార్టీ 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర మంత్రులు, తమదైన శైలిలో రెచ్చిపోయారు. తమ అధినేత పార్టీ కీర్తిస్తేనే ప్రతిపక్ష పార్టీపై నిప్పులు చెరిగారు. పౌరుషాల గడ్డ కడప అడ్డాలో తమ సత్తా చాటేందుకు మహానాడు వేదికను ఎంచుకున్నారు. మాజీ సిఎం జగన్ ఇలాక కడపలో చరిత్రలో నిలిచిపోయే విధంగా తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు తరలివచ్చి సందడి చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన ఆ పార్టీ కేడర్తో కడప నిండిపోయింది. నగరం ఎటుచూసినా స్వాగత కటౌట్లు, తోరణాలు, జెండాలతో నిండ ిపోయింది. నగరమంతా పసుపుమయమైంది. 2024 ఎన్నికల్లో సాధించిన మహా విజయాన్ని మహానాడులో స్మరించుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల వరకు స్తబ్ధతగా ఉన్న తెలుగుదేశం పార్టీకి నూతనోత్సాహం వచ్చింది.

# మూల్యాంకనం కుంభకోణం కేసులో మరో కీలక సూత్రధారి కోసం పోలీసుల వేట

**విజయవాడ,మే 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం కుంభకోణం కేసులో మరో కీలక సూత్రధారి రఘు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. హాయ్ల్యాండ్లో ఏర్పాటు చేసిన మాన్యువల్ మూల్యాంకన శిబిరానికి ఎటువంటి అర్హత లేని దాదాపు 40 మందిని క్యామ్సైన్ సంస్థ తీసుకొచ్చిందని...వారిలో కొందరి వివరాలు గల్లంతు కావడంపై అధికారులు మధును ప్రశ్నించారు. సమాధానం చెప్పకుండా విషయం దాటవేశారు. ఆ 40 మందిని తమ సంస్థ లోని రఘు అనే ఉద్యోగి తీసుకొచ్చారని మధు తెలిపారు. దీంతో రఘు కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. కాగా గ్రూప్-1 అక్రమాల కేసులో ప్రధాన నిందితుడు ఏపీపీఎస్సీ మాజీ కార్యదర్శి పీఎస్ఆర్ ఆంజనేయులును రెండో రోజు విచారించారు. అయితే విచారణలో పీఎస్ఆర్ దాటవేత ధోరణి ప్రదర్శించారు. ఒక్క ప్రశ్నకూ ఆయన సూటిగా సమాధానం చెప్పలేదు. ఎక్కడా తప్పు జరగలేదని, నిబంధనల మేరకే నడుచుకున్నానని చెప్పేందుకే ప్రయత్నించారు. ఈ కేసుల్లో నిందితులుగా పీఎస్ఆర్. మధుసూధన్ను కూడ పోలీసులు విచారించారు. సుమారు 14 ప్రశ్నలు అడిగి కీలకమైన విషయాలు రాబట్టినట్లుగా ప్రచారం జరుగుతుంది. అయితే ఆ దిశలో వారి సహకరించిలేదని విచారణాధికారులు వ్యాఖ్యానించినట్లు సమాచారం .మాన్యువల్ మూల్యాంకనం చేయకుండానే చేశామనిఅనడం వెనుక ప్రధానంగా ఎవరున్నారు...ఎ1, ఎ2 మధ్య సంబంధం, పరిచయం తదితర అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. ఇద్దరినీ వేర్వేరు గదుల్లో ఉంచి విచారించారు. మొదటి రోజు సరిగా సమాధానం చెప్పని ప్రశ్నలను రెండో రోజు అడిగారు. దీంతో రెండు రోజుల కస్టడీ ముగియడంతో ఇద్దరినీ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించి...అక్కడి నుండి విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. కాగా ఏపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనం వ్యవహారంలో ముగ్గురు కమీషన్ ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారిని కూడ ఈ కేసులో నిందితులుగా చేర్చేందుకు సిద్ధమవుతున్నారు. గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనం కేసులో మాజీ ఇంటెలిజెన్స్ డీజీ పీఎస్ఆర్ ఆంజనేయులుతో పాటు క్యామ్సైన్ సంస్థ ప్రతినిధి మధును పోలీసులు విచారించారు. జవాబు పత్రాల మూల్యాంకనం వ్యవహారంలో క్యామ్సైన్ సంస్థకు పనులు అప్పగించడంపై పోలీసులు ఆరా తీశారు. గ్రూప్-1 జవాబు పత్రాలను మూల్యాంకనం చేసే సమయంలో కోర్టు వివాదాలు తలెత్తడంతో వాటిని హాయ్ల్యాండ్లో మూల్యాంకనం చేశారనే దిశలో పోలీసు విచారణ జరిగిందంటున్నారు. రాష్ట్ర సిఐడి మాజీ చీఫ్ సంజయ్ సస్పెన్షన్ పొడిగింపు ఈ ఏడాది నవంబర్ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు రాష్ట్ర సిఐడి మాజీ చీఫ్ సంజయ్ సస్పెన్షన్ పొడిగింపు ఈ ఏడాది నవంబర్ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర సిఐడి మాజీ చీఫ్ సంజయ్ వృత్తిపరమైన అంశాలతో సహా అభియోగాలు ఎదుర్కొంటున్నారు.

# అమరావతి నిర్మాణ నేపథ్యంలో చండీగఢ్లో సిఆర్డిఎ బృందం పర్యటన !

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో ప్రపంచ స్థాయి వసతుల కల్పనలో భాగంగా సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు నేతృత్వంలోని అధికారుల బృందం చండీగడ్లో పర్యటించింది. నిర్మాణ పరంగా మెరుగైన పద్ధతులపై అవగాహన పెంచుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. అందులో భాగంగా ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ల బృందంతో కలిపి తొలుత చండీగఢ్లోని జ్యుడీషియల్ అకాడమీని అధికారులు సందర్శించారు. అక్కడి ఆధునిక మౌలిక సదుపాయాలు గెస్ట్హౌస్ సౌకర్యాలు కార్యాచరణ విధివిధానాలపై అధ్యయనం చేశారు. అమరావతిలో అత్యాధునిక జ్యుడీషియల్ అకాడమీ నిర్మించాలన్న హైకోర్టు ఆదేశాల మేరకు దాన్ని పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్కు వెళ్లి చండీగఢ్ నగర అభివృద్ధి కార్పొరేషన్ పనితీరు పాలనా విధానాలు , పౌర కేంద్రీకృత సేవల గురించి తెలుసుకున్నారు. వివిధ శాఖల హెడ్ ఆఫీస్ భవనాలు ప్రఖ్యాత రోజ్ గార్డెన్ వంటి వి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ కూనరెడ్డి కన్నబాబు మాట్లాడుతూ ఈ పర్యటనలోతాము పరిశీలించిన అనేక విషయాలు ప్రపంచ స్థాయి పట్టణ ప్రణాళిక పాలనా ప్రమాణాలు అనుగుణంగా అమరావతిని అభివృద్ధి చేసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

# మాట్రిక్ థర్మల్ 4 డ్రోన్కెమెరాతో నిఘా

**తిరుపతి,మే 27ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతి పరిసరాలు నేరనియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు తిరుపతి జిల్లా పోలీసులు చేపడుతున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సత్ఫలితాలదిశగా ఉంది. తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్రాజు ఆధ్వర్యంలో తిరుపతినరగంలోనేగాక శివారుప్రాంతాలు, కాలనీల్లో రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలు, నేరాలనియంత్రణ, నేరస్తుల కదలికలపై నిఘా ఉంచేందుకు వీలుగా అధునాతన మాట్రిక్ థర్మల్ 4 డ్రోన్ కెమెరాతో నిఘా ఉంచుతున్నారు. ప్రతిరోజూ రాత్రివేళ 8గంటల నుండి వేకువజామున 5గంటల వరకు ఈ డ్రోన్లు నగరంపైనేగాక శివారుప్రాంతాల్లోపై ప్రత్యేక నిఘా ఉంచి,ఎక్కడైనా వాహనాలు ఆగిపోయినా, మద్యం సేవిస్తున్నా, రోడ్లపై అనుమానితులు తచ్చాడుతున్నా వెంటనే పోలీసు కమాండ్ కంట్రోల్కు సమాచారం చేరవేస్తుంది. ఆయా పరిధిలోని బీట్ పోలీసులు క్షణాల్లో అక్కడకు చేరుకుని పట్టుకునే వీలుకలిగింది. ఇలా సోమవారం అర్ధరాత్రి తిరుచానూరు పోలీసుస్టేషన్ పరిధిలో 150 అడుగుల బైపాస్పై ఆనుకుని ఉన్న దామినేడు ఇందిరమ్మకాలనీ ఖాళీప్రదేశంలో హిజ్రాలు అటుగా వెళుతున్న వాహనాలను ఆపి ఇబ్బందిపెడుతున్న దృశ్యాలను రాత్రిడ్రోన్కెమెరా చిత్రీకరించింది. వెంటనే ఆ ప్రాంతంలో రాత్రిగస్తీలో ఉన్న పోలీసులు అక్కడకు వెళ్లి వారిని ప్రశ్నించారు. రాత్రివేళ ఇలాంటి ఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించి పంపారు. వాహనదారులును ఇటుగా వెళ్ళేవారిని ఇబ్బందిపెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# తిరుమల సమాచారం

## కపిలతీర్థంలో పితృదేవతల పిండప్రదానం షెడ్లను ఏర్పాటు చేయండి

### - టిటిడి ఇఒకు రెడ్డీస్ భారత్ అసోసియేషన్ వినతి

**తిరుపతి,మే 27ప్రభాత వార్తప్రతి నిధి:** హిందూ సనాతన ధర్మంలో అమావాస్య,సంక్రాంతి రోజుల్లో పితృదేవతలకు పిండప్ర దానం చేయడానికి బ్రాహ్మణు లకు, భక్తులకు శాశ్వత షెడ్లు ఏర్పాటుచేయాలని రెడ్డీస్భారత్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు మంగళ వారం టిటిడి ఇఒ జె.శ్యామలరావును కలసి వినతిపత్రం అందజేశారు. పితృదేవతలకు అమావాస్యరోజుల్లో తిరుపతి నగరప్రజలేగాక యాత్రికులు కూడా పిండప్రదాన సమర్పణ బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య జరిపించడం హిందువుల సంప్రదాయం. అత్యంత పవిత్రమైన ఈ కార్యక్రమాన్ని కపిలతీర్థం వద్ద కనీస మౌళిక సదుపాయాలు లేక రోడ్లపై కూర్చుని బ్రాహ్మణులు నిర్వ హిస్తుండటం శుభం కాదన్నారు కపిల తీర్థం వద్ద శాశ్వత షెడ్లు నిర్మించి, నీట సౌకర్యం ఏర్పాటు చేయాలని రెడ్డీస్భారత్ అసోసియేషన్ ప్రతినిధులు నవీన్ కుమార్ొడ్డి, దుగ్గాండ్ల పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్రెడ్డి, మునీశ్వర్రెడ్డి, ఈశ్వం రెడ్డి, మబ్బు శ్రీమన్నారాయణ తది తరులు ఇఒను కలసి విజ్ఞప్తి చేశారు. కపిలతీర్థంలోని ఆంజ నేయ స్వామి ఆలయం ముందుభాగంలో గానీ, అటవీశాఖ అతిధిగృహం ప్రాంగణంలో ,అలాగే తిరుపతి మంచినీళ్ళగుంట వద్ద, గోవింద రాజ స్వామి పుష్కరిణి వద్ద ఇలాంటి శాశ్వతషెడ్లు ఏర్పాటుచేసి అసౌకర్యం కలగకుండా చూడాలని ఇఒను కోరడంతో ఆయన సాను కూలంగా స్పందించారని నవీన్ కుమాం రెడ్డి తెలిపారు.

## ప్రత్యేక అలంకరణలో గంగమ్మ కటాక్షం

**తిరుపతి,మే 27 ప్రభాతవార్తప్రతినిధి:** రాయల సీమ జిల్లాల్లోనే తిరుపతి గ్రామదేవ తగా పూజలందు కుంటున్న తాతయ్య గుంట గంగమ్మ మంగళ వారం కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. గంగమ్మజాతర ముగిసిన రెండో మంగళవారం మరు జాతరలో భాగంగా వేకువ జామున ఆలయ అర్చకులు అమ్మ వారికి పాలు, పెరుగు,తేనె, పసుపు,కుంకుమ, చందనం, కొబ్బరి నీళ్ళతో విశేష అభిషేకం నిర్వహించారు.

రెలిగేర్ హౌసింగ్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
CIN : U74899DL1993PLC054259
RELIGARE | HOME LOANS
Values that bind

నమోదిత కార్యాలయం : 1407, 14వ అంతస్తు, చిరంజీవ్ టవర్, 43 నెహ్రూప్లేస్ న్యూఢిల్లీ-110019, కార్పొరేట్ కార్యాలయం : 8వ అంతస్తు, మ్యాక్స్హౌస్, బ్లాక్ A, డా.ఝా మార్గ్, ఒఖ్లా ఫేజ్ 3, ఒఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూఢిల్లీ-110020, వెబ్సైట్ : www.religarehomeloans.com

ఇ-వేలం విక్రయ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 (సర్ఫాసీ చట్టం) క్రింద మరియు నిబంధనలు 8(6) & 9 సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు 2002 ప్రకారం M/s రెలిగేర్ హౌసింగ్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఇకపై నుండి "సెక్యూర్ క్రెడిటార్/RRDFCL" గా రిఫర్ చేయబడును)కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు ఇ-వేలం విక్రయం నిర్వహించటం కొరకు ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమైనది. ఇది ఇలా ఉండగా క్రింద పేర్కొన్న ఋణగ్రహీత సర్ఫాసీ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద దాని అధీకృత అధికారిచే జారీ చేయబడిన పట్టికలో పేర్కొనబడిన ప్రకటన యొక్క తేదీ నుండి 60 రోజులలోపుగా బ్యాంకుకు ఋణ మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనారు. ఇది ఇలా ఉండగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు 2002 మరియు సర్ఫాసీ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) యొక్క ఏర్పాటు క్రింద దాని యొక్క నిబంధన 8(1) యొక్క ఏర్పాటు క్రింద పట్టికలో పేర్కొనబడిన విధంగా మరియు దాని క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగించి తనఖా పెట్టబడిన ఆస్తిని అధీకృత అధికారికి ద్వారా సంక్రమించిన అధికారాలను అనుసరించి బ్యాంక్ స్వాధీనం చేసుకోవడమైనది.
ఇది ఇలా ఉండగా ఋణగ్రహీత ఆపై తర్వాత కూడా బ్యాంక్కు ముందుగా తెలుపబడిన ఋణ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, బ్యాంక్ యొక్క అధీకృత అధికారి ఆ షెడ్యూల్ ఆస్తి/లు క్రింది నియమాలు మరియు నిబంధనలపై కాగోరు విక్రేతల నుండి క్రింద పేర్కొన్న ఆస్తి/లు కొరకు బిడ్స్ కం వేలం ఆహ్వానించే విధానం ద్వారా "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఏది ఎలా ఉన్నవి అలా", మరియు "అక్కడ ఉన్నదీ అలా" ప్రాతిపదికపై విక్రయించటానికి నిర్ణయించుకొనడమైనది.

| ఋణగ్రహీత పేరు మరియు చిరునామా | నోటీస్ తేదీ మరియు స్వాధీనం చేసుకొన్న తేదీ | రిజర్వ్ ధర / EMD |
|---|---|---|
| 1. సాధు వెంకట శ్రీధర్ S/o. వెంకట సుబ్బారావు మరియు వసుంధర M. D/o. రావు మల్లికార్జున మాజేటి ఇద్దరూ R/o. ఇం.నం. 1-4-74/3 F అరవింద D/o. వీధి విద్యాధరపురం, విజయవాడ, అర్బన్, కామకోటినగర్, కృష్ణా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012. వద్ద కూడా: ఇం.నం.1-4-74/34 అరవిందరావు రోడ్, విద్యాధరపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012. సెక్యూర్డ్ ఋణం (రూ.లో మొత్తం):- రూ.14,68,273.53/- (రూపాయలు పద్నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల, రెండు వందల డెబ్బై మూడు మరియు పైసలు యాభై మూడు మాత్రమే) 18.11.2022 నాటికి భవిష్యత్ వడ్డీ మరియు ధరలు ప్లస్. | సర్ఫాసీ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద 21.11.2022న నోటీస్ జారీ చేయబడింది. మరియు నిర్మాణాత్మ కభౌతిక స్వాధీనం అధీకృత అధికారి ద్వారా సర్ఫాసీ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) యొక్క ఏర్పాటు క్రింద 27.02.2024న స్వాధీనం చేసుకోబడింది. | రూ. 19,98,481/- / రూ. 1,99,848/- |

ఆస్తి యొక్క వివరణ : ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, విజయవాడ గ్రామీణ మండలం, గొల్లపూడి, SSS కాలనీ, ఇం.నం.3-19 దగ్గర, సాయి ఎస్కేప్, R.S. నం. 89/1లో వున్న, పార్కింగ్ ఏరియా యొక్క 21చ.అ॥ కామన్ ఏరియా యొక్క 149చ.అ॥, ప్లింత్ ఏరియా యొక్క 746.60 చ.అ॥ కలిగివున్న 940చ.గజాల కొలత, మూడవ అంతస్తు, 306నం. ఫ్లాట్ కలిగిన ఆస్తి యొక్క మొత్తం అదంతా. ఉత్తరం: మెట్లవంకి, దక్షిణం: బహిరంగం, తూర్పు: కామన్ కారిడార్ మరియు లిఫ్ట్, పడమర: బహిరంగం.

ఆస్తి యొక్క తనిఖీ : 23.06.2025 నుండి ఉ.11.00 నుండి మ.02.00గం.
బిడ్ దాఖలుకు చివరి తేదీ : 24.06.2025 సా.5.00గం. వరకు
ఇ-వేలం యొక్క తేదీ : 25.06.2025 ఉ.11.00 నుండి మ.1.00గం. ఒక్కొక్క 5 నిమిషముల యొక్క పొడిగింపుతో

విక్రయం యొక్క నియమాలు మరియు నిబంధనలు : 1) అధీకృత అధికారితో పై ఆస్తి యొక్క పూర్తి వివరణ అందుబాటులో ఉంది. అధీకృత అధికారితో అనులు/డాక్యుమెంట్ల తేదీ మరియు సమయం ఫిక్సింగ్ చేసుకొన్న తర్వాత తనిఖీ చేసుకొనవచ్చును. 2) E-వేలం, M/s. C1 INDIA PVT LTD ప్లాట్ నం. 68, గుర్గావ్, హర్యానా పిన్ కోడ్ 122003 వద్ద వారి ద్వారా ఆన్లైన్ నిర్వహించబడును. 3) ఇ-వేలంలో పాల్గొనే ముందు, కాగోరు బిడ్డర్లు M/s. C1 INDIA PVT LTD నుండి పాస్వర్డ్ మరియు వారి యూజర్ ID పొందవలెను మరియు వారి పేర్లను పోర్టల్ www.bankeauctions.com వద్ద రిజిస్టర్ మరియు చెల్లుబాటైన ఈ-మెయిల్ ID కలిగి వుండవలెను. 4) కాగోరు బిడ్డర్లు M/s. C1 INDIA PVT LTD (సంప్రదించవలసిన వ్యక్తి : శ్రీ ధరణి కృష్ణ మొబైల్+91 9948182222 Delhi@c1india.com or Support@bankeauctions.com (హెల్ప్లైన్ నం. 7291981124, 25, 26) నుండి E-వేలం పై ఆన్లైన్ శిక్షణ పొందవచ్చును. 5) బయానా (EMD) ఎలక్ట్రానిక్ పద్ధతి /RTGS/NEFT ద్వారా ఫండ్ ట్రాన్స్ఫర్ కరెంట్ ఎకౌంట్ నం. 15280200004845కు. బ్యాంక్ యొక్క పేరు: ఫెడరల్ బ్యాంక్, లబ్ధిదారుని పేరు: రెలిగేర్ హౌసింగ్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, IFSC కోడ్: FDRL0001528. బయానాకు సంబంధించి చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ అంగీకరించబడవని దయచేసి గమనించవలెను. 6) రిజర్వ్ ధరకు క్రింద బిడ్స్ మరియు/లేదా బయానా మొత్తం లేకుండా అంగీకరించబడవు. బిడ్డర్లు లాట్ ఒక్కంటికి రూ.5,000 యొక్క మల్టిపుల్లో వారి బిడ్ మొత్తం వృద్ధి చేసుకొనవచ్చును. 7) సఫలీకృతుడైన బిడ్డర్ బిడ్ మొత్తం యొక్క 25% (బయానా కలుపుకొని) అదే రోజున "M/s. రెలిగేర్ హౌసింగ్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్" పేరిట తీసిన ఎలక్ట్రానిక్ మోడ్/డిడి/చెక్/ఢిల్లీ వద్ద చెల్లింపుకు వీలుగా [illegible]

customerservice@religare.com [illegible]

[illegible] ఆస్తి స్వాధీనం చేసుకొన్న పంచనామా/ఇన్వెంటరీ నివేదిక ప్రకారం ఆస్తి షిఫ్ట్/తొలగింపు చేయవలసిందిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. ఈ ప్రకటన తేదీ నుండి 7(ఏడు) రోజుల నిర్దేశిత కాలంలో గృహ సంబంధ సామాగ్రి/వస్తుగతంగా చెందినవి షిఫ్ట్ చేయడంలో వారు విఫలమైతే, కంపెనీయే ఋణగ్రహీత/సహ ఋణ గ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు రిస్క్, బాధ్యతలు మరియు ధరల వద్ద వాటిని "ఏది ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "ఏవి ఎలా ఉన్నవి అలా", "అక్కడ వున్నదలా" ప్రాతిపదికపై తొలగింపు/షిఫ్ట్ విక్రయ పరిష్కారం తప్పక చేయవలసి వస్తుందని ప్రకటించడమైనది. ఈ విషయంలో ఏ పార్టీ చేసిన ఎటువంటి ఏ క్లెయిమ్ అయినా కంపెనీ బాధ్యత వహించదు.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ — అధీకృత అధికారి,
తేదీ : 28.05.2025 — M/s రెలిగేర్ హౌసింగ్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

గమనిక : సర్ఫాసీ డిమాండ్ నోటీస్ యొక్క జారీ చేసిన తరువాత ఏదైనా సొమ్ము చెల్లిస్తే రియలైజేషన్/సెటిల్మెంట్ సమయం వద్ద చెల్లించవలసిన బకాయిలు స్థిరపరచుట కొరకు లెక్కించబడతాయి.

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ మరియు ఇండస్ట్రియల్ రీసెర్చ్ (CSIR)
అనుసంధాన్ భవన్, 2, రఫీ మార్గ్, న్యూఢిల్లీ-110001

ప్రకటన నం. 03/2025

CSIR ప్రతిష్ఠాత్మక సంస్థ, CSIR-సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (CSIR-CLRI) చెన్నై మరియు CSIR-సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (CSIR-CRRI) న్యూఢిల్లీ డైరెక్టర్ స్థానాల కొరకు పే-మేట్రిక్స్ యొక్క లెవెల్ 15లో (రూ.1,82,200-2,24,100) CSIRలో వర్తించే విధంగా అలవెన్స్ల ప్లస్తో దరఖాస్తులు/నామినేషన్లు ఆహ్వానిస్తోంది.

అర్హతా ప్రమాణం మరియు ఇతర నిబంధనల కొరకు CSIR వెబ్సైట్ www.csir.res.inపై సవివరమైన/సంపూర్ణ ప్రకటన నం. 03/2025 దయచేసి వీక్షించండి. దరఖాస్తులు/నామినేషన్లు పూర్తి బయోడేటా మరియు ప్రచురణలు/పేటెంట్స్ వగైరా జాబితాతోసహా ఇ-మెయిల్ ద్వారా drc.hqrs@csir.res.in వద్ద లేదా డైరెక్టర్ ఉద్యోగ రిక్రూట్మెంట్ సెల్, కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ & ఇండస్ట్రియల్ రీసెర్చ్ (CSIR), అనుసంధాన్ భవన్, 2, రఫీ మార్గ్, న్యూఢిల్లీ-110001కు పోస్ట్ ద్వారా 30.06.2025న లేదా ముందు పంపవచ్చును.

CBC 36202/11/0002/2526

ప్రకటన నం. ISRO: ICRB: 02(EMC): 2025 తేది 27.05.2025

భారత ప్రభుత్వ అంతరిక్ష శాఖ
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ [ISRO]
ISRO సెంట్రలైజ్డ్ రిక్రూట్మెంట్ బోర్డ్ [ICRB]
సైంటిస్ట్/ఇంజనీర్ 'SC' యొక్క నియామకం
ఎలక్ట్రానిక్స్, మెకానికల్ మరియు కంప్యూటర్ సైన్స్లో
BE/B. TECH లేదా సమాన డిగ్రీతో

కాన్స్టిట్యూయంట్ ISRO సెంటర్ల వద్ద పే మేట్రిక్స్ యొక్క 10 లెవెల్లో సైంటిస్ట్/ఇంజనీర్ 'SC' (గ్రూప్-'A' గెజిటెడ్ ఉద్యోగాలు) మరియు DOS అధీనంలో స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ (PRL)లో పే మేట్రిక్స్ యొక్క 10 లెవెల్లో సైంటిస్ట్/ఇంజనీర్ 'SC' (గ్రూప్-'A' నాన్-గెజిటెడ్ ఉద్యోగాలు) యొక్క క్రింది ఖాళీల భర్తీ కొరకు ప్రతిభావంతులైన గ్రాడ్యుయేట్ల నుండి ఆన్లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి.

| పోస్ట్ కోడ్ నం. | ఉద్యోగం యొక్క పేరు | మొత్తం ఖాళీల సంఖ్య |
|---|---|---|
| ఉద్యోగం నం. BE001 | సైంటిస్ట్/ఇంజనీర్ 'SC' (ఎలక్ట్రానిక్స్) | 113 (PwBD-22) |
| ఉద్యోగం నం. BE002 | సైంటిస్ట్/ఇంజనీర్ 'SC' (మెకానికల్) | 160 (PwBD-20) |
| ఉద్యోగం నం. BE003 | సైంటిస్ట్/ఇంజనీర్ 'SC' (కంప్యూటర్ సైన్స్) | 44 (PwBD-8) |
| ఉద్యోగం నం. BE001A | సైంటిస్ట్/ఇంజనీర్ 'SC' (ఎలక్ట్రానిక్స్)-PRL | 2 (PwBD-2) |
| ఉద్యోగం నం. BE003A | సైంటిస్ట్/ఇంజనీర్ 'SC' (కంప్యూటర్ సైన్స్)-PRL | 1 (PwBD-1) |

2. సవివర ఎంపిక విధానం మరియు దరఖాస్తు పెట్టడానికి దయచేసి ISRO వెబ్సైట్ www.isro.gov.in వద్ద వీక్షించండి. ఆన్లైన్ దరఖాస్తు స్వీకరణకు చివరి తేది 16.06.2025

CBC 49101/11/0007/2526

# నెలరోజుల్లో కొత్త అక్రెడిటేషన్లు - జర్నలిస్టులకు ఐఅండ్పిఆర్ డైరెక్టర్ హామీ


**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వచ్చే నెల రోజుల్లో గా అర్హులైన జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని, ప్రస్తుతం ఉన్న కార్డులు రెన్యువల్ చేస్తామని



ఐ అండ్ పి ఆర్ డైరెక్టర్ హిమాన్స్ శుక్లా చెప్పారు. అక్రిడేషన్ల గడువు పొడిగింపు, కొత్త కార్డులు మంజూరు తదితర అంశాలపై మంగళవారం మధ్యాహ్నం సమాచారం శాఖ డైరెక్టర్ హిమాంశు శుక్లా గారిని ఏపీయూడబ్ల్యూజే నాయకులు కలిశారు. ప్రస్తుతం ఉన్న అక్రిడేషన్ ల గడువు ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో వాటిని తక్షణమే రెన్యువల్ చేయాలని, ఈనెల 30,31 తేదీలు ఆర్టీసీ కి సెలవు దినాలు అయినందున తక్షణమే బస్ పాస్ లు రెన్యువల్ కు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మరోసారి అక్రిడిటేషన్ పొడిగింపు కు అవకాశం లేకుండా రెగ్యులర్ గా ఇచ్చే కొత్త అక్రిడేషన్ల ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని డైరెక్టర్ ను కోరారు. దీనిపై స్పందించిన డైరెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ఈ రోజే అక్రిడిటేషన్ల గడువు పొడిగింపు ఫైలు పంపిస్తామని చెప్పారు. అలాగే జర్నలిస్టులు ఇబ్బంది పడకుండా ఈనెల 30వ తేదీ లోపే బస్ పాస్ లు రెన్యువల్ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రెండు లేక మూడు నెలల కాలానికి అక్రిడేషన్లను రెన్యువల్ చేస్తామని, అయితే ఈలోపే రెగ్యులర్ అక్రిడేషన్ల ప్రక్రియ కూడా నెల రోజుల్లోగా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అక్రిడేషన్లపై నియమించిన మంత్రుల కమిటీ కూడా దీనిపైన ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపిందని, అక్రిడిటేషన్ కమిటీ జీవో వెలువడుతుందన్నారు.

28-05Pg7exHMNWJQEGVC.qxd:28-05Pg7exHMNWJQEGVC.qxd 01/01/01 9:55 AM Page 1





ప్రజావాణిలో చిన్నారెడ్డికి ఫిర్యాదు చేస్తున్న ఇటలీ మహిళ

## మైస్కూల్ నిర్వాహకులపై స్థల యజమాని దౌర్జన్యం

### ప్రజావాణిలో ఇటలీ మహిళ దరఖాస్తు, స్పందించిన చిన్నారెడ్డి,దివ్య

**హైదరాబాద్ (బేగంపేట), మే 27,ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 25లో స్థలాన్ని లీజుకు తీసుకుని నిర్వహిస్తున్న మై స్కూలు ఇటలీ విద్యా సంస్థ ప్రాంగణంలో స్థల యజమాని రోనక్ యార్ ఖాన్ అతని అనుచరులు దౌర్జన్యం చేస్తూ భీభత్సం సృష్టిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇటలీకి చెందిన ఎన్నారై డాక్టర్ వల్లూరు అపర్ణ మంగళవారం సీఎం ప్రజావాణిలో ఫిర్యాదు(దరఖాస్తు) చేసారు. ఆమె ఇచ్చిన దరఖాస్తుపై స్పందించిన ప్రజావాణి ఇంచార్జి డా.జి.చిన్నారెడ్డి,స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవ రాజన్‌లు వెంటనే సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఫోన్ చేసి అపర్ణ ఇచ్చిన దరఖాస్తుపై ఎండార్స్‌మెంట్ చేసారు.బాధితురాలికి న్యాయం చేయాలని సైబరాబాద్ సీపీకి సూచించారు. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ వల్లూరు అపర్ణ 35ఏం వత్సరాల కింద యూకేలో డిగ్రీ,పీజీ ,పీహెచ్‌డీ పూర్తి చేసి ఇటలీకి చెందిన ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ పెప్పోను వివాహం చేసుకుని ఇటలీలో స్థిరపడ్డారు.మాతృదేశంపై మమకారంతో దేశంలోని పలు రాష్ట్రాల్లో డాక్టర్ అపర్ణ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ హైదరాబాద్‌లో మై స్కూల్ ఇటలీ విద్యాసంస్థను నెలకొల్పారని రోనక్ యార్‌ఖాన్‌కు చెందిన ఎకరం స్థలాన్ని 2027వరకు లీజు అగ్రిమెంట్ చేసుకుని స్కూలు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండగా స్థల యజమాని వెంటనే ఖాళీ చేయాలంటూ బెదిరిస్తున్నాడంటూ ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వివాదంపై ఇప్పటికే మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది. అయినప్పటికీ దాడులు చేయడం, బెదిరిస్తుండటంతో మంగళవారం ప్రజావాణిలో డా.చిన్నారెడ్డి, దివ్యలకు ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు వల్లూరు అపర్ణ తెలియజేసారు.

**ప్రజావాణికి 247 దరఖాస్తులు**

మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 247దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయితీరాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 31దరఖాస్తులు,రెవెన్యూ శాఖకు సంబంధించి 55దరఖాస్తులు,మున్సిపల్‌శాఖకు సంబంధించి 16దరఖాస్తులు, హోంశాఖకు సంబంధించి 14దరఖాస్తులు,ఇందిరమ్మ ఇండ్ల కోసం 57దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 58దరఖాస్తులు,ప్రవాసీప్రజావాణికి 12దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు.

## జూన్ 2ను ఘనంగా నిర్వహించాలి

### బిఆర్ఎస్ శ్రేణులకు కెటిఆర్ పిలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే27:** జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అన్ని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాలతో పాటు నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పల్లెలు, మండలాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగురవేసి, పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జూన్ 2వ తేదీన పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి పాల్గొని జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాలను ఎగరేసి సంబరాలు జరపాలని కోరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సర్కార్ కు కూడా దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు.

## సైబర్ నేరస్తులకు బ్యాంకు ఖాతాలను అందజేస్తున్న నేరగాళ్ల పట్టివేత

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** విదేశాల్లో వున్న బడా సైబర్ నేరస్తులకు భారత్‌లో పలు చోట్ల బ్యాంకు ఖాతాలను అందజేస్తున్న ఇద్దరు నేరగాళ్లను సిటీ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీకి చెందిన విజయ్ మిశ్రా, నోయిడాకు చెందిన రితీష్ సింగ్‌లు కొంతకాలంగా విదేశాల్లో వుంటున్న బడా సైబర్ నేరగాళ్లక భా రత్‌లోని పలు నగరాలలో ఆయా ప్రాంతాల లో నివసించే బీదా బిక్కి జనంతో పరిచయాలు పెంచుకుని, వారి పేరిట బ్యాంకుఖాతాలు తెరిచి పాస్ పుస్తకాలు, ఎటిఎం కార్డులను తీసుకునేవారు. ఈ క్రమంలో అమాయకులకు కొంత నగదు ఇచ్చే వారు. వీరు సమకూర్చిన బ్యాంకు ఖాతాల సహకారంతో విదేశాల్లోని సైబర్ నేరగాళ్లు భారత్‌లోని అమాయకులను మోసం చేస్తున్నారు. దీనిపై ఫిర్యాదు అందుకున్న సిటీ సైబర్ క్రైం పోలీసులు విజయ్ మిశ్రా, రితీష్ సింగ్‌లను ఢిల్లీ లో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరు పరిచి జైలుకు రిమాండుకు పంపారు. నిందితుల నుంచి పెద్ద ఎత్తున నకిలీ పాన్ కార్డులు, ఆ ధార్ కార్డులు, సిం కార్డులు, డెబిట్ కార్డులను జప్తు చేశారు.

## ఉద్యోగులను బెదిరిస్తే కఠిన చర్యలు: ఎసిబి డిజి హెచ్చరిక

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** ఎసిబి అధికారుల పేరిట ప్రభుత్వ ఉద్యోగులను ఎవరైనా బెదిరించినా. డబ్బులు డిమాండ్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ విభాగం డిజి విజయ్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం మీడియాకు ప్రకటన విడుదల చేస్తూ నకిలీ ఎసిబి అధికారుల భరతం పడతామని వెల్లడించారు. ఎసిబి అధికారులు ప్రభుత్వ ఉద్యోగులను డబ్బులు డిమాండ్ చేయరని, బెదిరించరని ఆయన తెలిపారు. కొందరు మోసగాళ్లు నకిలీ ఎసిబి అధికారుల పేరిట వసూళ్లకు పాల్పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా టేకులపల్లి పోలీసు స్టేషన్‌లో ఓ నకిలీ ఎసిబి అధికారి పట్టుబడితే అతనిపై కేసునమోదు చేశామని విజయ్‌కుమార్ తెలిపారు.ఎసిబి అధికారుల పేరిట ఎవరుఫోన్ చేసిన వెంటనే 1064కు ఫోన్ చేయాలని, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా వుంచుతామని ఎసిబి డిజి తెలిపారు.

## జూన్ 3 నుంచి ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

### 42,832 మంది దరఖాస్తు, 150 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు: ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూన్ 3 నుంచి రాష్ట్రంలో 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల హాల్ టికెట్లను విడుదల చేసినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3 నుంచి 13 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు రాష్ట్రంలో 42832 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో బాలురు 26,286మంది, బాలికలు 16,546మంది ఉన్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రంలోని 150పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. విద్యార్థులకు సంబంధించిన హాల్‌టిక్కెట్లు, ముద్రిత నామినల్‌రోల్స్ రాష్ట్రంలోని పాఠశాలలకు పంపించారు. విద్యార్థులు తమహాల్‌టిక్కె ట్లను సంబంధితపాఠశాల ప్రధానోపాధ్యాయుడి నుండి పొందవచ్చని, అలాగే హాల్‌టిక్కెట్లు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్‌కార్యాలయం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని కృష్ణారావు తెలిపారు.

## కెటిఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

### ఫిషర్‌మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుసాయికుమార్

**హైదరాబాద్, మే 27 ప్రభాతవార్త:** మాజీ మంత్రి కెటిఆర్ మాట అదుపులో పెట్టుకొని పొదుపుగా మాట్లాడాలని ఫిషర్‌మెన్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుసాయికుమార్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాజకీయ వ్యవస్థలో అజ్ఞాని కెటిఆర్ అంటూ మండిపడ్డారు. రాత్రి తీసుకున్న డ్రగ్స్‌తో తెలంగాణ భవన్‌లో కూర్చొని మాటలు మాట్లాడుతున్నారన్నారు. (డ్రగ్స్ టెస్టుకు సిద్ధమా) అన్న ఛాలెంజ్‌కి భయపడ్డ కెటిఆర్‌కు రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.

తెలంగాణ సమాజాన్ని పది సంవత్సరాలు పీల్చుకొని తిన్నారన్నారు. మీ సోదరి కవిత దయ్యం అనే పదం నీ గురించా, నీ మామ గురించా మీకే తెలియాలన్నారు. వైఎస్ఆర్‌ని ఆదర్శంగా తీసుకొని రేవంత్ రెడ్డి స్వర్ణయుగం లాగ తెలంగాణను పాలిస్తున్నాడని అన్నారు.

## రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి సీతక్క

**హైదరాబాద్,మే 27 ప్రభాతవార్త:** యువత రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి సీతక్క ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఉపాధి అవకాశాల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందచేయనున్నట్లు తెలిపారు. రూ.లక్షలోపు యూనిట్లకు మొదటి దశలో (ప్రొసీడింగ్స్) ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు తెలిపారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు తెలిపారు.ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే..మరో వైపు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు.

## సామాజిక ఉద్యమంగా 'వనమహోత్సవం': మంత్రి సురేఖ



**హైదరాబాద్,మే 27,ప్రభాతవార్త:** వనమహోత్సవం కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంగా చేపట్టాలని అటవీ పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వనమహోత్సవ కార్యక్రమాలపై మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని విస్తరింప చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వన మహోత్సవం పేరిట చేపడుతుందన్నారు.గత ఏడాది అనుభవాల ఆధారంగా మరింత పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో..అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున మొక్కలు నాటేందుకు సన్నద్ధం అవ్వాలని మంత్రి సురేఖ ఆదేశించారు.జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు.2024 సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా 19.04 కోట్లు నాటినట్టు మంత్రి గుర్తుచేశారు.95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడించారు.ఈ సారి 100శాతం టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు.ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు.గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు.ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్దంగా ఉండాలన్నారు.ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ,మందార,గన్నేరు, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషద మొక్కలు,పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు,కమ్యూనిటీ కేంద్రాలు,వైద్య శాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. గతం కంటే ఈసారి మాన్ సూన్ ముందే వచ్చిందని,అందరూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏ ఏరియాలో ఎటువంటి చెట్లు నాటాలో గుర్తించి ఆవిధంగా ముందుకు వెళ్ళాలన్నారు.ఈ వనమహోత్సవంలో ఈత, తాటి, వేప,చింత,కుంకుడు మొక్కలు నాటించాలన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేకంగా కృషి చేసిన వారికి పలు విధాలుగా గుర్తింపు ఇవ్వాలన్నారు. వనజీవి రామయ్యవంటి మహనీయుల కుటుంబీకులను సన్మానించాలన్నారు. ఈ సమావేశంలో అటవీశాఖ ప్రిన్సిపల్‌సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్‌సువర్ణ, ఎంఏయూడీ సెక్రటరీ టీకే శ్రీదేవి,ప్రియాంకవర్గీస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్



**హైదరాబాద్, మే 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిసారీ కేంద్రంపై విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తూ వచ్చారని విమర్శించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన 10వ నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొనడం సానుకూలమైన విషయమే, కానీ ఆ సమావేశ స్ఫూర్తికి అనుగుణంగా రాష్ట్రంలోని ఎంఎస్ఎంఇల బకాయిలుగా ఉన్న విద్యుత్, ఇన్‌పుట్, ఫైనాన్స్ సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. వికసిత్ రాజ్యం నుంచి వికసిత్ భారత్‌గా ముందడుగు వేసే లక్ష్యంతో జరిగిన నీతి ఆయోగ్ 10వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం దేశ అభివృద్ధిలో మైలురాయిగా నిలిచేలా ఉందన్నారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందితేనే దేశం వికసిత్ భారత్‌గా మారుతుందని కేంద్ర ప్రభుత్వం నమ్మకం వ్యక్తం చేసింది. ఈ దిశగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించి నీతిఆయోగ్ సమావేశం నిర్వహించింది. అభివృద్ధి, పాలన పరంగా కీలక సలహాలు, సూచనలు చేసింది. ముఖ్యమంత్రుల అభిప్రాయాలను కూడా తీసుకుందన్నారు. నీతి ఆయోగ్ సమావేశం స్ఫూర్తికి అనుగుణంగా కేంద్ర పథకాలను తెలంగాణలో అమలు చేయాలని బిజెపిస్పష్టంగా డిమాండ్ చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో తీసుకునే చర్యలను భారతీయ జనతా పార్టీ నిశితంగా పరిశీలిస్తుందన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలి

### జెఎసి నిరాహార దీక్షలో పలువురు ఉద్యమకారుల డిమాండ్


మంగళవారం నిరాహార దీక్షలో నినాదాలు చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కమిటీ నేతలు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మే 27, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును తక్షణమే ఏర్పాటుచేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ ప్రఫుల్ రామిరెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష నిర్వ హించారు. ఈ దీక్షనుద్దేసించి వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి, వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇళ్లను నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రతినెల 30వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని, అమరవీరుల స్మృతివనంను 100 ఎకరాలలో ఏర్పాటుచేయాలని, రాజకీయరిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శులు బత్తుల సోమయ్య, క్రిష్టఫర్, లావణ్యలు మాట్లాడుతూ ఉద్యమకారుల, అమరుల కుటుంబాలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు.

ఈ నిరాహార దీక్షకు ఉద్యమ కారులు చెరుకు సుధాకర్, జేఏసీ ఛీఫ్ అడ్వైజర్ బోయపల్లి రంగారెడ్డి, వైస్ ఛైర్మన్ తుల్జారెడ్డి, అన్వర్ పటేల్, గోకె పద్మ, సుజి, మహిళా అధ్యక్షులు కోలి మాధవి, ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, కళాకారులు పెద్ద యాదగిరి బృందంతో పాటు ఉద్యమకారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బిసిలకు రిజర్వేషన్ల అమలు తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### లేకపోతే ఆమరణ నిరాహారదీక్ష, రాహుల్‌గాంధీ ఇంటిని ముట్టడిస్తాం: ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు స్థానిక సంస్థల్లో కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో బిసి సంఘాలకు చెందిన 1000 మంది నాయకులు ఆమరణ నిరాహారదీక్ష చేపడతారని, రాష్ట్రంలో యుద్ధమే జరుగుతుందని, ప్రభుత్వాన్ని స్తంభింప జేస్తామని, అవసరమైతే ఢిల్లీలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఇంటిని కూడా ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక


మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో నీల వెంకటేష్, అనంతయ్య తదితరులు

సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సన్నహాలు చేస్తున్నట్లు తెలుస్తున్నదని, బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు పెంచే విషయంలో సరైన క్లారిటి ఇవ్వడం లేదని, ఒక్కొక్కసారి ఒకో రకంగా ప్రచారం చేసుకుంటున్నదన్నారు. ఈ సమావేశానికి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నీల వెంకటేష్ అధ్యక్షత వహించగా, నాయకులు అనంతయ్య, పగిళ్ళ సతీష్, రాందేవ్, మణికంఠ, చిక్కుడు బాలయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### ఎండి విసి సజ్జనార్




**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 27 ప్రభాతవార్త:** టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాలను దశల వారీగా పరిష్కరిస్తామని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి టీజీఎస్ ఆర్టీసీ కళాభవన్‌లో రాష్ట్రస్థాయి ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డు సభ్యులతో యాజమాన్యం మంగళవారం సమావేశమైంది. ఈ సమావేశానికి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఆయన వెల్ఫేర్ బోర్డు సభ్యులనుంచిసూచనలు, సలహాలను స్వీకరించారు. ఆర్టీసీలో 3036 రెగ్యూలర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, సాంకేతిక కారణాల వల్ల నియామక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియామకాలు కచ్చితంగా జరుగుతాయని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేద న్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లా డుతున్నా ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని చెప్పారు. ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ముని శేఖర్, ఖుస్రోషా ఖాన్, సొలోమన్, వెంకన్న, రాజశేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్పతో పాటు హెచ్ఒడీలు, తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులకు పాల్పడ్డ కార్పొరేటర్‌పై కేసు

**హైదరాబాద్(కుత్బుల్లాపూర్), మే 27, ప్రభాతవార్త:** డబ్బుల వసూల విషయంలో బెదిరింపులకు పాల్పడ్డ సూరారం కార్పొరేటర్‌పై కేసు నమోదం య్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాజులరామారంకు చెందిన అంజన్ గౌడ్ అనే వ్యక్తినుండి డబ్బుల వసూల విషయంలో వివాదం చోటు చేసుకుంది. కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తనని చంపటానికి బెదిరించాడని జీడిమెట్ల పోలీసులకు అంజన్ గౌడ్ ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు లో నిర్లక్ష్యం చేశారనే ఆరోపణతో అంజన్‌గౌడ్ ఉరి వేసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఇది గుర్తించి పోలీసులు అతనికి నచ్చచెప్పి కార్పొరేటర్‌పై కేసు నమోదు చేశారు.

## ప్రజావాణిని ప్రశంసించిన అమెరికన్లు

**హైదరాబాద్ (బేగంపేట), మే 27,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి ప్రజావాణీతో ప్రజల సమస్యలు సత్వరంగా పరిష్కారమవుతున్నాయని,ప్రజావాణీ పనితీరు ఎంతో బావుందని పలువురు అమెరికన్లు అభిప్రాయం వ్యక్తం చేసారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజావాణీని సందర్శించిన అమెరికన్లు ప్రజావాణీ పనితీరును పరిశీలించారు. అమెరికాకు చెందిన పారిశ్రామిక వేత్తలు రాబర్ట్ హాల్,శ్రీక్స్ సూగోడ్, చరణ్ గుంటీలు సందర్శించారు. ప్రజావాణీలో దరఖాస్తులు స్వీకరించడం, హెల్ప్‌డెస్క్,ఎన్నారైల కోసం ఏర్పాటు చేసిన ప్రవాసీ ప్రజావాణీ డెస్క్‌ను అమెరికన్ల బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ ,సీఎం ప్రజావాణీ ఇంచార్జి డా.జి. చిన్నారెడ్డి,స్టేట్‌నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌లను కలిసారు.ఈ సందర్భంగా అమెరికన్ల బృందాన్ని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.వారికి సీఎం ప్రజావాణీలో అందిస్తున్న సేవలను గురించి వివరించారు.



ప్రజావాణీని సందర్శించిన అమెరికన్లను సత్కరించిన చిన్నారెడ్డి,దివ్య.




## నేను పార్టీ మారడం లేదు

### కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతరావు

**హైదరాబాద్, మే 27 ప్రభాతవార్త:** తాను పార్టీ మారుతున్నాను అంటూ తప్పుడు ప్రచారం చేస్తు న్నారని, అది పూర్తిగా అవాస్తవం అని కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. తాను పార్టీ మారుతున్నానని, వస్తున్నవన్ని వదంతులన్నీ నమ్మవద్దని అన్నారు. నేను ఏ పార్టీ మారను అధిష్టానం నిర్ణయం ప్రకారం కట్టుబడి ఉంటానని తెలిపారు. అదేవిధంగా తాను అందుకున్న క్రమ శిక్షణ నోటీస్‌పై స్పందించారు. ఏదైతే నోటీస్ వచ్చిందో దానికి జవాబు ఇవ్వడం, ఫోన్ ద్వారా మాట్లాడటం జరిగిందన్నారు. రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, అదేవిధంగా ఇటీవల ఢిల్లీకి వెళ్లినప్పుడు జాతీయ అధ్యక్షురాలు ఆల్కలాంబను స్వయంగా కలిసి మాట్లాడటం జరిగిందన్నారు. గాంధీ భవన్‌లో జరిగిన విషయాలు చాలా బాధాకరం, ఉద్దేశ్య పూర్వకంగా చేసింది కాదన్నారు. తాను చేసినా, తన మహిళా కాంగ్రెస్ నాయకులు ఎవ్వరు చేసిన బాధ్యత తనదే అని పెద్ద మనసు చేసి అందరూ తనను, మహిళ కాంగ్రెస్ నాయకులను క్షమించవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను, కాంగ్రెస్ అధిష్టానంను కోరడం జరిగింది.

**మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు శిక్షణ:** జూన్ 3వ తేది నుంచి ఢిల్లీలోని పార్టీ కార్యాలయం ఇందిరా భవన్‌లో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావు తెలిపారు. ప్రతి మంగళవారం రాష్ట్రం నుంచి ఐదుగురు జిల్లా అధ్యక్షులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

## మోడీ ప్రభుత్వం పరుగులు తీస్తుంటే

### వరుస ఓటములతో కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, మే 27 ప్రభాతవార్త:** దేశం నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనలో పరుగులు తీస్తుంటే వరుస ఓటములను జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలతో విషం చిమ్ముతున్నారని రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్ మండిపడ్డారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్.వి.సుభాష్, గంగాపురం వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు తాడూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. మోడీ ప్రభుత్వం 11ఏళ్ల సుపరిపాలన పట్ల అప్రకటిత ఎమర్జెన్సీ అచ్చేదిన్ పీడకలగా మారిపోయిందంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 1975లో మీడియా స్వేచ్ఛను కాలరాసిన వాస్తవిక ఎమర్జెన్సీ కాంగ్రెస్ పాలనలోనే జరిగిందని చురకలు అంటించారు. మోడీ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు బలోపేతం అయ్యాయన్నారు. న్యాయభారతీయ జనతా పార్టీకి ఎన్నికల వరకే రాజకీయాలు చేస్తుందని ఆ తర్వాత దేశాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలపై పోరాటం కొనసాగిస్తుందన్నారు.

## డిఎస్‌సి నోటిఫికేషన్‌పై నిర్ణయం తీసుకోవాలి

### రెవెన్యూ శాఖ మంత్రికి తెలంగాణ రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీ కోసం డిఎస్‌సి నోటిఫికేషన్‌పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని తెలంగాణరాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోపాటు విద్యాశాఖ అధికారులకు తెలంగాణ రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం మంగళవారం విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో ఇప్పటికే టెట్ నోటిఫికేషన్ జారీచేసి పరీక్షల షెడ్యూల్‌ను కూడా ప్రకటించినందున డిఎస్‌సి నోటిఫికేషన్‌పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరీశ్ నాయకులు వీరబాబు, రమణ చారి కోరారు. టీచర్ పోస్టులతోపాటు ప్రమోషన్స్ ద్వారా ఏర్పడిన ఖాళీలను కలిపి పూర్తిస్థాయి ఖాళీలు సుమారు 10వేల వరకు ఉంటాయన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీ కోసం వెంటనే డిఎస్‌సి నోటిఫికేషన్‌ను జారీ చేయాలని దాంతోపాటు మోడల్ స్కూల్ నోటిఫికేషన్ జారీ చేయాలని.. ఇదేఅంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటిని కలిసి వినతి పత్రం సమర్పించినట్టు తెలిపారు. స్పందించిన మంత్రి ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్టు సంఘం నాయకులు తెలిపారు. టెట్ పరీక్షల షెడ్యూల్ జిల్లాల వారీగా త్వరగా ఇచ్చి పరీక్ష కేంద్రాలకి సంబంధించి అభ్యర్థులు ఇచ్చిన తొలి, రెండవ ఆప్షన్స్ ప్రకారమే కేటాయింపు చేసేలా చూడాలని వారు విద్యా శాఖ అధికారులను కోరారు.

28-5pg10fB.qxd:28-5pg10fB.qxd 01/01/01 10:08 AM Page 1



# టి20 సిరీస్ ఇంగ్లండ్ కైవసం

## 3-0 తేడాతో వెస్టిండీస్ క్లీన్ స్వీప్




**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్ మహిళా జట్టు కెప్టెన్ నాట్ స్కైవర్ బ్రంట్ నేతృత్వంలో కొత్త శకాన్ని ప్రారంభించింది, ఆతిథ్య ఇంగ్లాండ్ జట్టు వెస్టిండీస్‌ను టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో 3-0 తేడాతో ఓడించింది. చెల్మ్స్‌ఫోర్డ్‌లోని కౌంటీ గ్రౌండ్‌లో జరిగిన మూడో మ్యాచ్‌లో 17 పరుగుల తేడాతో ఆతిథ్య ఇంగ్లాండ్ మహిళాజట్టు విజయం సాధించింది. దీంతో టీ 20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. 145 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, ఇంగ్లాండ్ హోవ్‌లో జరిగిన సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి వెళ్లడంతో వెస్టిండీస్ ఓదార్పుకరమైన విజయాన్ని సాధించే దిశగా సాగింది. అయితే, ఎడమచేతి వాటం స్పిన్నర్ లిన్సే స్మిత్ 17వ ఓవర్‌లో షబికా గజ్నబి మరియు జహ్జారా క్లాక్సన్‌లను వరుస బంతుల్లో అవుట్ చేయడం ద్వారా పతనానికి కారణమయింది, వెస్టిండీస్ 3 వికెట్లకు 109 పరుగులు చేయగా, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 127 పరుగులు చేయగలిగింది. వెస్టిండీస్ కెప్టెన్ హేలీ మాథ్యూస్ 54 బంతుల్లో 71 పరుగులు చేయడం మాత్రమే ఆ జట్టు బ్యాట్స్‌మెన్ నుండి వచ్చిన ఏకైక సహకారం. అయితే విజయానికి ఇంకా 32 పరుగులు అవసరమైన 18వ ఓవర్‌లో ఆమె అవుట్ కావడంతో వెస్టిండీస్ ఓటమి చెందాల్సి వచ్చింది. మిగిలిన రియాలియానా గ్రిమ్మండ్ (15), కియానా జోసెఫ్ (0), సైదా జేమ్స్ (7), షబికా గజ్నబి (14), జహ్లారా కాక్సన్ (0), అలియా అల్లీన్ (9), జానిల్లియా గ్లాస్కో (1), అఫీ ప్లెచర్ (6), మాండీమంగ్రూ (1) విఫలమయ్యారు. అంతకుముందు, బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ హీథర్ నైట్ అజేయంగా 66 పరుగులు మరియు స్కైవర్ బ్రంట్ 40 బంతుల్లో 37 పరుగులు చేయడంతో స్కోరు బోర్డు వేగంగా కదలింది. మిగిలిన ఇంగ్లండ్ బ్యాటర్లు డానివ్యాట్‌హాడ్జ్ (0), సోఫియా డంక్లీ (3), అమీజోన్స్ (22), అలిస్‌కాప్సే (4), ఎమిలీ అర్లోట్ (2) పరిమితమయ్యారు. అయితే 5ఓవర్లలో 2వికెట్లకు 21 పరుగులకు తగ్గించబడిన తర్వాత ఐదు వికెట్లకు 144 పరుగులు చేసి వెస్టిండీస్ లక్ష్యాన్ని సునాయాసంగా అధిగమించింది.


# నార్వే చెస్ ఓపెనర్‌లో.. గుకేష్‌పై కార్ల్‌సెన్ విజయం




**న్యూఢిల్లీ:** నార్వే చెస్ ఓపెనర్‌లో ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేష్‌పై వరల్డ్ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సెన్ విజయం సాధించాడు. తన ఎండ్‌గేమ్ నైపుణ్యాన్ని ప్రదర్శించి, టోర్నమెంట్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న మ్యాచ్‌లో కార్ల్‌సెన్ మూడు కీలకమైన పాయింట్లను సాధించాడు. నార్వేలో మంగళవారం నాలుగు గంటలకు పైగా జరిగిన ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌లో, గుకేష్ నార్వేజియన్ ఛాంపియన్‌ను ఒత్తిడిలో ఉంచాడు. కానీ ఒక కీలకమైన తప్పిదం అతని 55 ఎత్తుగడలలో ఓటమికి దారితీసింది. కార్ల్‌సెన్ విజయం అతన్ని అమెరికన్ గ్రాండ్‌మాస్టర్ మరియు ప్రపంచ నంబర్ 2 హికారు నకమురాతో సంయుక్తంగా ఆధిక్యంలో ఉంచింది, అతను గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరువానాను ఓడించాడు. ముఖ్యంగా, రెండవ భారతీయ ఆటగాడు ఎరిగైసి అర్జున్ చైనా నంబర్ 1 వీ యిపై ఆర్మగెడాన్ గేమ్‌లో రాణించాడు. ఈ టోర్నమెంట్ ఒక ప్రత్యేకమైన స్కోరింగ్ విధానాన్ని అనుసరిస్తుంది, ఇది క్లాసికల్ విజయానికి మూడు పాయింట్లు ఇస్తుంది. డ్రా అయితే, అదనపు పాయింట్ల కోసం తదుపరి ఆర్మగెడాన్ మ్యాచ్ ఆడతారు. ఈ సంవత్సరం లైనప్‌లో పురుషులు మరియు మహిళల విభాగాలలో అగ్రశ్రేణి ప్రతిభ ఉంది, చెస్‌లో లింగ సమానత్వాన్ని నొక్కి చెబుతుంది.

# ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో స్వైటెక్, అల్కరాస్ శుభారంభం

**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ 2025లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇగా స్వైటెక్, కార్లోస్ అల్కరాస్ శుభారంభం చేశారు. వరుసగా నాలుగో టైటిల్‌పై కన్నేసిన స్వైటెక్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో పోలెండ్ స్టార్ స్వైటెక్ 63, 63తో రెబెకా స్రాంకోవా (స్లోవేకియా)ను ఓడించింది. గంటా 24 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో స్వైటెక్ 25 విన్నర్స్ కొట్టడంతో పాటు 17 అనవసర తప్పిదాలు చేసింది. ఒక ఏస్ మాత్రమే కొట్టిన స్వైటెక్‌కు ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురైంది. రెండో సెట్‌లో ప్రత్యర్థి రెబెకా 31 ఆధిక్యంలోకి వెళ్ళింది. అయితే స్వైటెక్ వెంటనే పుంజుకొని వరుసగా





10 పాయింట్లు, ఆ తర్వాత ఐదు గేమ్‌లు గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఫ్రెంచ్ ఓపెన్‌లో స్వైటెక్‌కు వరుసగా ఇది 22వ విజయం. తదుపరి రౌండ్ లో స్వైటెక్ 2021 యూఎస్ ఓపెన్ ఛాంపియన్ ఎమ్మా రాడుకానుతో తలపడుతుంది. ఇతర మహిళల సింగిల్స్ ఫలితాల్లో పౌలా బడోసా (స్పెయిన్) 6-7 (1/7), 6-1, 6-4 తేడాతో నవోమి ఒసాకా (జపాన్)ను ఓడించింది. ఎమ్మా రడుకాను (గ్రేట్ బ్రిటన్) 7-5, 4-6, 6-3 తేడాతో వాంగ్ జిన్యు (చైనా)పై, జెస్సికా బౌజాస్ మనీరో (స్పెయిన్) 6-0, 6-1 ఎమ్మా నావారో (అమెరికా)పై, బెర్నార్డా పెరా (అమెరికా) 6-4, 6-4 తేడాతో కరోలిన్ గార్సియాపై, కేటీ బౌల్టర్ (గ్రేట్ బ్రిటన్) 6-7 (47), 6-1, 6-1 తేడాతో కరోల్ మోనెట్ (ఫ్రాన్స్)పై విజయం సాధించారు. కాగా పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాస్ 6-3, 6-4, 6-2తో ఇటలీ ప్లేయర్ జెపెరిపై విజయం సాధించాడు. 1 గంట 56 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అల్కరాస్ పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. అల్కరాస్ ఈ మ్యాచ్‌లో 31 విన్నర్స్, 3 ఏస్‌లు కొట్టి, 23 అనవసర లోపాలు మాత్రమే చేశాడు.

## ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో..

# గుల్వీర్‌కు స్వర్ణం




**న్యూఢిల్లీ:** 26వ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో గుల్వీర్ సింగ్ భారతదేశానికి తొలి బంగారు పతకాన్ని, సెర్విన్ సెబాస్టియన్ కాంస్య పతకం సాధించాడు. రిపబ్లిక్ ఆఫ్ కొరియాలోని గుమిలో మంగళవారం ప్రారంభమైన పురుషుల 10,000 మీటర్ల ఈవెంట్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. హరి చంద్ (1975) మరియు జి. లక్ష్మణన్ (2017) తర్వాత తాజాగా గుల్వీర్ సింగ్ నేతృత్వంలో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 10,000 మీటర్ల పరుగులో భారతదేశం సాధించిన మూడవ స్వర్ణం ఇది కావడం విశేషం. జాతీయ రికార్డు హోల్డర్ (27:00.22) స్థిరంగా ప్రారంభించిన గుల్వీర్ రేసులో ఎక్కువ భాగం ఐదుగురు వ్యక్తులపై ఆధిక్యాన్ని కొనసాగాడు. చివరి ల్యాప్‌లో అతను బహ్రెయిన్‌కు చెందిన ఆల్బర్ట్ కిబిచి రాప్‌ను అధిగమించి ముందుకు దూసుకెళ్లాడు. కిబిచి రాప్‌పై 28:38.63 సమయంలో గమ్యాన్ని చేరుకుని ఆధిక్యంతో ముగించాడు. అగ్రస్థానంలో ఉన్న భారతదేశానికి చెందిన సావన్ బర్వాల్ 28:50.53 సమయంతో నాల్గవ స్థానంలో నిలిచాడు. ఇది గుల్వీర్ సింగ్‌కు రెండవ ఆసియా ఛాంపియన్‌షిప్ పతకం కావడం గమనార్హం. అంతకు ముందు 2023 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో అతనికి 5000 మీటర్లకు సంబంధించిన పోటీలో కాంస్య పతకాన్ని సాధించాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లో సెర్విన్ సెబాస్టియన్ కాంస్య పతకం సాధించాడు. పురుషుల 20 కిలోమీటర్ల రేస్ వాక్ ఈవెంట్‌లో సెబాస్టియన్ ఈ పతకాన్ని దక్కించుకున్నాడు. చైనా మరియు జపాన్‌కు చెందిన అగ్రశ్రేణి అథ్లెట్లతో పోటీ పడిన సెబాస్టియన్ వ్యక్తిగత అత్యుత్తమ సమయాన్ని నమోదు చేశాడు. ఈ అనుభవజ్ఞుడైన అథ్లెట్ 1:21:13.60 సమయంలో రేసును పూర్తి చేసి, చైనాకు చెందిన వాంగ్ జావోజావో మరియు జపాన్‌కు చెందిన కెంటో యోషికావా కంటే వెనుకబడి ఉన్నాడు. ఈ ఘనత సెబాస్టియన్ వ్యక్తిగత బెస్ట్ 1:21:23 కి దగ్గరగా ఉంది, ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ జాతీయ క్రీడలలో అతను స్వర్ణం సాధించినప్పుడు అతను ఈ రికార్డును నెలకొల్పాడు. ఇక తోటి భారత అథ్లెట్ అమిత్ 1:22:14.30 సమయంలో రేసును ముగించి గౌరవప్రదమైన ఐదవ స్థానాన్ని పొందాడు.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 27:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మన సూచీలు తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1300 పాయింట్ల మేర లాభనష్టాల మధ్య చలించింది. ముఖ్యంగా ఆటో, ఐటీ, ఎఫ్‌ఎంసీజీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో సూచీల రెండు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది.




నిఫ్టీ మళ్లీ 24,850 స్థాయికి చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,038.20 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమై కాసేపటికే భారీ నష్టాల్లోకి జారుకుంది. కొద్దిసేపటికి లాభాల్లోకి వచ్చిన సూచీ 82,410.52 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మదుపర్లు ఆనందపడే లోపే మళ్లీ నష్టాల్లోకి వెళ్లిన సూచీ.. ఇంట్రాడేలో 81,121 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 624 పాయింట్ల నష్టంతో 81,551.63 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 174.95 పాయింట్ల నష్టంతో 24,826.20 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 27 పైసలు క్షీణించి 85.37గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంక్, సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్ షేర్లు మాత్రమే లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.87 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3294 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# 3వేల ఉద్యోగులకు వోల్వో ఉద్వాసన

**ముంబై, మే 27:** స్వీడన్‌కు చెందిన వోల్వో కార్స్ ఖర్చు ఆదా ప్రణాళికలో భాగంగా సుమారు 3వేల ఆఫీస్ ఉద్యోగాలను తొలగించాలని నిర్ణయించింది. కంపెనీ పెరుగుతున్న ఖర్చులు, ఎలక్ట్రిక్ వాహనాల బలహీనమైన డిమాండ్, వాణిజ్య అనిశ్చితిని ఎదుర్కొంటున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో సంస్థ లేఆఫ్స్‌కు సంబంధించిన నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. కంపెనీ మాజీ సిఇఒ హకన్ శామ్యూల్సన్ తిరిగి వోల్వోకు నాయకత్వ బాధ్యతలు చేపట్టిన కొన్ని వారాల్లోనే ఈ మేరకు నిర్ణం తీసుకోవడం విశేషం. కంపెనీ చేసే దాదాపు 18 బిలియన్ స్వీడిష్ క్రౌన్లు అంటే దాదాపు



1.9 బిలియన్ డాలర్లు తగ్గించే ప్రణాళికలను సిఇఒ ఏప్రిల్‌లో ప్రకటించారు. అందుకు అనుగుణంగానే ప్రస్తుతం లేఆఫ్స్ నిర్ణయం తీసుకున్నట్లు కూడా తెలిపింది. కంపెనీ మొత్తం సిబ్బందిలో 40శాతం వాటా కలిగిన వైట్ కాలర్ ఉద్యోగులకు లేఆఫ్స్ ఇవ్వడం ద్వారా ఖర్చు తగ్గించుకోవాలని కంపెనీ యోచిస్తున్నట్లు పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ సంస్థకు యూరప్‌లో 29వేల మంది, ఆసియాలో 10వేల మంది, అమెరికాలో 3వేల మంది ఉద్యోగులు ఉన్నారు. తాజాగా ప్రకటించిన లేఆఫ్స్ రీసెర్చ్ హ్యూమన్ రిసోర్సెస్, కమ్యూనికేషన్ వంటి వివిధ విభాగాల్లో ఉంటాయని శామ్యూల్సన్ తెలిపారు. వోల్వో కార్ కొత్త ఫైనాన్స్ చీఫ్ ఫ్రెడ్రిక్ హాన్సన్ మాట్లాడుతూ, ఈ లేఆఫ్స్ వల్ల వ్యాపారం తాత్కాలికంగా ప్రభావితం చెందినా భవిష్యత్తులో మెరుగ్గా ఉంటుందని చెప్పారు. ఉద్యోగ తొలగింపులు ఎక్కువగా స్వీడన్‌లోని గోథెన్ బర్గ్‌లో ఉంటాయని చెప్పారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14